ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 36, పేజీలు : 12 వెల : 6.50



తీహార్ జైలులో తొలిరోజు సిసోడియా 2లో

నాగాలాండ్, మేఘాలయ కొత్త సిఎంల ప్రమాణం




# లిక్కర్ స్కాంలో పిళ్లై అరెస్టు

## వారం రోజులు ఇడి కస్టడీ

### తాను కవిత బినామీ అని ఒప్పుకున్న పిళ్లై

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ కేసుకు సంబంధించి 17వ నిందితుడుగా వున్న హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని ఇడి అధికారులు సోమవారం రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత అరెస్టు ≫2

## పారిశ్రామికంగా

# ఇక ఏపి ముందంజ



మంగళవారం సిఎం జగన్‌ను సత్కరించిన మంత్రులు అమర్నాథ్, బుగ్గన తదితరులు

## విశాఖ గ్లోబల్ సమ్మిట్ సక్సెస్

### మంత్రులు, అధికారులను అభినందించిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశంలో భవిష్యత్తులో పారిశ్రామికరంగంలో ఆంధ్రప్రదేశ్ ముందంజన నిలవడం ఖాయమని సిఎం జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో వివిధ రంగాలకు చెందిన పరిశ్రమల స్థాపనకు, ఐటి రంగ అభివృద్ధికి మనం తీసుకుంటున్న చర్యలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరంశాల పట్ల దేశ,విదేశీ పెట్టుబడుదారులు స్వచ్ఛంధంగా ఆకర్షితులవుతున్నారన్నారు. విశాఖ గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అనంతరం పారిశ్రామికీకరణ పరంగా రాష్ట్రంలో అత్యంత ఆశాజనక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. మనం చిత్తశుద్ధితో చేసే కృషికి తగిన ఫలితం లభిస్తోందన్నారు. ఈ,నెల 3,4 తేదిల్లో గ్లోబెల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో రెండురోజుల్లో రూ.13,41లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. 378 అవగాహన ఒప్పందాలు జరిగాయన్నారు.6.09 లక్షల మంది ఉపాధి లభించనున్నదన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతమైన సందర్భంలో ఆయన ఇందుకు పరిపూర్ణ స్థాయిలో కృషి చేసిన మంత్రులు,అధికారులను మంగళవారం సిఎం జగన్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా వారంతా సమ్మిట్ విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన ముఖ్యమంత్రిని ఘనంగా సత్కరించారు. ఆయనతో సదస్సు విజయవంతమైన సంతోషాన్ని పంచుకున్నారు.

సిఎం జగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంవోయులు అమలు దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు.ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతివారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో మంత్రులు, అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలన్నారు. సదస్సు ఉద్దేశాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేషంగా ప్రచారం చేయడంలో వారికృషి అభినంద నీయమన్నారు. మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిం ≫2



మీడియాతో మాట్లాడుతున్న సజ్జల

## నెలాఖరులోగా

# బకాయిల చెల్లింపు

## ప్రభుత్వ ఉద్యోగులకు సర్కార్ హామీ

### ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంత్రుల కమిటీ భేటీ

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం మంచికబురు చెప్పింది. మార్చి 31లోగా బకాయిలన్ని చెల్లిస్తామని మంత్రి వర్గ ఉపసంఘం ప్రకటించింది. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో మంగళవారం రాష్ట్ర సచివాలయంలో మంత్రుల కమిటీ సమావేశమైంది.ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాధ, మున్సిపల్ శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ప్రభుత్వ ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ఆర్) చిరంజీవి చౌదరి పాల్గొన్నారు. ఉద్యోగులు ప్రతి నెల వేతనాలు,పెన్షనులు చెల్లింపు,తమ జీపీఎఫ్‌ఖాతాల్లో నిధుల జమ,సరెండర్‌లీవ్,పాత పెన్షన్ విధానం అమలు తదితరంశాలపై తమ డిమాండ్లు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేసారు.తమ విషయంలో చులకన భావంతో వ్యవహరించవద్దని తెలిపారు.తమ డిమాండ్లకు ప్రత్యామ్నయ అన్వేషణలు వద్దని ఎన్నికల వాగ్దానానికి కట్టుబడి అన్ని డిమాండ్లు అమలు చేయాలని కోరారు.

సచివాలయాల ఉద్యోగుల బదిలీలు వంటి అంశాలపై మంత్రుల కమిటీ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఉద్యోగ సంఘాల నేతలు వెంకట్రామిరెడ్డి బండి శ్రీనివాసరావు,బొప్పరాజు వెంకటేశ్వర్లుతో పాటు ఇతర సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగ సంఘాలతో బేటీ అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలతో పెండింగ్ సమస్యలపై చర్చించామన్నారు. ఉద్యోగులంతాప్రభుత్వంలో భాగ ≫2

# సమ్మిట్‌తో పెరిగిన జగన్ ఇమేజ్: రోజా

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ బ్రాండ్ ఇమేజ్ ఎంటో విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌తో అర్ధమైందని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ జీఐఎస్ సక్సెస్‌తో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాంక్ అయిందన్నారు. రాష్ట్రానికి రూ.13,41లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. 6లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయన్నారు.పారిశ్రామిక దిగ్గజాలు రావడాన్ని చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. టిడిపి4 గ్లోబెల్స్ ప్రచారానికి ఈ సమ్మిట్‌తో సమాధానమిచ్చా మన్నారు. పర్యాటక శాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడులు కోసం ఎంఒయూలు చేసామన్నారు. గ్రౌండింగ్ చేయడానికి రెండు కమిటీలు ఏర్పాటు చేసామన్నారు. పారిశ్రామిక దిగ్గజాలు రావడం ఈ ప్రభుత్వం బ్రాండ్ ఇమేజ్‌కి నిదర్శనం అన్నారు. అంబానీ, అదాని, దాల్మియా, జిందాల్ వంటి నేతలు సిఎం జగన్ పాలన గురించి చెప్పారు. సిఎం జగన్ పట్ల ఎంత విశ్వాసం ఉందో ఈ సమ్మిట్‌తో ≫2



# లోకేష్‌ను కలిసిన వంగవీటి రాధ

**కలికిరి, మార్చి 7 ప్రభాతవార్త :** పీలేరు నియోజకవర్గంలోని కలికిరిలో పాదయాత్ర నిర్వహిస్తున్న నారాలోకేష్‌ను విజయవాడకు చెందిన టిడిపి నాయకుడు వంగవీటిరాధ కలిశారు. కలికిరిలో నారాలోకేష్‌తో ప్రత్యేకంగా సమావేశమై కలికిరి నుండి చింతపర్తి వరకు మంగళవారం జరిగిన యువగళం పాదయాత్రలో నారాలోకేష్ వెంట పాల్గొన్నారు. వంటవీటి రాధ విజయవాడలో వైఎస్సార్సీ పార్టీలో చేరుతారని ఊహాగానాలు చర్చలు జరుగుతున్న తరుణంలో వంగవీటి రాధ కలికిరి మండలానికి వచ్చి యువగళం పాదయాత్రలో నారాలోకేష్‌ను కలవడంతో వంగవీటి రాధ వైఎస్సార్సీకి వెళతారన్న ప్రచారానికి ముగింపు పలికినట్లు అయ్యిందని పలువురు రాజకీయ నాయకులు, టిడిపి సీనియర్ నాయకులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా నారా లోకేష్‌తో గంటపాటు చర్చలు జరిపి పాదయాత్రలో తరచూ పాల్గొంటానని వంగవీటి రాధ తెలిపారు.





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9100776888. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9848074447. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes consumer offer, retail support, exchange bonus, and corporate/ISL offer (wherever applicable). Finance scheme details mentioned in the advertisement are at the sole discretion of financier and terms and conditions as specified by the financier shall apply. *Terms & Conditions apply. Creative visualization. The terms and conditions are subject to change without any prior notice. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Black glass on the mirror is due to lightening effect. Colors shown may vary from actual body colors due to printing on paper. Images used are for illustration purposes only. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offers are valid till 31st March 2023.



ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినరియోను అభినందిస్తున్న ప్రధాని మోడీ

# నాగాలాండ్ సిఎంగా రియో ప్రమాణం

## హాజరైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా, జెపి నడ్డా

**కోహిమా, మార్చి 7:**నాగాలాండ్ ముఖ్యమంత్రిగా ఎన్‌డిపిపి నేత నేఫియు రియో మంగళవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణం చేయడం ఇది ఐదోసారి. ఉపముఖ్యమంత్రులుగా టిఆర్ జెలియాంగ్ (ఎన్‌డిపిపి), యాన్‌థుంగో పాటన్(బిజెపి) ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర బిజెపి చీఫ్ టెమ్‌జెన్ ఇమ్నా అలోంగ్, నాగాలాండ్‌లో తొలిసారిగా ఎన్నికైన ఇద్దరు మహిళల్లో ఒకరైన సల్హౌటుయోనువో క్రూసెకు మంత్రివర్గంలో స్థానం కల్పించారు. కోహిమాలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, అస్సాం సిఎం హిమంతబిశ్వశర్మ, నాగాలాండ్ గవర్నర్ గణేశన్ పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిపిపి,బిజెపి కూటమికి 37 స్థానాలు వచ్చాయి. ఆ రాష్ట్ర అసెంబ్లీలో మొత్తం స్థానాల సంఖ్య 60.

# తీహార్ జైలులో తొలిరోజు సిసోడియా

## సీనియర్ సిటిజన్స్ సెల్‌లో ఏర్పాటు

## పొరుగునే కరడుగట్టిన నేరస్తుల సెల్

**న్యూఢిల్లీ, మార్చి 7:** లిక్కర్ కుంభకోణంలో అరెస్టుచేసిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను తీహార్‌జైలులోని సీనియర్‌సిటిజన్ విభాగంలో ఉంచారు. 51 ఏళ్ల ఆప్ సీనియర్ నాయకుడు ఉన్న సెల్ పొరుగుననే కరడుగట్టిన నేరస్తుల సెల్‌కూడా ఉందని తెలిసింది. అయితే ఆయన్ను ఉంచిన సెల్‌ను 24 గంటలపాటు సిసిటివి నిఘాలో ఉంచారు. తీహార్ ఒకటో నెంబరు జైలులోని తొమ్మిదోనంబరు వార్డులో సిసిటివిలు దండిగా ఉన్న సెల్‌లో ఉంచారు. సమీపభవిష్యత్తులో ఆయన తన సెల్‌లో మరొకరిని కూడా జతచేస్తామని అన్నారు. ఆదేవార్డులో కొందరు కరడుగట్టిన నేరస్తులు కూడా ఉన్నారని ఆప్ నేతలు ఆరోపించారు. మంగళవారం మధ్యాహ్నమే మనీష్‌ను తీహార్‌జైలుకు తీసుకువచ్చారు. కొన్ని వైద్యపరీక్షలు నిర్వహించి తన అనంతరం ఆయన్ను సెల్‌కు తరలించారు. ఆయనకు స్నర్‌కిట్‌ను అందచేశారు. ఈ కిట్‌లో టూత్‌పేస్ట్, సోప్, టూత్‌బ్రష్ ఇతర రోజువారీ అవసరాల ఉత్పత్తులు మాత్రమే ఉంటాయి. జైలులో మొదటిరోజు దినచర్యప్రకారం రాత్రి ఏడున్నర గంటలకు సిసోడియాకు చపాతి, అన్నం, ఆలూ కర్రీని అందించినట్లు జైలు అధికారులు తెలిపారు. జైలు నిబంధనావళిప్రకారం సిసోడియా ప్రస్తుతం విచారణ ఖైదీగానే కొనసాగుతారని, ఆయన తన వ్యక్తిగత దుస్తులు ధరించవచ్చని, మొదటిరోజు ఆయనకు అదనపు దుస్తులు కూడా అందచేసామన్నారు. సిసోడియా కుటుంబం కూడా ఆయన వ్యక్తిగత దుస్తులను తీసుకువచ్చి అందచేస్తామన్నారని తెలిపారు. ఆయన కుటుంబసభ్యులు కూడా ఆయన్ను సంప్రదించవచ్చున్నారు. అయితే ఇడి అధికారులు తీహార్‌జైలులోనే ఢిల్లీ ఎక్సైజ్‌కేసుకు సంబంధించి ఆయన్ను మరోసారి విచారించారు. సిబిఐ అధికారులకు చెప్పిన మెడికో లీగల్‌కౌన్సిల్ ఇచ్చినవిధంగా మందులు కూడా తీసుకోవచ్చని అలాగే రెండుజతల కళ్లజోళ్లు, ఒక డెరీ,పెన్ను, గీతా పుస్తకాన్ని కూడా తీసుకెళ్లవచ్చని అధికారులు చెప్పారు. అలాగే సిసోడియాను విపాసన సెల్‌లో ఉంచాలని దీనివల్ల ధ్యానానికివీలుకలుగుతుందని కోర్టుసైతం అధికారులను ఆదేశించింది.

# ఇక ఏపి ముందంజ

≫ చాలన్నారు. విశ్వనగరంగా విశాఖ త్వరలోనే గుర్తింపులోకి వస్తుందన్నారు.ఈ సదస్సు పై సైతం కట్టు కథలు అల్లుతూనే ప్రయత్నించిన విపక్షాలు,వాటి అనుకూల మాధ్యమాలు భంగపడ్డాయన్నారు.గత ప్రభుత్వం అయిదేళ్లలో చేయలేని పనులు తాము చేసామన్నారు.మంత్రులు బుగ్గన రాజేంద్రనాథ్, గుడివాడ అమర్‌నాథ్,పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలెవెన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ డా.జి. సృజన, ఏపి హై గ్రేడ్ స్టీల్స్ లిమిటెడ్ ఎండీ ఎస్. షన్మోహన్ పాల్గొన్నారు.

**మార్చి, ఏప్రిల్ నెలల్లో ప్రభుత్వ కార్యక్రమాలు,పథకాలు అమలు తేదీలు**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సిఎంవో, ఆర్థికశాఖ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అసెంబ్లీ సమావేశాలు, మార్చి, ఏప్రిల్ నెలలో చేపట్టాల్సి కార్యక్రమాలు, అమలు చేయాల్సిన పథకాల తేదీలు ఖరారు చేసారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిన పలు కార్యక్రమాల తేదీ నిర్ణయించినందున తదనుగుణంగా సన్నాహకాలు ప్రారంభించాలని సిఎం జగన్ ఆదేశించారు. ఎన్నికల కోడ్‌తో సంబంధం లేని కారణంగా మార్చి 10 నుంచి మధ్యాహ్న భోజనంలో రాగి జావను అందించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.మార్చి14 నుంచి అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ను అనుసరించి నిర్ణయం తీసుకున్నారు. బిఎసిలో సమావేశాల షెడ్యూలు ఖరారు చేస్తారు.మార్చి18న సంపూర్ణ ఫీజురీయింబర్స్‌మెంట్ పథకం, జగనన్న విద్యాదీవెన లబ్ధిదారుల ఖాతాల్లోకి డిబిటి పద్ధతిలో నగదు జమచేస్తారు.మార్చి22 న ఉగాది రోజున ఉత్తమ సేవలందించిన వాలంటీర్ల సేవలను ప్రశంసిస్తారు. వీరికి ఏప్రిల్ 10న అవార్డులు, రివార్డులు ఇస్తారు. మార్చి23న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.మార్చి25నుంచి వైఎస్సార్ ఆసరా, ఏప్రిల్5 వరకు కొనసాగనున్న కార్యక్రమం. మార్చి31 జగనన్న వసతి దీవెన, ఏప్రిల్ 6న ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తారు. ఏప్రిల్ 10న వాలంటీర్లకు సన్మానం చేస్తారు. ఏప్రిల్ 18 ఇబిసి నేస్తం అమలు చేస్తారు. ఈ సమావేశంలో అసెంబ్లీలో అనుసరించాల్సిన విధానాలు,ఆర్ధిక ప్రణాళికలో ప్రతిపాదనలు తదితరంశాలపై సమగ్రంగా చర్చించారు.

# సిఎంకు చిరుధాన్యాల చిత్రపటాన్ని బహూకరించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, మార్చి 7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి చిరుధాన్యాలతో ఉపయోగించి తయారుచేసిన చిత్రపటాన్ని రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బహూకరించారు. ఇన్వెస్టిమెంట్ సమిట్ విజయవంతమైన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంత్రి గుడివాడ అమర్నాథ్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా విశాఖ నగరానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు మోకా విజయ్ కుమార్ సిరిధాన్యాలను ఉపయోగించి తయారుచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటాన్ని మంత్రి బహూకరించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ని యూఎన్ ప్రకటించిందని దీన్ని పురస్కరించుకొని తీర్చిదిద్దిన ఈ చిత్రపటాన్ని ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తిగా తిలకించి ప్రత్యేకతలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వల్లవన్, పరిశ్రమల శాఖ కమిషనర్ జి సృజన ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ, మార్చి7 ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేశారు.ట్విటరు వేదికగా ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వివిధ సంక్షేమ, అభివృద్ధిరంగాల్లో మహిళలే అందిస్తున్న సేవలు ప్రశంస నీయమన్నారు. వారికి ఆరోగ్య భద్రతను ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం దిశచట్టాన్ని చేపట్టిందన్నారు. ఈ పరిధిలోని యాప్‌ను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు వీలుగా పలు సాంకేతికంశాలను చేర్చినట్లు తెలిపారు.మహిళలకు రక్షణ కల్పించడంతో పాటుగా వారు సామాజిక, ఆర్థిక రంగాల్లో నిలద్రొక్కునేందుకు వీలుగా ప్రభుత్వం చర్యలు తీసుకుందాన్నారు. రాజకీయాల్లో 50శాతం ప్రాధాన్యతను కల్పిస్తున్నామన్నారు.స్దానిక సంస్ధలు,నామినేటెడ్ పదవుల్లో 50శాతం అవకాశం కల్పించామన్నారు.మహిళ అభ్యున్నతికి అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.



సంగ్మా ప్రమాణోత్సవానికి హాజరైన ప్రధాని మోడీ

# మేఘాలయలో కొలువుతీరిన సంగ్మా సర్కార్

## హాజరైన ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షా

**షిల్లాంగ్, మార్చి 7:** మేఘాలయలోనూ కొత్త సర్కార్ మంగళవారం కొలువుతీరింది. ముఖ్యమంత్రిగా నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పిపి) చీఫ్ కాన్రాడ్ సంగ్మా ప్రమాణస్వీకారం చేశారు. షిల్లాంగ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా,బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు. కాన్రాడ్ సంగ్మా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం వరుసగా ఇది రెండోసారి. సంగ్మా మంత్రివర్గంలో ఎన్‌పిపికి చెందిన ప్రెస్టోన్ టిన్‌సాంగ్, ఎస్.ధర్‌లు ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణం చేశారు. బిజెపికి చెందిన అలెగ్జాండర్ లాలూహెక్, యుడిపికి చెందిన పాల్ లింగ్డో, కిర్మెన్‌షిల్లా, హెచ్‌ఎస్‌పిడిపికి చెందిన షక్లియార్ వార్జ్రీ మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో ఆ రాష్ట్ర గవర్నర్ ఫాగు చౌహాన్ ప్రమాణం చేయించారు. 60 స్థానాలున్న మేఘాలయలో సంగ్మా పార్టీ ఎన్‌పిపి 26 స్థానాల్లో గెలవగా, 2 స్థానాలున్న బిజెపి, ఇద్దరు స్వతంత్రులు,11 స్థానాలున్న యుడిపి, 2 స్థానాలున్న పిడిఎఫ్,హెచ్‌ఎస్‌పిడిపికి చెందిన ఇద్దరు సభ్యులు ప్రభుత్వానికి మద్దతు ప్రకటించారు.

# జగన్ ఇమేజ్: రోజా

≫అర్ధమైంది.మా టూరిజం శాఖలో ఎంఒయులు గ్రౌండ్ చేయడానికి రెండు కమిటీలు వేసామన్నారు. పర్యాటక శాఖలో పెద్ద ఎత్తున పెట్టుబడుల కోసం ఎంఒయూలు చేసామన్నారు. ఒబేరాయ్ లాంటి సంస్థలు పర్యాటకరంగంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చారన్నారు. ఏ నాడైనా ఇంత గొప్ప పారిశ్రామిక వేత్తలు చంద్రబాబు హయంలో సమ్మిట్‌లకు వచ్చారా? చంద్రబాబుకి చేతకానిది సిఎం జగన్ చేసి చూపించారు.సిఎం జగన్ క్రేజ్ ఎలా ఉంటుందో చంద్రబాబుకి అర్ధమైందన్నారు.

# ఎయిర్‌పోర్టులోనే పెర్ల్‌గ్రూప్ అధినేత హర్‌చంద్‌సింగ్ గిల్ అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 7:** కేంద్ర దర్యాప్తుసంస్థ జరుపుతున్న ఆకస్మికసోదాలు, దాడులు పారిశ్రామికవేత్తలను భయకంపితులనుచేస్తున్నాయి. పైగా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే వివిధ దేశాలతో చేసుకున్న నేరస్తుల అప్పగింత కార్యక్రమంకింద విదేశాల్లో తల దాచుకున్న నిందితులను కూడా రప్పించేయత్నాలు ముమ్మరంచేయడంతో ఇపుడు ఎగవేతలు కొంత మేర కట్టడి అయినట్లే కనిపిస్తోంది. ఇందులోభాగంగానే ఫిజిలో తలదాచుకున్న పెర్ల్‌గ్రూపన అధినేత హర్‌చంద్‌సింగ్ గిల్‌ను సిబిఐ అధికారులు ఎయిర్ పోర్టులోనే అరెస్టుచేసారు. కోట్లాదిరూపాయల ఉమ్మడి చిట్‌ఫండ్ కుంభకోణం నేపథ్యంలో గిల్ అరెస్టు అనివార్యం అవుతోంది. గిల్‌ను ఫిజీనుంచి సోమవారంరోజునే రప్పించారు. ఆపరేషన్ త్రిశూల్‌కింద ఆర్చిపెలాగోనుంచి తీసుకురాగానే సిబిఐ ఎయిర్‌పోర్టునుంచే నేరుగా తన అధీనంలోకి తీసుకుంది. సిబిఐ మొత్తం విదేశాల్లో తలదాచుకుంటున్న 30 మంది ఆర్థికనేరగాళ్లను భారత్‌కు రప్పించేందుకు ఫోకస్‌పెంచింది.

# బకాయిలు చెల్లింపు

≫ మన్నారు. ఉద్యోగుల సంక్షేమ కోసం ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామన్నారు.సుమారు రూ.3వేల కోట్ల మేర బకాయిల చెల్లింపులు ఈ నెలాఖరులోగా చెల్లిస్తామన్నారు. ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని నిర్ణయించామన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఉద్యోగులకు చెందిన పెండింగ్ క్లైయిమ్స్ మార్చి 31 నాటికి క్లియర్ చేస్తామన్నారు.ఉద్యోగుల .జీపీఎఫ్ బకాయిలు మార్చి31 లోపల చెల్లిస్తామన్నారు. అందరి ఉద్యోగులకు సంబంధించిన చెల్లింపులు చేస్తామన్నారు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, మెడికల్ ఎరియర్స్ అన్ని మార్చి 31 నాటికి క్లియర్ చేస్తామని వివరించారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/03/23

DAY - SINGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 177736
2nd Prize Rs.7000/- 30290
3rd Prize Rs.3500/-
13032 13618 36507 39668 47524
48584 52634 61568 65867 70200
4th Prize Rs.200/-
0042 0790 0969 2296 2914 2921 5722
5782 6451 9201
5th Prize Rs.100/-
0116 0372 1331 5633 7063 7551 7970
8296 8502 9184
6th Prize Rs.50/-
0169 1517 2908 4206 6079 7735 8962
0192 1608 2930 4356 6153 7764 9063
0360 1679 2974 4403 6273 7865 9151
0387 1719 2975 4522 6372 7988 9214
0643 1962 3116 4642 6550 8029 9349
0725 2175 3191 4683 6574 8030 9588
0864 2297 3195 4736 6645 8061 9769
0949 2389 3202 4749 6749 8127 9812
1023 2484 3309 4765 6831 8396 9880
1094 2562 3327 4984 7003 8507 9998
1109 2677 3528 4985 7025 8643
1250 2687 3813 5112 7198 8708
1265 2750 3940 5292 7288 8806
1424 2836 3963 5959 7326 8918
1480 2846 4133 6051 7720 8919

DAY - KUIL SERIES Dr No:177
1st Prize Rs.100000/- 649542
2nd Prize Rs.7000/- 38438
3rd Prize Rs.3500/-
09106 17066 18712 20993 26705
32720 38646 58613 62012 80694
4th Prize Rs.200/-
0005 3527 5150 6119 6175 6696 6716
6748 7569 9837
5th Prize Rs.100/-
0110 1638 3882 4016 4221 7046 7328
7770 7878 9625
6th Prize Rs.50/-
0012 2090 4245 5181 6219 7825 8904
0136 2133 4260 5189 6222 7975 9065
0168 2360 4263 5228 6291 7981 9154
0634 2543 4305 5251 6411 8001 9178
0711 2808 4391 5377 6415 8045 9190
0820 2974 4418 5416 6538 8066 9240
0824 3332 4421 5428 6688 8154 9243
1061 3361 4515 5523 6784 8320 9261
1192 3539 4609 5550 6965 8356 9355
1194 3634 4712 5716 6969 8529 9885
1206 3665 4713 5800 7142 8583
1725 3766 4740 5853 7149 8676
1747 3919 4813 5885 7205 8774
1830 3945 4839 6184 7287 8857
1877 4206 5138 6212 7526 8890

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/03/23

DAY - ROSA SERIES Dr No:177
1st Prize Rs.100000/- 412975
2nd Prize Rs.7000/- 11998
3rd Prize Rs.3500/-
01126 09574 15916 37683 49767
52131 66568 76009 90926 95503
4th Prize Rs.200/-
1541 2998 3497 3695 4629 4762 7160
7242 9023 9781
5th Prize Rs.100/-
1521 2339 3399 3600 6360 6479 7241
8254 9124 9702
6th Prize Rs.50/-
0138 1782 2967 3805 5404 6833 8588
0191 1800 3006 3861 5413 6965 8736
0234 1868 3036 3997 5560 7039 8973
0301 2006 3117 4211 5709 7167 8981
0354 2362 3125 4445 5726 7301 9266
0401 2383 3227 4489 5736 7415 9415
0419 2503 3230 4793 5737 7419 9433
0759 2508 3347 4860 5820 7936 9810
0812 2515 3427 5078 5920 8065 9828
1207 2627 3462 5109 6145 8222 9842
1244 2695 3504 5262 6167 8236
1267 2785 3615 5296 6226 8269
1444 2795 3666 5353 6228 8301
1454 2861 3760 5387 6343 8468
1780 2865 3804 5397 6561 8536

DAY - DEAR SERIES Dr No:177
1st Prize Rs.100000/- 783398
2nd Prize Rs.7000/- 65666
3rd Prize Rs.3500/-
13319 15671 35988 37994 38263
42924 54142 55998 68625 98559
4th Prize Rs.200/-
3665 3832 4163 4576 4965 5082 6288
6694 7099 9438
5th Prize Rs.100/-
0188 0597 2965 3305 3668 3862 4275
6268 7410 9355
6th Prize Rs.50/-
0236 1347 2937 4482 6573 8154 9221
0277 1594 2997 4736 6652 8304 9241
0299 1828 3272 4829 6661 8780 9289
0337 1990 3275 5030 6863 8840 9337
0453 1992 3620 5089 7064 8859 9406
0535 2129 3870 5101 7170 8881 9762
0670 2188 3887 5155 7236 8883 9784
1086 2280 3936 5185 7265 8904 9851
1170 2343 4115 5492 7538 9048 9875
1243 2581 4168 5547 7619 9090 9984
1246 2654 4284 5561 7705 9091
1273 2830 4288 5627 7732 9112
1280 2845 4413 6419 7735 9129
1283 2849 4425 6475 7983 9132
1318 2928 4470 6558 8134 9173

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/03/23

DAY - THANGAM SERIES Dr No:177
1st Prize Rs.100000/- 539159
2nd Prize Rs.7000/- 89736
3rd Prize Rs.3500/-
07277 18714 25376 34881 47806
79937 81278 85259 91102 94278
4th Prize Rs.200/-
0093 1359 3281 3426 3894 5899 6487
7008 7184 8974
5th Prize Rs.100/-
0114 0116 0738 0871 3344 4134 4581
6586 6629 8559
6th Prize Rs.50/-
0052 1361 2857 3739 5314 7030 8624
0172 1457 2916 3750 5402 7049 8658
0468 1649 2964 3878 5428 7143 8865
0500 1682 3020 4037 5439 7320 8875
0582 1860 3067 4162 5445 7325 9207
0671 1959 3089 4412 5598 7364 9332
0688 2215 3197 4467 5897 7466 9378
0818 2255 3208 4574 5933 7538 9570
0945 2416 3222 4645 6078 7727 9606
0986 2557 3259 4878 6131 7978 9732
1083 2642 3303 4948 6365 8016
1135 2700 3368 4976 6497 8326
1207 2775 3410 5036 6511 8331
1270 2807 3664 5101 6742 8521
1323 2856 3696 5277 6958 8564

DAY - VAIRAM SERIES Dr No:36
1st Prize Rs.50000/- 358247
2nd Prize Rs.7000/- 97613
3rd Prize Rs.3500/-
04793 18708 30604 44985 59109
73409 76784 78984 87954 90807
4th Prize Rs.200/-
0483 0986 1166 2356 3969 8208 8498
9477 9528 9843
5th Prize Rs.100/-
1159 1903 2448 2842 5120 6047 6959
7438 7669 8789
6th Prize Rs.50/-
0015 1720 3171 5209 6173 7505 9173
0116 1905 3248 5482 6223 7671 9205
0362 1958 3253 5530 6420 8166 9237
0502 1981 3330 5588 6482 8172 9362
0632 2061 3365 5596 6688 8218 9409
0767 2346 3598 5705 6696 8513 9468
0890 2410 3664 5708 6703 8543 9514
0944 2424 3783 5726 6711 8596 9620
1037 2669 3821 5733 6924 8693 9665
1142 2827 4188 5918 6946 8783 9746
1274 2957 4413 5935 7265 8828
1459 2982 4685 6033 7295 8894
1489 2990 4820 6049 7303 9051
1672 3000 5016 6075 7434 9133
1689 3152 5074 6114 7445 9172

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/03/23

DAY - NALLANERAM SERIES Dr No:177
1st Prize Rs.50000/- 354913
2nd Prize Rs.7000/- 17328
3rd Prize Rs.3500/-
04051 21357 29558 43331 46325
54517 64758 69910 74922 94960
4th Prize Rs.200/-
0531 0608 1224 1708 4813 5480 6105
6778 7638 8603
5th Prize Rs.100/-
0914 2372 3111 4232 4563 5034 5740
7618 7997 9196
6th Prize Rs.50/-
0044 1873 3355 4639 6293 7909 9388
0222 2052 3367 4658 6341 8081 9401
0332 2100 3607 4667 6425 8110 9568
0493 2297 3628 4999 6544 8125 9641
0748 2545 3638 5094 6776 8141 9663
1231 2571 3650 5369 6867 8251 9738
1253 2647 3743 5378 7016 8312 9750
1259 2769 3925 5496 7128 8343 9765
1276 2773 3936 5549 7361 8537 9945
1424 2860 3954 5624 7520 8662 9995
1505 2958 3986 5760 7606 8710
1512 3130 4255 5830 7688 8753
1553 3273 4283 5988 7708 8898
1695 3303 4323 6194 7721 9116
1870 3329 4409 6207 7861 9208

DAY - MANI SERIES Dr No:36
1st Prize Rs.50000/- 682803
2nd Prize Rs.7000/- 45220
3rd Prize Rs.3500/-
16901 19010 25628 54405 56642
61074 61248 76296 87665 90993
4th Prize Rs.200/-
2752 4649 4826 5363 6722 6928 7426
8179 8784 9921
5th Prize Rs.100/-
1469 2233 2682 3064 3230 5470 6802
7135 8249 8481
6th Prize Rs.50/-
0025 1398 2921 4364 6230 7441 9165
0052 1505 3013 4493 6232 7920 9315
0102 1610 3058 4496 6979 7976 9461
0139 1614 3168 4715 6998 8008 9499
0275 1725 3384 5024 7008 8079 9528
0531 1825 3390 5340 7100 8254 9620
0736 1927 3444 5357 7110 8255 9680
0791 2289 3710 5393 7174 8305 9699
0823 2409 3774 5504 7186 8330 9748
0916 2518 3801 5627 7187 8510 9924
1083 2568 3829 5652 7203 8580
1115 2614 3869 5694 7255 8825
1208 2728 4066 5931 7327 8874
1291 2822 4089 6053 7356 9114
1321 2881 4138 6113 7414 9127

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/03/23

DAY - KUMARAN SERIES Dr No:177
1st Prize Rs.50000/- 448330
2nd Prize Rs.7000/- 37790
3rd Prize Rs.3500/-
03800 17227 21282 24874 26865
32207 36769 57739 65351 78811
4th Prize Rs.200/-
0471 0592 1028 5139 6755 7137 8053
8355 9656 9825
5th Prize Rs.100/-
0319 0758 1549 2172 2640 2855 2926
6300 6800 9492
6th Prize Rs.50/-
0000 1265 3175 4727 5952 7488 8731
0016 1303 3196 4789 6069 7510 9028
0024 1554 3240 4961 6172 7600 9278
0028 1765 3412 5095 6221 7695 9310
0114 1798 3533 5159 6234 7717 9402
0244 1866 3669 5176 6652 7782 9418
0428 2034 3881 5228 6712 7926 9508
0512 2176 3949 5321 6772 8012 9578
0734 2327 4031 5426 6799 8051 9780
0764 2523 4170 5470 7078 8069 9854
0907 2586 4208 5621 7263 8185
0950 2656 4255 5643 7291 8331
0967 2831 4341 5757 7300 8369
1005 2950 4475 5855 7357 8471
1247 3000 4526 5898 7440 8473

DAY - VISHNU SERIES Dr No:177
1st Prize Rs.50000/- 752448
2nd Prize Rs.7000/- 37371
3rd Prize Rs.3500/-
09102 22322 26127 27100 32105
35351 36216 48564 81807 96714
4th Prize Rs.200/-
0110 0720 0770 1485 1591 5192 5205
7049 7862 8551
5th Prize Rs.100/-
0041 1445 1903 3708 3820 6426 6792
6923 7891 7951
6th Prize Rs.50/-
0129 1030 2842 4344 5909 7777 9040
0152 1469 2864 4491 5999 7810 9131
0178 1503 2928 4538 6044 7901 9169
0192 1714 3575 4696 6055 8052 9497
0258 1773 3654 4706 6209 8165 9627
0410 1922 3672 4838 6224 8203 9700
0431 2143 3746 4879 6229 8297 9715
0629 2377 3782 4894 6295 8560 9778
0702 2419 3995 5057 6562 8755 9882
0714 2440 4115 5104 6868 8760 9991
0802 2476 4138 5191 6985 8851
0879 2488 4154 5250 7127 8963
0978 2512 4216 5386 7295 8964
0981 2517 4232 5583 7437 9001
1007 2554 4262 5882 7442 9004

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/03/23

SWARNALAXMI SERIES Dr No:177
1st Prize Rs.50000/- 514940
2nd Prize Rs.7000/- 47117
3rd Prize Rs.3500/-
14626 25705 36530 47829 58423
69746 71286 82304 93444 93926
4th Prize Rs.200/-
0495 3148 3335 3570 4237 4965 7251
8043 8568 8788
5th Prize Rs.100/-
0835 1231 1332 1727 2627 3424 5824
5980 6255 7763
6th Prize Rs.50/-
0074 1285 2522 4147 5633 7744 9092
0266 1345 2546 4203 5766 7747 9117
0298 1372 2560 4205 6056 7793 9181
0318 1500 2597 4290 6763 7854 9460
0360 1537 2653 4337 6779 7907 9552
0402 1591 2760 4547 6940 7997 9565
0456 1693 2891 4578 7042 8002 9687
0555 1879 2911 4647 7290 8215 9768
0756 1882 2945 4731 7386 8498 9908
0775 1941 2994 4831 7548 8582 9986
0817 2003 3089 4863 7549 8642
1039 2404 3162 5384 7551 8678
1067 2466 3377 5492 7566 8681
1138 2475 3723 5494 7580 8750
1259 2479 4127 5540 7582 9083

DAY - LION SERIES Dr No:36
1st Prize Rs.50000/- 946349
2nd Prize Rs.7000/- 13730
3rd Prize Rs.3500/-
13204 24449 35252 46452 57174
57992 68540 79926 81891 92519
4th Prize Rs.200/-
0118 1345 1548 2093 2617 3839 4021
4903 5133 5403
5th Prize Rs.100/-
0067 0462 1826 2654 6431 7655 8039
8942 9238 9662
6th Prize Rs.50/-
0108 1237 3297 4983 5894 6965 8853
0128 1417 3308 5120 5926 6983 8897
0183 1456 3496 5167 6003 7316 9041
0334 1740 3830 5225 6121 7614 9045
0589 2142 3900 5354 6347 7615 9172
0644 2153 3908 5417 6355 7653 9464
0730 2230 4125 5608 6464 7784 9525
0772 2232 4139 5611 6541 7844 9579
0945 2387 4219 5622 6585 7911 9882
0969 2610 4276 5641 6590 7969 9984
0973 2621 4415 5667 6620 7978
1056 2666 4429 5717 6717 8108
1084 2752 4512 5847 6719 8237
1120 2822 4588 5855 6905 8349
1189 3146 4910 5876 6920 8612

# లిక్కర్ స్కాంలో పిళ్లై అరెస్టు

≫ చేశారు. మంగళవారం మధ్యాహ్నం పిళ్లైను ఇడి అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచి వారం రోజుల కస్టడీకి కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. ఇదే సమయంలో ఈ కేసులో ఇడి అధికారులు పిళ్లై అరెస్టుకు సంబంధించి కోర్టుకు సమర్పించిన రిమాండు రిపోర్టులో సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కవిత పేరును మరోసారి ప్రస్తావించారు. తాను కవితకు బినామిగా వున్నట్లు పిళ్లై అంగీకరించాడని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈడీ అధికారుల అరెస్టుల పర్వం కొనసాగుతూనే వుంది, ఈ కేసుకు సంబంధించి ఇటీవలే ఎపికి చెందిన వైఎస్సార్సీ ఎంపి మాగుంట శ్రీ నివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డిని ఇడి అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కేసులో ఓవైపు రాఘవ రెడ్డి విచారణ కొనసాగుతుండగానే సోమవారం రాత్రి ఇడి అధికారులు హైదరాబాద్‌కు చెందిన అరుణ్ రామచంద్ర పిళ్లైని సుదీర్ఘ విచారణ తరువాత అరెస్టు చేశారు. ఇప్పటి వరకు పలు దఫాలుగా 39 సార్లు పిళ్లైను ఇడి అధికారులు విచారించగా సోమవారం సాయంత్రం 40వ సారి విచారణకు పిలిచి అర్ధరాత్రి సమయంలో మనీలాండరింగ్ కేసులో అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం వెంటవెంటనే చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఇడి అధికారులు భారీ భద్రత మధ్య పిళ్లైని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. అనంతరం పిళ్లై అరెస్టుకు సంబంధించిన రిమాండు రిపోర్టును కోర్టుకు సమర్పించి ఈ కేసులో అతన్ని మరింతగా విచారించాల్సి వున్నందున వారం రోజుల కస్టడీకి ఇవ్వాలని కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. కాగా పిళ్లై అరెస్టుకు సంబంధించి ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించిన 17 పేజీల రిమాండు రిపోర్టులో అనేక సంచలన విషయాలను వెల్లడించారు. బిఆర్ఎస్ ఎంఎల్‌ఏ కవితకు పిళ్లై బినామీగా వున్నాడని, ఈ విషయాన్ని అ తను అంగీకరించాడని అందులో ఈడీ అధికారులు వివరించారు. ఇండో స్పిరిట్ కంపె నీలో పిళ్లై భాగస్వామిగా వున్నాడని, ఢిల్లీ రాష్ట్ర లిక్కర్ పాలసీకి సంబంధించి జ రిగిన అన్ని సమావేశాల్లో అతను పాల్గొన్నాడని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కంపెనీలో పిళ్లై 3.5 కోట్ల రూపాయలు పెట్టుబడిగా పెట్టినట్లు కాగితాలపై వుందని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఇలా చేయడం కవిత ఆదేశాల మేరకే జరిగిందని ఈడీ అధికారులు తెలిపారు. ఇందుకుగానూ ఈ స్కాంలో పిళ్లైకి కో టి రూపాయల నజరానాగా అందిందని ఈడీ అధికారులు తెలిపారు. నేరపూరిత ధన ప్రవాహం గురించి పిళ్లైని మరింతగా విచారించాల్సి వుందని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో హవాలా ద్వారా డబ్బుల పంపిణీ జరిగినట్లు తేలినందున ఈ కోణంలోనూ పిళ్లైని విచారించాల్సి వుందని ఇడి అధికారులు తమ రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో తాను కవిత ప్రతినిధిగా వున్నట్లు పిళ్లై గతంలో అనేకసార్లు వెల్లడించాడని ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. తాను కవిత ఆదేశాల మేరకే లిక్కర్ స్కాంలో పనిచేశానని పిళ్లై చెప్పినట్లు ఇడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు సమీర్ మహేంద్రుతో కలిసి పిళ్లై సమావేశాలకు హాజరయ్యాడని, గోరంట్ల బుచ్చిబాబుతో పిళ్లై వాట్సాప్ చాట్‌లు నిర్వహించాడని ఇడి అధికారులు రిమాండు రిపోర్టులో తెలిపారు. లిక్కర్ స్కాంలో కీలకమైన సౌత్ గ్రూప్ చెల్లించిన వంద కోట్ల రూపాయల కిక్ బ్యాక్ నిధుల పంపిణీలో పిళ్లై ప్రధాన పాత్ర వహించాడని ఇడి అధికారులు తెలిపారు. ఈ నిధులు ఆప్ నేతలకు అందిందని తమ విచారణలో తేలిందని ఇడి అధికారులు కోర్టుకు వివరించారు. ఈ కేసులో బుచ్చిబాబు, పిళ్లైని ఏకకాలంలో విచారించాల్సిన అవసరం వుం దని రిమాండు రిపోర్టులో ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లైని ఇంతకు ముందు 39 రోజుల పాటు విచారణ జరిపినా అనేక విషయాలకు సంబంధించి అతను దాటవేత సమాధానాలు చెప్పాడని, తప్పించుకునే యత్నం చేశాడని ఇడి అధికారులు తెలిపారు. ఇడి అధికారుల రిమాండు రిపోర్టు సమర్పణ సమయంలో పిళ్లై తరపు న్యాయవాది కూడా కోర్టులో హాజరై తన వాదనలను వినిపించారు. పిళ్లై అరెస్టు పూర్తిగా అక్రమమని, ఇడి అధికారులు చెబుతున్నదంతా అబద్దమని న్యాయవాది తెలిపారు. ఇడి అధికారుల విచారణకు తన క్లయింట్ పూర్తిగా సహకరించాడని, వీటిని రికార్డు కూడా చేశారని, ఇప్పుడు సహకరించలేదనడం నిజంకాదని పిళ్లై తరపు న్యాయ వాది తెలిపారు. తన క్లయింట్ థైరాయిడ్‌తో పాటు ఇతర అనారోగ్య సమస్య లతో బాధపడుతున్నాడని, వైద్యం అందించాలని న్యాయవాది కోరారు. ఈ విషయంలో రౌస్ అవెన్యూ కోర్టు జోక్యం చేసుకుంటూ పిళ్లై అరెస్టులో ఎందుకు ఆలస్యం అయిందని ఇడిని ప్రశ్నించింది. ఈ ఆలస్యం కావాలని జరిగిందా..? మరేదైనా కారణం వుందా..? అని కోర్టు ప్రశ్నించింది. దీనికి ఇడి అధికారులు సమాధానం ఇస్తూ ఈ కేసులో పిళ్లై లావాదేవీలకు సంబంధించిన సాక్షాలు తమకు అందడంలో ఆలస్యం అయ్యిందని, ఈ కారణంతోనే పిళ్లై అరెస్టు జరిగిందని ఈడీ అధికారులు తెలిపారు. పిళ్లై నేరం చేసినట్లు ఆధారాలు వున్నట్లు తేలితే వెంటనే అరెస్టు చేయకుండా విచారణకు రోజుల తరబడి పిలవడం ఎందుకని కోర్టు ప్రశ్నించింది. పిళ్లైకి వైద్య సేవలు అందించాలని, న్యాయవా దులతో పాటు కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతించాలని ఈడీ అధికారులను కోర్టు ఆదేశించింది. దీంతో పాటు భార్య, బావమరిదిని కలిసేందుకు కూడా కోర్టు అనుమతించింది. ఇదే సమయ ంలో పిళ్లై విచారణను పూర్తిగా వీడియో రికార్డు చేయాలని కోర్టు ఆదేశించింది. పిళ్లై అరెస్టుతో లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన వారి సంఖ్య 11కు చేరింది. కాగా లిక్కర్ స్కాంలో హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లై అరెస్టు తరువాత చోటుచేసు కున్న పరిణామాల నేపథ్యంలో ఈ కేసులో తెలంగాణకు చెందిన మ రింత మంది అరెస్టయ్యే వీలుందని తెలుస్తోంది. ఇప్పటి వరకు ఈ కేసులో అరెస్టయిన వారిలో తెలంగాణకు చెందిన వారే ఎక్కువగా వుండడం గమనార్హం. అభిషేక్ బోయినపల్లి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్‌చంద్రా రెడ్డిలు అరెస్టవగా వీరితో కలిసి గోల్‌మాల్ నిర్వహించిన ఢిల్లీ వాసులు సమీర్ మహేంద్రు, విజయ్ నాయర్‌లు కూడా అరెస్టవడం తెలిసిందే. కాగా ఇంతకు ముందు పిళ్లైకి సంబంధించి నగర శివార్లలోని వట్టినాగులపల్లిలో గల 2.2 కోట్ల రూపాయల విలువైన భూమిని ఈడీ జప్తు చేసింది. ఆయన కార్యాలయంలో, ఇంట్లో అనేకసార్లు సోదాలు నిర్వహించి పెద్ద ఎత్తున పత్రాలను జప్తు చేసింది. పిళ్లై అరెస్టు సందర్భంగా ఈడీ అధికారులు బిఆర్ఎస్ ఎం ఎల్‌సి కవిత పేరును ప్రస్తావించడం గమనార్హం.

## వారం - వర్జ్యం

8-3-2023 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర

పాడ్యమి రా.07-03; ఉత్తర తె.03-54

వర్జ్యం ఉ.09-50 ల 11-33

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. స్త్రీలకు ఖర్చులధికం.

**వృషభం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ధర్మ రక్షణకై కృషి చేస్తారు.

**సింహం:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు.

**కన్య:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కళాకారులకు సన్మాన యోగం.

**తుల:** వృథా ఖర్చులుంటాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. మిత్రులను కలుసుకుంటారు.

**ధనస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు స్వల్ప సమస్యలుంటాయి.

**మీనం:** కొత్త రుణాలు చేసి పాత రుణాలు తీరుస్తారు. శుభ వార్తలు వింటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# టిటిడి ఇచ్చిన స్థలం అనుకూలం కాదు!



## ఆర్టీసి యాజమాన్యం నిరాకరణ
## కొండపై ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం ఇంకా జాప్యం?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో ప్రస్తుతం 40వరకు ఎలక్ట్రిక్ (విద్యుత్‌తో) బస్సులు తిరుగుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ బస్సుల సంఖ్య పెరిగి, వీటిని ఆపేందుకు, విద్యుత్‌ఛార్జింగ్‌కు వీలుగా తిరుమల కొండపైనే విద్యుత్ బస్‌స్టేషన్ నిర్మించాల్సిన అవసరాన్ని కూడా గుర్తించారు. ఇందుకు అనుగుణంగా ఆర్టీసి యాజమాన్యం నుంచి టిటిడికి అందిన ప్రతిపాదనలతో తిరుమల బాలాజీనగర్ ప్రాంతంలో 2.86 ఎకరాల స్థలం కేటాయిస్తూ 2022 ఏప్రిల్ 30వతేదీ టిటిడి పాలకమండలి తీర్మానం చేసింది. దాదాపు పదినెలలకాలం స్తబ్ధుగా ఉంటూ వచ్చిన ఆర్టీసి రెండు నెలలక్రిందట ఆ స్థలాన్ని పరిశీలించి, అనుకూలంగా లేదని తేల్చడంతో కొత్త సమస్య ఎదురైంది.

శేషాచలంకొండల్లోని సప్తగిరులపై పర్యావరణ పరిరక్షణతో బాటు కాలుష్యనియంత్రణకు అమలు చేస్తున్న కార్యాచరణలో విద్యుత్‌తో నడిచే బస్సులను ఆర్టీసి యాజమాన్యం అందుబాటులోకి తీసుకువచ్చి నడుపుతోంది. మొదటిదశలో 50 బస్సులు తిరుమలకు తీసుకువచ్చేందుకు గత ఏడాది ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించినా, ఆచరణలో 10బస్సులతో మొదలుపెట్టింది. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటగా పది బస్సులు భక్తుల రవాణాకు సమకూరాయి. ప్రస్తుతం 40 బస్సులు తిరుమల-తిరుపతి మధ్య ఘాట్‌లో సురక్షితంగా సాఫీగా తిరుగుతున్నాయి.

ఈ బస్సుల సామర్థ్యం 32మంది ప్రయాణీకులు మాత్రమే కూర్చునే వీలుంది. మరో వారం రోజుల్లో మొత్తం మొదటిదశలో తిరుమల- తిరుపతి మధ్య నడిచే ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 50కి చేరుకోనున్నాయి. ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేకంగా తిరుమలకొండపై ఇప్పటికీ విద్యుత్ ఛార్జింగ్ పాయింట్లు అందుబాటులోకి రాలేదు. తిరుమలను కాలుష్యరహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడంలో తిరుమల తిరుపతి దేవస్థానం 2020వ సంవత్సరంలోనే కొన్ని కఠిన చర్యలు అమలుచేయ డానికి సిద్ధమైంది. అందులో తొలుత ప్లాస్టిక్ సంచులు, తాగునీటి సీసాలు, ప్లాస్టిక్ వస్తువులు వినియోగించడాన్ని పూర్తిగా నిషేధించింది. ఈ నిషేధం అమలులో టిటిడి అధికారులు విజయం సాధించారు. ఇదే సమయంలో తిరుమలకు నడిచే ఆర్టీసి బస్సులు కూడా పూర్తిగా ఎలక్ట్రిక్ (విద్యుత్‌తో) నడిచేవి ప్రవేశపెట్టాలని ఆర్టీసి యాజమాన్యానికి టిటిడి పాలకమండలి ప్రతిపాదనలు పంపింది. అందుకు అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించింది.

**స్థలం చిక్కుతో ఆర్టీసికి కొత్తసమస్య!**

ఏడాది కాలంనుంచి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. రోజుకు సరాసరి లక్షమందివరకు వస్తుండగా రోజువారీగా 80వేల మంది భక్తులకు దర్శనం చేయిస్తున్నారు. వీరిలో 50వేలమంది భక్తులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి మధ్య 352వరకు డీజిల్‌తో నడిచే బస్సులు , 40వరకు విద్యుత్ బస్సులు తిరుగుతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో బాటు విద్యుత్ బస్సులకు ఆదరణ కూడా పెరిగింది. డీజిల్ బస్సు ఛార్జీ తిరుమలకు 90 రూపాయలుగా వసూలుచేస్తున్నారు.

తిరుగుప్రయాణంలోనూ ఇదే ఛార్జీ ఉంది. తిరుగు ప్రయాణం తీసుకున్న భక్తులకు 20 రూపాయలు తగ్గించి 160 రూపాయలు టిక్కెట్ ఛార్జీ చేస్తున్నారు. ఇక విద్యుత్‌బస్సులో 110 రూపాయలు లెక్కన ఛార్జిగా నిర్ణయించారు. తిరుగు ప్రయాణం తీసుకున్న భక్తులకు 20 రూపాయలు తగ్గించి 200 రూపాయలు ఛార్జీ వసూలు చేస్తున్నారు. తిరుమలలో రాంభగీచా బస్టాండుకు 35వరకు బస్సులు, ప్రధాన బాలాజీ బస్టాండ్‌కు 5బస్సులు నడుస్తున్నాయి. ఇవి ఎంతో అనుకూలంగా, సాఫీగా ఉండటంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల భక్తులు అత్యధికంగా విద్యుత్ బస్సుల్లోనే ప్రయాణించడానికి సుముఖత చూపుతున్నారు. ప్రస్తుతానికి తిరుపతి అలిపిరి డిపోలో మాత్రమే విద్యుత్ బస్సులు ఉన్నాయి. తిరుమల డిపోకు విద్యుత్ బస్సులు కేటాయిస్తే ఛార్జింగ్ సమస్య, బస్‌స్టేషన్ సమస్య తలెత్తేఅవకాశం ఉంది. ఇందుకు ఎలక్ట్రిక్ బస్‌స్టేషన్ నిర్మాణం విషయంలో రెండునెలల క్రిందట ఆర్టీసి ఎండి ద్వారకతిరుమల రావు, అధికారులు తిరుమలలో స్థలం పరిశీలించి నిర్మాణానికి అనుకూలంగా లేదని నిర్ధారించారు. ఆ స్థలంలో కనీసం తవ్వకాలు చేసినా ప్రమాదమేనని గుర్తించారు. దీంతో గతఏడాది కేటాయించిన 2.86 ఎకరాల స్థలాన్ని టిటిడికి అప్పగిస్తూ మరోచోట కేటాయించేందుకు చూడాలని ప్రతిపాదనలు ఇచ్చారు. ఇప్పుడు విద్యుత్ బస్‌స్టేషన్ కొండపై నిర్మాణం సమస్య మొదటికొచ్చింది. కొండపై ఆలయానికి వచ్చివెళ్లే భక్తులను దృష్టిలో ఉంచుకుని, సౌకర్యవంతంగానే స్థలం కేటాయిస్తే విద్యుత్ బస్‌స్టేషన్ నిర్మించేందుకు అవకాశం కలుగుతుంద నేది ఆర్టీసి వర్గాల విజ్ఞప్తి.



## వేడుకగా ముగిసిన మలయప్ప తెప్పోత్సవాలు

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండల్లోని వేలకోట్ల తీర్థాలతో సమ్మిళితమైన పవిత్ర స్వామిపుష్కరిణిలో ఐదురోజుల పాటు నిర్వహించిన సాలకట్ల తెప్పోత్సవాలు మంగళవారంరాత్రి ముగిశాయి. చివరగా ఏడుకొండల దేవుడు ఉభయ నాంచారులతో కలసి తెప్పపై ఏడుచుట్లు తిరిగారు. శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి అలంకారంలో ఆలయం వద్ద నుంచి మాఢవీధుల్లో మంగళ వాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. రాత్రి 7గంటలకు తెప్పపై ఆశీనులైన ఉత్సవమూర్తి ఆలయ అర్చకుల వేదమంత్రోచ్చరణల నడుమ కర్పూర హారతులు అందుకున్నారు. భక్తుల గోవిందనామస్మరణలతో వేడుకగాముగిశాయి. ఈతెప్పోత్సవంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి,ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఎస్ఇ 2 జగదీశ్వర్ రెడ్డి,అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి

## గోరుముద్ద కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీదేవి
### నాణ్యత ఉండడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయని నిర్వాహకులపై ఆగ్రహం

**తుళ్లూరు, మార్చి7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని మంగళవారం తాడికొండ ఎమ్మెల్యే డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తనిఖీ చేశారు. తాడికొండ మండల పరిధిలోని పొన్నెకల్లు పాఠశాలలో ఆమె స్వయంగా పిల్లలకు భోజనంవడ్డించి.. వారితోకూర్చుని భోజనం చేశారు. పలువురు విద్యార్థులు భోజనం నాణ్యత లేదని ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే శ్రీదేవి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలకి ఇళ్లలోకూడా నాణ్యత లేకుండా వండుతారా అంటూ మండిపడ్డారు. పేద పిల్లల భోజనం నాణ్యత విషయంలో రాజీ పడితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా గోరుముద్ద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. పాఠశాలకు త్రీఫేస్ కరెంటు కావాలని ఎమ్మెల్యేకు తెలపగా వెంటనే విద్యుత్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధంగా గ్రామంలోని ఎస్సీ కాలనీ విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా రావడంలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సదరు విద్యార్థుల తల్లిదండ్రులకు ఎమ్మెల్యే కౌన్సిలింగ్ చేశారు. విద్యార్థులు పాఠశాలకు తీసుకొచ్చే బాధ్యత ఉపాధ్యాయులపై కూడా ఉంటుందన్నారు. జగనన్న ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పోరేట్ పాఠశాలలను తలదన్నేలా ఉన్నాయని గుర్తు చేశారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని.. సొంత ఊరులో చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.



## టిటిడి మహిళా ఉద్యోగినుల రక్తదానం

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగినులు రక్తదానం చేశారు. తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని రక్తదానం చేయడం అభినందనీయమని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం తెలిపారు. అత్యవసర సమయంలో బాధితులకు ప్రాణాలు కాపాడటంలో ఈ రక్తం వినియోగించుకునేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఎంఒ డాక్టర్ మురళీధర్, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలత, ఆర్ఎంఒ డాక్టర్ నర్మద, మహిళ ఉద్యోగులు పాల్గొన్నారు.

## దౌర్జన్యం, రౌడీయిజంతోనే వైఎస్సార్సీ గెలుపు



ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అచ్చెన్నాయుడు

### అన్ని చోట్లా అభ్యర్థులను నిలబెట్టాం
### ఎమ్మెల్సీ స్థానాలు మూడు గెలిస్తే చాలు
### సార్వత్రిక ఎన్నికల్లో అధికారం మనదే
### నెల్లూరులో కింజరపు అచ్చెన్నాయుడు

ధ్వజమెత్తారు. పేర్కొన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ అధ్యక్షతన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కింజెరపు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ నుంచి రెండు, మూడుసార్లు తప్ప మరెప్పుడూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదని, తొలిసారిగా అన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను నిలబెట్టామని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజెరపు.అచ్చెన్నాయు3 ఎమ్మెల్సీ స్థానాల్లో మనం గెలిస్తే, 2024 ఎన్నికల్లో సునాయాసంగా మనం అధికారంలోకి వస్తామని వివరించారు. టిడిపి నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారించాలన్నారు. ఒక్క అవకాశం అని గద్దెనెక్కిన జగన్ ఒక్క స్థానిక సంస్థ ఎన్నికను కూడా ప్రజల మద్ధతు గెలవలేదని ఆయన ఆరోపించారు. దౌర్జన్యాలు, రౌడీయిజాలతో అక్రమంగా గెలిచాడని ఆరోపించారు. ప్రస్తుతం ఎన్నికల్లో అక్రమంగా గెలవడానికి దొంగ ఓట్లను చేర్చారని ఆయన ఆరోపించారు. చదువుకుని ఒంటరి మహిళగా జీవించే ఇంటి నంబరుపై 15 దొంగ ఓట్లు ఉన్నాయన్నారు. దొంగ ఓట్లు వేయకుండా నాయకులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలకు 4రోజులు గడువు ఉందని, ఈ నాలుగురోజుల్లో ప్రతి ఓటర్‌ను కలవాలన్నారు. ఉద్యోగస్తులు జగన్‌పై తీవ్ర ఆగ్రహంలో ఉన్నారన్నారు. ఉపాధ్యాయులకు సరైన సమయంలో జీతాలు ఇవ్వక తీవ్ర అవస్థలకు గురైయ్యారన్నారు. నిరుద్యోగులకు 4లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని చెప్పి, కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు.

జగన్ అక్రమంగా లక్షల కోట్లు సంపాదిస్తే, స్థానిక ఎమ్మెల్యేలు ఆయనకి ధీటుగా దోచుకున్నారని విమర్శించాడు. పక్క రాష్ట్రాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న యువత, చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. జగన్‌పై అన్ని వర్గాల్లో వ్యతిరేకత వచ్చిందని, శ్రీకాంత్‌ని గెలిపించి ఆ వ్యతిరేకతకు కార్యరూపం చూపాలన్నారు. పట్టభద్రుల అందరినీ టిడిపి నేతలు మూడుసార్లు కలవాలని, ఎంత కష్టపడి పనిచేస్తేనే కంచర్లను గెలిపించుకోగలమన్నారు. ఎన్నికల్లో సరిగా పనిచేయకపోతే పార్టీ చర్యలు తీసుకుంటుందన్నారు. టిడిపి గెలవబోతోందనే ఆలోచనతో ప్రజల దృష్టి మరల్చడానికి చంద్రబాబుపై అవినీతి మరకలు వేస్తున్నారని ఆరోపించారు.



## ప్రజల ముందుకు టిటిడి శోభకృత్ పంచాంగం
### 15నుంచి ఇతర ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులో

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పరిస్థితులు,రోజులు, తిధి,వార,నక్షత్ర వివరాలతో రూపొందించిన తిరుమల తిరుపతి దేవస్థానం శోభకృత్ నామ సంవత్సరం పంచాంగాన్ని మంగళవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి విడుదల చేశారు. ప్రతి ఏడాదిలాగే రాబోయే నూతన తెలుగుసంవత్సరానికి సంబంధించి పంచాంగం ముద్రించడం జరిగిందన్నారు. ఈ పంచాంగం వెల 75రూపాయలుగా నిర్ణయించారు. నేటినుంచి తిరుమలలో భక్తులకు అందుబాటులోకి రానుండగా మిగిలిన ప్రాంతాల్లో 13 లేదా 15వతేదీ నుంచి అందుబాటులోకి రానుంది. అందరికీ అర్థమయ్యే రీతిలో ఈపంచాంగం ముద్రించడం జరిగిందన్నారు.

## జాతి నిర్మాణంలో మహిళామణులదే కీలక భూమిక
### గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్



**విజయవాడ.మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** జాతినిర్మాణంలో మహిళలదే కీలక భూమికని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ మ్మద్వ్యాఖ్యానించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆయన మంగళవారం రాష్ట్రంలో మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు.ఆ మేరకు రాజభవన్ నుంచి ఆయన ఒక ప్రకటనను విడుదల చేసారు. మహిళలు దేశ నిర్మాణం, జాతీయ సమగ్రత,శాంతి సామరస్యాలను పెంపొందించడంలో ఎల్లప్పుడు కీలక భూమికను పోషిస్తూ వస్తున్నారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అహ్మద్ ప్రశంసించారు. ఎప్పుడు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. కరోనాపై పోరులోసైతం ముందువరుసలో ఉన్నారని ప్రస్తుతించారు.భారత సామాజిక స్థితిగతులు మేరకు సంప్రదాయాలను కాపాడుకుంటూ వస్తున్న వారు ఎంతో సహనంతో తమ కుటుంబాల బాధ్యతలను నిర్వహిస్తున్నారన్నారు.

## టిడిపికి మైనారిటీలే పట్టుకొమ్మలు



మైనారిటీ సోదరులతో సమావేశమైన నారాలోకేష్

### ఎస్సీ,ఎస్టీ, బీసీలు పార్టీకి నాలుగు స్తంభాలు
### పీలేరు మైనారిటీ సోదరుల సమావేశంలో నారాలోకేష్

యువగళం పాదయాత్రలో భాగంగా 37వ రోజు పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలం ఇందిరమ్మ కాలనీ సమీపంలో ఉన్న విడిది కేంద్రంలో ఆయన మైనారిటీలతో సమావేశమై తెదేపా ఆవిర్భావం నుంచి పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు చేదోడు అందించడంతోనే పార్టీ ముందుకు వెళుతుందని ఆయన గుర్తు చేశారు. వారి సేవలను గుర్తించి టిడిపి ప్రభుత్వ పరిపాలనలో సిఎంగా పనిచేసిన నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబునాయడులు సైతం ఎస్సీల కోసం ఎస్సీ కార్పోరేషన్ల ద్వారా వివిధ రకాల రుణాలు మంజూరు చేసి భూమి లేని నిరుపేదలకు భూములు కూడా పంపినీ చేయడం జరిగిందని అలాగే బిసిల కోసం కార్పోరేషన్ ద్వారా రైతులకు పనిముట్లు బిసి సోదరులకు అనేక రకాల సబ్సిడీలతో పాటు సబ్సిడీ రుణాలను పంపినీ చేశామని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఎస్టీ సోదరులకు సైతం గూడు లేని నిరుపేదలను గుర్తించి గూడు కల్పించడమే కాకుండా వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించి కార్పోరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేశామని ఆయన గుర్తుచేశారు. మైనారిటీ సోదరులకు అనేక పథకాలులో భాగంగా షాదీఖానాలకు డబ్బులు ఇవ్వడమే కాకుండా మౌలాలకు జీతాలు, కరబసానుల అభివద్దిలతో పాటు మైనారిటీ కార్పోరేషన్‌లద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించామని ఆయన తెలిపారు. ముస్లీం మైనారిటీలకు అభివద్దికి పెద్ద పీఠ వేసే బాధ్యత నాదే- రాబోయే కాలంలో పార్టీ అధికారంలోకి రాగానే ముస్లీం మైనారిటీల మిలాఖత్ తో పాటు వారికి కావలసిన సౌకర్యాలను కల్పిస్తానని అందుకు నేనే బాద్యత తీసుకుంటానని లోకేష్ అన్నారు. ఈసమావేశంలో ముస్లీం మతపెద్దలు మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తే ముస్లీం మైనారిటీలకు వారి సంక్షేమానికి ఎలాంటి సహాయ సహకారాలు అందించబోతున్నారని ప్రశ్నించగా దానికి లోకేష్ జవాబిస్తూ గతంలో మౌజాన్, ఇమామ్‌లకు వేతనాలు ఇచ్చామని, హజ్ యాత్రీకులకు సబ్సిడీ కల్పించి సహాయ సహకారాలు అందించామని కొత్తగా అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీలు మైనారిటీలకు ఏం చేశారో వారు సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు.

టిడిపి పాలిచ్చే ఆవుతో పోలుస్తూ వైఎస్సార్సీని దున్నపోతుతో పోల్చినట్లు పలువురు తెలుపుతున్నారన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా ఇస్లామిక్ బ్యాంకు ద్వారా రుణ సదుపాయం, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి మైనారిటీల అభివద్దికి అండగా ఉంటామని ఆయన హామీఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో మారుతున్న రాజ కీయ సమీకరణాలలో భాగంగా నారాలోకేష్ పాదయాత్రలో విజయవాడ టిడిపి నేత వంగవీటి రాథ పాల్గొనడంతో పలువురు చర్చించుకోవడం హర్షించదగ్గ విషయమని ఆయన పాదయాత్రలో పాల్గొనడంతో పార్టీలో మరింత ఉత్సాహంగా పలువురు నేతలు పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో పీలేరు మండలంలో బీసీలతో సమావేశం, కలికిరిలో మైనారిటీలతో సమావేశం, వాల్మీకిపురంలో ఎస్టీలు,రైతుతలో సమావేశం కావడం పార్టీకి శుభసూచకం అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమా లలో పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు వంగవీటి రాథ, పుంగనూరు పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తో పాటు నియోజకవర్గంలోని పలువురు రైతులు మైనారిటీ సోదరులతో పాటు జిల్లా యువనేత హనీఫ్, నిజాముద్దీన్‌లతో పాటు పలువురు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికల్లో దొంగ ఓటర్ల భరతం పడతాం
### ఓట్లు కొనేందుకు వైఎస్సార్సీ కుట్ర

**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** అధికార వైసిపి నేతలు ఎన్ని అక్రమాలకు పాల్పడినా, మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో ఓటర్లు టిడిపి అభ్యర్థులకే పట్టంకట్టడం ఖాయమని టిడిపి రాష్ట్ర అధికారప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 13న రాష్ట్రంలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు దొంగ ఓట్లు వేయడానికి వస్తే భరతం పడతామని, ఆధారాలతో అడ్డుకుంటామన్నారు. వైఎస్సార్సీ నేతలు ఎన్ని కుట్రలు పన్నినా పట్టభద్రులు టిడిపికి అండగా నిలుస్తారని అన్నారు. నాలుగేళ్ళ జగన్ పాలనవల్ల నష్టపోయిన ఉద్యోగులు,టీచర్లు ,నిరుద్యోగులు టిడిపికి అండగా ఉన్నారన్నారు. ఎర్రచందనం స్మగ్లర్లు, ఇసుకమాఫియా రంగంలోకి దిగి ఓట్లను కొనడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

## రాష్ట్ర నిర్ణయాత్మక శక్తిగా మహిళ
### మంత్రి విడదల రజనీ
### విజయవాడలో 'మహిళా సాధికారత, సమానత్వం' అంశంపై సదస్సు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి విడదల రజనీ, వాసిరెడ్డి పద్మ,రెహానా తదితరులు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారని వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ అన్నారు.మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'మహిళా సాధికారత, సమానత్వం' అంశంపై సదస్సు జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన విడదల రజని మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదేనన్నారు.ప్రతి అడుగులోను సిఎం జగన్ మహిళలకు అండగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో మహిళకు ప్రాధాన్యత పెరగడానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఒక కారణ మన్నారు. నవరత్నాలు ద్వారా అమలు చేస్తున్న ప్రతి పథకం మహిళల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిందే అన్నారు.మహిళలక అన్ని స్థాయిల్లో మేలుచేస్తున్నాం కాబట్టేక్త తమ రాష్ట్రంలో మహిళలు సంతోషంగా ఉన్నారన్నారు.ఏపీ మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని మహిళాంధ్రప్రదేశ్‌గా మార్చారన్నారు.మహిళల కోసం సమస్త యంత్రాంగం, వ్యవస్థ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో మహిళను నిర్ణయాత్మక శక్తిగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలజీ ప్రిన్సిపల్, బహుజన కవయిత్రి చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ మహిళా సాధికారత సాధనకు సీఎం జగన్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వ చర్యల కారణగా ఆంధ్రప్రదేశ్‌లో హింసా ప్రవృత్తి తగ్గుముఖం పట్టందన్నారు.క్షేత్ర స్థాయిలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు,మహిళలకు చేరడం సంతోషించదగ్గ పరిణామన్నారు. గతంలో కన్నా ఆర్థిక, రాజకీయ స్వాలంబన మెరుగవడం సంతోషకరమన్నారు.ఉమెన్ ప్రొటెక్షన్‌సెల్ ఎస్పీ కెజీవీ సరిత మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు తోడ్పాటు చేయూతనందిస్తుందన్నారు.మార్పు ట్రస్ట్ డైరెక్టర్ రావూరి సూయిజ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం సీఎం జగన్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. జర్నలిస్టు రెహానా మాట్లాడుతూ మహిళలు సమాన హక్కులు కాదు సమాన విజయాలు సాధించాలన్నారు.

వార్త


మనిషికి, మనిషికి మధ్య ఉన్న అసమానత్వమే బాధలన్నింటికి కారణం.

-అంబేద్కర్

# మాటల్లోనే మహిళా సంక్షేమం!

భారతదేశం సంస్కృతీసంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే గొప్పగా చెప్పుకుంటాం. సమాజంలో పూజ్యనీయులైన మహిళా రక్షణవిషయంలో చెప్తున్న మాటలకు ఇస్తున్న హామీలకు ఆచరణలో పొంతన లేకుండాపోతున్నది. రానురాను మహిళల భద్రత విషయంలో విఫలమవుతున్నారేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అలాంటి చట్టం తమను ఏమీచేయలేదనే ధీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ విజ్ఞానం ఆర్జించేకొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సభ్యతాసంస్కారం మరింత పెరగాలి. మంచి ఏదో చెడు ఏదో తెలుసుకునే విచక్షణాజ్ఞానం పెంపొందాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించారు. ఒకపక్క దేశవ్యాప్తంగా మహిళా ఓటర్ల సంఖ్య పెరుగుతుంటే మరొకపక్క రానురాను చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం తగ్గిపోతున్నది. లోక్‌సభ, శాసనసభల్లో ముప్ఫైమూడు శాతం సీట్లను మహిళలకు కేటాయించడానికి ఉద్దేశించిన బిల్లును హెచ్.డి దేవగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం 1996లో లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల కాలంలో కూడా ఈబిల్లు ఆమోదానికి నోచుకోలేదు. చివరకు అనేక ఒత్తిళ్ల మేరకు 2010లో రాజ్యసభలో ఆమోదం పొందినా లోక్‌సభలో మాత్రం పెండింగ్‌లో ఉండిపోయింది. 2014లో లోక్‌సభ రద్దు కావడంతో ఇక ఆబిల్లు ఎప్పటికి చట్టరూపం దాలుస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ప్రస్తుత లోక్‌సభలో మహిళా సభ్యుల వాటా కేవలం 14.94శాతం మాత్రమే. ఇక రాజ్యసభలో 14.05 శాతానికే పరిమితమయింది. మొన్న జరిగిన గుజరాత్ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధుల్లో మహిళల వాటా 8.2 శాతం, హిమాచల్ ప్రదేశ్‌లో ఒకే ఒక మహిలా ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. తెలుగు రాష్ట్రాలతోసహా పంతొమ్మిది రాష్ట్రాల శాసన సభల్లో మహిళా ప్రతినిధుల వాటాశాతం పదిశాతంలోపే. కానీ దేశంలో అనేక రాష్ట్రాల్లో ఓటువేసే మహిళల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. అందుకు అనుగుణంగా చట్ట సభల్లో వారి వాటా పెరగకపోవడం దురదృష్టకరం. 1962లో లోక్‌సభ ఎన్నికల్లో ఓటువేసిన మహిళలు 46.7శాతంకాగా, 2019 ఎన్నికల నాటికి 67.18 శాతానికి పెరిగారు. అదే సమయంలో పురుషుల ఓటర్ల సంఖ్య కేవలం ఐదు శాతం మాత్రమే పెరిగింది. మహిళలు అభ్యున్నతే తమ ధ్యేయమని, సంక్షేమమే తమ లక్ష్యమని చెప్పుకునే పాలకులు ఈ బిల్లు విషయానికి వచ్చేసరికి ఏదో ఒక కారణంతో వెనుకంజ వేస్తున్నారు. రాజకీయ పార్టీలకు చిత్తశుద్ధి ఉంటే ఈ బిల్లు ఆమోదింప చేయడం పెద్ద సమస్యకాకపోవచ్చు. ఇక మహిళలపై జరుగుతున్న వేధింపులు, అత్యాచారాలు తదితర నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. ఆత్మహత్యలు కూడా తక్కువేమీ జరగడం లేదు. కొవిడ్ తర్వాత సమస్యలు మరింత పెరిగినట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అనేక ఆత్మహత్యలు రికార్డుల్లోకి ఎక్కడం లేదు. గృహహింసకు సంబంధించి సమస్యలపై మహిళలు స్వయంగా పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసే పరిస్థితులు నేటికీ ఏర్పడలేదనే చెప్పొచ్చు. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా సగానికి పైగా దేశాల్లో మహిళల ఆత్మహత్యలకు సంబంధించిన సమాచారనిర్వహణ సమగ్రంగా లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవలే వెల్లడించింది. ఇక కుల, మత, వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం ఒకపక్క జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢనమ్మకాలు,కులవ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ మహిళా హత్యలు జరుగుతున్నాయి. కన్నతల్లిదండ్రులే ఈ హత్యలకు పాల్పడుతున్నారు. తమ అభీష్టానికి వ్యతిరేకంగా ప్రేమించి పెళ్లిచేసుకోవడం నచ్చక కన్నకూతుళ్లనే తల్లిదండ్రులే చంపుతున్న సంఘటనలు తరుచుగా జరుగుతున్నాయి. ఇక తమ ప్రేమవివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న యువతులు ఎందరో ఉన్నారు. మరొకపక్క ప్రేమ వివాహం పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీకావు. ఇక వేధింపుల గూర్చి చెప్పక్కర్లేదు. ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు పోలీసు రికార్డులే అద్దంపడుతున్నాయి.చాలావరకు ఇవి పోలీసురికార్డులకు ఎక్కే అవకాశంలేదు. ఏయువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసం చేయడం లేదు. పోలీసు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువుచేయడం సాధ్యమయ్యేపని కాదు. ఒకవేళ అన్ని సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు తగ్గిపోతాయని ఏ ఆడపిల్ల నమ్మే పరిస్థితిలో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లో పోలీసులను ఆశ్రయిస్తున్నారు. అందుకే అవి చాలావరకు వెలుగుచూడడం లేదు. అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడివేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అలాని పాలకులు ఏం చేయడం లేదని చెప్పడం లేదు. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకు నియంత్రించవచ్చునని ఆశించారు. కానీ నిరాశే మిగిలింది. ఆ తర్వాత కూడా ఈ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. బాధ్యులైన వారికి కఠిన శిక్షలు పడేలా చేయాలి. అప్పుడే పాలకులు మహిళారక్షణ విషయంలో చెప్తున్న మాటలకు, హామీలకు ఒక అర్థం ఉంటుంది.

బలహీనతను ఎదుర్కొనడానికి మార్గం దానిని గురించి విచారించడంకాక, బలాన్ని గురించి ఆలోచించడమే.



స్వామి వివేకానంద

బాధ్యతలను గుర్తించి వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

# మహిళా సాధికారత కాగితాల్లోనేనా?

**స్త్రీ పురుష అసమానతలు గతంతో పోలిస్తే పెరుగుతున్నాయని కూడా డబ్ల్యూఈఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. దీనికి పరిష్కారం మహిళా సాధికారత ఒక్కటే. ఆకాశంలో సగం, నేల నీదే నింగీ నీదే అని నినాదాలు ఇస్తే సరిపోదు. సామాజిక చైతన్యంలో మహిళ సేవను గుర్తు చేసుకుంటూ సమకాలీన సమాజ నిర్మాణంలో మహిళ పాత్రను గుర్తెరిగి, మహిళ మేధను, నిష్ఠాతను, నైపుణ్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసిన నాడు మహిళాభ్యుదయం సాధ్యం అవుతుంది. స్త్రీ తనను ప్రత్యేకంగా గుర్తించాలని కోరుకోవడం లేదు. తనకు కావలసింది ప్రత్యేక రిజర్వేషన్ కూడా కాదు. తనకు అందే సమానావకాశాలు తనకు దక్కే విధంగా చూడమంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత అవుతుంది.**



రుద్రరాజు

అవనిలోసగం, ఆకాశంలో సగం నువ్వూ నేను చెరిసగం.ఇలా ఎన్నో తాయిలాల మాటలతో అనాదిగా స్త్రీలనుకొలుస్తున్నాం. అన్నింటిలో సగం మాట పక్కన పెడితే స్త్రీల అస్తిత్వానికే సవాలుగా మారిన పరిస్థితులు ఎన్నో కళ్ల ముందు కనిపిస్తున్నాయి. ఆది నుంచి స్త్రీ అంటే గౌరవంగా చెప్పడంలో మనం ఏమాత్రం తక్కువ కాదు.'యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా:' అని మనుస్మృతిలో చెప్పుకున్నాం. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు సంతోషిస్తారని, స్త్రీ లేని పురుషుడు అసంపూర్ణుడు' అని మరోచోట స్త్రీని గురించి ఎన్నో గౌరవ ప్రస్తావనలు చేశాం. స్వతంత్ర భారతదేశాన్ని కూడా 'భారత మాత'గా కొనియాడుతూ, గౌరవిస్తూ, పూజిస్తూ ఉన్నాం.అయితే అతివలు అన్నిరంగాల్లో రాణించాలనే మాటలు కేవలం ఉపన్యాసాలకే పరిమితమవుతున్నాయి. వాస్తవంగా అతివలకు అవమానాల్లో నిరంతరం అత్యాచారాల్లో భయం అనేది నేటి పరిస్థితి.మహిళలపై యేటేటా వేధింపులు పెరుగుతూనే ఉన్నాయి. అమ్మగా, చెల్లిగా, భార్యగా, వదినగా నిత్యం ఇంట్లో స్త్రీలను కొలుస్తూనే బయట మాత్రం చులకనగా చూస్తున్న దృశ్యాలు నిత్యకృత్యం అయిపోయాయి.నిత్యం బలవన్మరణాలు, ప్రేమపేరుతో మోసాలు, వరకట్న వేధింపులు, రెండో పెళ్లిళ్లు, హత్యలు, అత్యాచారాలు, అపహరణలు యాసిడ్‌దాడులు తదితరాలు రోజూ ఏదొక మూల జరుగుతూనే ఉన్నాయి. అటు ఆకతాయిలు, ఇటు ఇంట్లో భర్తలు, పనిచేసే చోట సాటిమగ ఉద్యోగులు ఇలా అంతటా స్త్రీకి అభద్రత భావమే. సృష్టికి మూలం ఆమె అని చెప్పుకుంటూనే ఆమెను తల్లి గర్భం నుంచి బయటకు రాకుండానే చిదిమేస్తున్నాం. నవ నాగరికులం అని చెప్పుకుంటూ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని భ్రూణహత్యలు చేయడానికి ఉపయోగిస్తున్నాం. కూతురిగా, సోదరిగా, భార్యగా, తల్లిగా, ఇలా తమ జీవితంలో ఎన్నో పాత్రలను పోషిస్తున్నారు మహిళలు. వృత్తిపరంగానూ రాణిస్తూ అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారు. అయితే ఆర్థిక విషయాల్లో మాత్రం వారికి అవకాశం లేకుండా సాధికారత అనేది అందని ద్రాక్షలా చేస్తున్నాం. అయితే మన రాజ్యాంగం స్త్రీ పురుషులను సమానంగా గుర్తించింది. ఆర్టికల్ 15(3) ప్రకారం మహిళల అభివృద్ధి, ఉన్నతికి రాజ్యం ప్రత్యేక చట్టాలు చేయవచ్చు.ఆర్టికల్ 39(బి) ప్రకారం పురుషులతో సమానంగా మహిళలకూ వేతనం చెల్లించాలి. ఆర్టికల్ 39(ఎ) ప్రకారం స్త్రీ, పురుషులకు సమాన జీవనఉపాధి కల్పించాలి. 15ఏ (ఈ) ప్రకారం స్త్రీ గౌరవ పరిరక్షణకు ప్రతిపౌరుడు కృషి చేయాలి. కానీ ఎవరు పాటిస్తున్నారు. చివరికి చట్టసభల్లోనూ వారి సంఖ్య తక్కువే. స్త్రీ పురుషుల మధ్య అసమానతల విషయంలో భారత్ పరిస్థితి మరీ దారుణం. భారత్ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అని గర్వంగా చెప్పుకుంటాం. కానీ లోక్‌సభలో 11 శాతం,రాజ్యసభలో 10.8 శాతం మాత్రమే మహిళలున్నారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లకు ఉద్దేశించిన బిల్లు ఆమోదానికి నోచుకోలేక మూలన పడేశాం. భారతదేశ చట్టాల్లో మహిళల రక్షణ కోసం, సంక్షేమం కోసం చేసినవిఎన్నో ఉన్నాయి. ఇన్ని పకడ్బందీ చట్టాలు చేసినట్లు పైకి కనిపిస్తున్నా వీటి ద్వారా శిక్షకు గురైనవారి సంఖ్య ఇలాంటి నేరాలకుపాల్పడే వారి సంఖ్యతో పోలిస్తే చాలా తక్కువనే చెప్పాలి. దానికి కారణం ఆయా చట్టాల్లోనే లొసుగులు అనే చెప్పవచ్చు. దీనికి కారణం చట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లేకపోతే వారి రక్షణ కోసం రూపొందించే చట్టాల్లో లోపాలు అలాగే ఉంటాయన్నది వారి అభిప్రాయం. అయితే చట్టాలే అన్నింటికీ పరిష్కారం కాదన్నది సత్యం. ఆలోచనల్లోనే మార్పురావాలి. అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నా వారి పురోగతిని అణచివేసే పరిస్థితులు ప్రతీచోట కనిపిస్తున్నాయి. ప్రతీ ఇంట కనిపిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల విషయంలో స్త్రీ పురుష సంతానంలో వివక్షత చూపే వాళ్లు అనేకులు.




తమ ఇద్దరి పిల్లల్లో మంచి విద్య అందించాలంటే మగ సంతానానికే ప్రథమ ప్రాధాన్యత ఇచ్చేవాళ్లు లేకపోలేదు. ఆహారం అందించే విషయంలో కూడా స్పష్టమైన వివక్షతచూపే వాళ్లఉన్నారు. వివాహ ఎంపిక విషయంలో కూడా ఆడ పిల్లలకు స్వేచ్ఛ లేదు. 18 సంవత్సరాల నిండకుండానే నేటికీ వివాహాలు చేసేస్తున్నారు. వారి భవిష్యత్ వ్యూహాన్ని వాళ్ల నిర్ణయించుకునే స్వేచ్ఛలేని వాళ్ల ఎందరో. ఫలితంగా ప్రతిభ ఉండి కూడా ఎన్నో ఉన్నత అవకాశాలను వదులుకున్న మహిళలు ఎందరోఉన్నారు. ఎందుకంటే స్త్రీలు బాల్యంలో తండ్రిపై, యవ్వనంలో భర్తపై వృద్ధాప్యంలో కుమారులపై ఆధారపడి జీవిస్తున్నారు. దీని నుండి స్త్రీలు బయటపడిన రోజే స్త్రీజాతి విముక్తిని సాధిస్తుంది. స్త్రీలు అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించిన నాడే దేశం అభివృద్ధిని సాధిస్తుంది. లేనియెడల ఆ దేశం వెనుకబడిపోతుంది. ఎందుకంటే ఇంటికి దీపం ఇల్లాలు. ఎలాగో దేశానికి వెలుగు స్త్రీజాతి అన్ని గ్రహించవలసిన అవసరం ఎంతో ఉంది.అవకాశాలు కల్పించడంలో ఎన్నో వివక్షతలు చూపుతున్నా కూడా మహిళలు చాలా రంగాల్లో దూసుకెళ్తున్నారు. పురుషులు తప్ప మహిళలు నిర్వహించలేరు అనే వృత్తులను కూడా సవాలుగా స్వీకరించి అద్భుతంగా నిర్వహిస్తున్నారు. ఓవైపు గృహిణిగా, మరోవైపు ఉద్యోగినిగా కుటుంబ, కెరీర్‌కు సంబంధించిన అన్ని రకాల బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారు.ఇన్ని చేసినా ఆర్థిక వ్యవహారాల్లో మాత్రం పురుషులతో సమానంగా మహిళలు పోటీపడే అవకాశాలు కలిగించడం లేదు.ఆకాశంలో సగం అంటూనే అవకాశాలలో సగం అవకాశాలు అందించడం లేదు.అవకాశాలు కల్పిస్తే వారిసామర్థ్యం తప్పక నిరూపించుకుంటారు. ఈ అవకాశాల కోసంచట్టసభల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి. అప్పుడే పకడ్బందీ చట్టాలు ఏర్పాటుకు అవకాశం కలుగుతుంది. మనదేశంలోనే కాదు.చాలా దేశాల్లోను అదేపరిస్థితి. మహిళలకు రాజకీయ పార్టీలు టికెట్లు ఇచ్చిగెలిపిస్తున్నా,వాళ్ల గెలిచాక, పదవులు చేపట్టాక పెత్తనం భర్తదో, కుమారుడిదో, మరిదిదో కావటం విచారకరం.దీనికి మహిళల ఆత్మన్యూనత, పురుషులపై ఆధారపడటం కూడా కొంతకారణంగా చెప్పవచ్చు. స్త్రీలుబాగా చదువుకున్నా,తమ పేరిట ఆస్తిపాస్తులున్నా, పురుషుల ఆధీనంలో పనిచేయడం, సొంత వ్యక్తిత్వాన్ని అణచివేసుకోవడం అనేక రంగాల్లో చూస్తున్నాం. ఉద్యోగినులుగా ఆర్థిక స్వాతంత్ర్యం గల స్త్రీలు తమ ఉద్యోగ విధులలో భర్తప్రమేయాన్ని నిరోధించలేక పోవడం గమనార్హం. అంతర్జాతీయంగా వివిధదేశాలలో చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం సగటు 22 శాతం. మనదేశంలో సగటు ప్రాతినిధ్యం కేవలం 12 శాతంమాత్రమే. రువాండా లాంటి చిన్నదేశంలో చట్టసభల్లో63.8శాతం సీట్లను మహిళలకు రిజర్వుచేశారు. ఈ కోణంలో ఈ చిన్నదేశం రువాండా ప్రపంచంలో అనేక పెద్దదేశాల కంటే ఎంతో బెటర్‌గా కనిపిస్తోంది.అదే సమయంలో చట్టసభల్లో మహిళల సగటు ప్రాతినిధ్యంలో భారతదేశం 103వస్థానంలో ఉండడం ఒకింత విచారించాల్సిన విషయం. ఈవిషయంలో ఆసియాఖండంలో మనస్థానం 13.సార్క్ దేశాల్లో 5వస్థానం కాగా బ్రిక్స్ దేశాల్లో 4వస్థానంలో హిందుస్తాన్ ఉంది.అల్జీరియా,దక్షిణ సుడాన్,లిబియా వంటి దేశాల్లో భారత్‌కంటే మెరుగ్గా మహిళలకు స్థానం కల్పిస్తున్నారు. సౌదీ అరేబియా, ఇతర మధ్య-తూర్పు దేశాల్లో కూడా మహిళలకు చట్టసభల్లో గణనీయ మైన ప్రాతినిధ్యం లభిస్తోంది. నేపాల్, అఫ్ఘానిస్థాన్, ఫిలిప్పీన్స్,సింగపూర్, వియత్నాం, చైనా, పాకిస్థాన్, కంబోడియా, బంగ్లాదేశ్ కూడా మహిళా ప్రాతినిధ్యంలో ముందంజలో ఉన్నాయి.ప్రపంచంలో ఏదేశం చూసినారాజ్యాంగం, చట్టాలు అన్ని మహిళలకు సమాన గుర్తింపు ఇస్తూ వారికి హక్కు, రక్షణ కల్పించాలనే నినాదంతో ముందుకు వెళ్తున్నాయి. కానీ ఆచరణ విషయానికి వచ్చేసరికి మాత్రం అంతరం చాలానే ఉంది. నేటికి వారి పట్ల వివక్ష పోవడంలేదు. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితేసమానత్వం కోసం మహిళలు వందేళ్లు నిరీక్షించాలట. అంతేకాదు స్త్రీ పురుష అసమానతలు గతంతో పోలిస్తే పెరుగుతున్నాయని కూడా డబ్ల్యూ ఈఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. దీనికి పరిష్కారం మహిళా సాధికారత ఒక్కటే. ఆకాశంలో సగం, నేల నీదేనింగీ నీదే అని నినాదాలు ఇస్తేసరిపోదు. సామాజిక చైతన్యంలో మహిళ సేవను గుర్తు చేసుకుంటూ సమకాలీన సమాజ నిర్మాణంలో మహిళ పాత్రను గుర్తెరిగి,మహిళ మేధను, నిష్ఠాతను, నైపుణ్యాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసిన నాడు మహిళాభ్యుదయం సాధ్యం అవుతుంది. స్త్రీ తనను ప్రత్యేకంగా గుర్తించాలని కోరుకోవడం లేదు. తనకు కావలసింది ప్రత్యేక రిజర్వేషన్ కూడా కాదు.తనకు అందే సమానావకాశాలు తనకు దక్కే విధంగా చూడమంటుంది. అదే నిజమైన మహిళా సాధికారత అవుతుంది. ●

# యుద్ధాన్ని ఎగదోస్తున్న అమెరికా!

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. ఇది దీర్ఘకాలం కొనసాగినా కొనసాగవచ్చు. రెండు దేశాల వైఖరిని చూస్తుంటే ఎవరు తగ్గేటట్లు కనిపించడం లేదు. పైగా ఉక్రెయిన్‌లో అమెరికా అధ్యక్షుడు పర్యటించడం రష్యాకు ఆగ్రహం తెప్పించినట్లు అయింది. ఉక్రెయిన్, అమెరికా సహాయం కోరడం, దానికి బైడెన్ వేనువెంటనే ఆమోదం చేయడం జరిగింది. ఈనేపథ్యంలోనే ఉక్రెయిన్‌కు అమెరికా యుద్ధ విమానాలను పంపించడం జరిగింది.ఉక్రెయిన్ భారీ సహాయం కోరితే బైడెన్ ఎందుకు అంగీకరించినట్లు. ఒక అమెరికా నుండే కాక ఉక్రెయిన్‌కు ఫ్రాన్స్‌నుంచి కూడా సహాయం అందుతోంది. అందుకే యుద్ధం సమాప్తి కాలేదు. ఉక్రెయిన్ కూడా ఇప్పుడు బాగా పుంజుకుంది. రాటుతేలింది. ఇదే రష్యాకు మింగుడుపడని విషయంగా పరిణమించింది.అసలు యుద్ధం ఎలా ముగించాలో రష్యాకు అర్థం కాకుండా ఉన్నట్లు ఉంది. పశ్చిమ దేశాలు సైతం ఉక్రెయిన్ పక్షం ఉన్నాయి. పైగా అమెరికా నుంచి భారీ సైనిక సహాయం,యుద్ధ విమానాలు, 'కీవ్'కు చేరుతుండడం చూస్తుంటే ఇది ఇప్పట్లో సద్దుమణిగేటట్లు కనిపించడం లేదు. శాంతి సంస్థ అయిన ఐక్యరాజ్యసమితి కూడా ఏమి చేయలేని స్థితిలో ఉంది. అలాంటప్పుడు దానికి శాంతి అని పేరుఎందుకు? దాని ఆశయాలు ఏమి? ఐక్యరాజ్యసమితి చార్టర్‌లో పేర్కొన్న విధంగా యుద్ధభయాన్ని తొలగించాలి. దేశాల మధ్య సయోధ్యకు ఐక్యరాజ్య సమితి శక్తివంచన లేకుండా కృషిచేయాలి.సహకారం, మైత్రి దేశాల మధ్య పెంపొందించాలి అనేవి ఐక్యరాజ్య సమితి సూత్రాలు. వాటికోసం కృషిచేస్తేనే శాంతిసంస్థ అనిపించుకుంటుంది. మరి ఎందుకో రష్యా, ఉక్రెయిన్ విషయంలో ఐక్యరాజ్య సమితి మౌనంగా ఉండటం, ఎటువంటి శాంతిచర్యలు చేపట్టకపోవడం పలు దేశాలను ఆశ్చర్యపరుస్తోంది. అటువంటప్పుడు ఐక్యరాజ్యసమితి ఉండి ఏమి ప్రయోజనం? వాటి నిర్వహణ ఖర్చులు దండగ.అసలు ఐక్యరాజ్యసమితి కార్యాలయమే వృధా. దానికొక సెక్రటరీ. ఎందుకింత బిల్డప్. ఐక్యరాజ్యసమితి అన్ని బేరీజు వేసుకుంటే ఐక్యరాజ్యసమితి అంతా అగ్రరాజ్య కనుసన్నలలో మెలగుతోంది.అగ్రదేశం భారీగా నిధులు ఇస్తోంది. అందుకే ఐక్యరాజ్యసమితి చేసే ఏ చర్యలుసఫలం కావడంలేదు. గతంలో సమితి సమర్థవంతంగా పనిచేసినా, కొన్ని యుద్ధ పరిణామాలను విజయవంతంగా పరిష్కరించినాఇప్పుడు దాదాపు ఒక యేడాది నుంచి జరుగుతున్న ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపే విషయంలో పూర్తిగా విఫలం అయిందనే చెప్పాలి. సమితికి సొంత సైనిక శక్తిలేకపోవడం ప్రధానలోపం.అందుకే అగ్రరాజ్యం ఏదిచెబితే అదే జరగాలి అనే ధోరణిలో సమితి పనితీరు ఉంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఆగాలంటే అమెరికా సరైన దౌత్యం చేస్తే ముగుస్తుంది. కాని అమెరికా, రష్యాను అణగద్రొక్కాలనే ప్రయత్నంలో ఉంది. పైకి మంచి సంబంధాలే అంటున్నా, వాస్తవానికి ఆ దిశలో సంబంధాలు లేవు. రష్యా, అమెరికా రెండు దేశాలు బలగంలో సమానమైనవే. అయితే అమెరికాతో పోల్చుకుంటే రష్యా అణుశక్తిలోనూ, సైనిక పాటవంలోను తక్కువే.అదిగ్రహించే అమెరికా, ఉక్రెయిన్‌కు సహాయసహకారాలు అందిస్తోంది. అమెరికాను చూసి ఉక్రెయిన్ రెచ్చిపోతోంది. వాస్తవంలో ఇదే జరుగుతోంది. భారత్ శాంతి చర్యలే శరణ్యం అని ఎన్నిమార్లుచెప్పినా మారడం లేదు. భారత్, అమెరికా కల్పించుకుని శాంతి పరిష్కారమార్గాలు కనుగొంటే యుద్ధం ఆగిపోతుంది.కాని ఇక్కడ ఆ పరిస్థితి కనిపించడం లేదు. ఒకవేళ రెండు దేశాలు ముందుకు వచ్చినా అమెరికా చెప్పే దౌత్యం రష్యా అంగీకరించదు.శాంతిమార్గాలు మూసుకుపోతాయి. అమెరికా, ఉక్రెయిన్‌కు అనుకూలమైన దౌత్యంచేస్తుంది అని రష్యాకు తెలుసు. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ అమెరికా దౌత్యం రష్యా అంగీకరించదు. ఏదైనా సాధిస్తే అది భారత్‌కే సాధ్యమవుతుంది. భారత్ ఇప్పటికే రెండు దేశాల ఆమోదయోగ్యమైన శాంతి పరిష్కారం ఏ దేశమైన చూపగలదా అనే సూటి ప్రశ్న సంధించింది. దీనికి ఏ దేశం స్పందించలేదు.ప్రస్తుత కాలం యుద్ధకాలంకాదు.యుగమూ కాదు అని భారత్ పలుమార్లు చెబుతూనేవస్తోంది.కాని యుద్ధం ఆగిపోయే వాతావరణం కనిపించడంలేదు. ఉక్రెయిన్‌కు అమెరికా సహాయం చేస్తున్నంతవరకూ ఈ యుద్ధం ఆగదు. ●

# పోడు గోడు తీరేదాకా పోరాటమేనా?



మన్నారం నాగరాజు

తెలంగాణ రాష్ట్రంలో నిర్విరామంగా గిరిపుత్రుల పోడు పోరాటం కొనసాగుతుంది. మరోవైపు ధరణిపై కూడా ఉద్యమం పెద్దఎత్తున సాగుతున్నది. భూముల పోరాటం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. పోడు భూములపై ప్రభుత్వ ఉక్కుపాదం మోపితే ప్రతిపక్ష పార్టీలు వారికి బాసటగా నిలిచి భరోసాగా నిలుస్తున్నాయి. గిరిపుత్రులు, గిరిజనులకు అండగా పోరాటాన్ని ప్రకటించి వారివద్ద నుండే పాదయాత్ర ప్రారంభించిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్, వైఎస్ షర్మిల వంటివారు వారి వెంట పోరాడుతుండటం స్వాగతనీయం. దీంతో గిరిజనులు పోడు భూముల వ్యవహారంలో ప్రతిపక్షాలు గిరిజనుల, పేదల పక్షాన నిలుస్తుండటంతో అధికార బిఆర్ఎస్‌కు దిమ్మతిరిగింది.అదే కారుపార్టీలో కలవరానికి కారణమైంది. దీంతో పోడుభూముల విషయంలో కాంగ్రెస్‌ను అనుసరించాలని నిర్ణయించి గిరిపుత్రులను తమవైపు తిప్పుకునేందుకు కొత్త ఎత్తులకు తెరలేపుతుంది. 2007 అటవీ హక్కుల చట్టం ప్రకారం తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, కొమరంభీమ్ ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి,ఖమ్మం, నిర్మల్, వరంగల్, నల్గొండ, నిజామాబాద్ వంటి 12 జిల్లాల్లో 87 శాతం గిరిపుత్రులున్న 2,845 గ్రామ పంచాయతీలలో 8,09,059 ఎకరాల పోడు భూముల పట్టాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అందించింది. కానీ 2015లో ముఖ్యమంత్రి కెసిఆర్ ధూలపల్లిలోని ఫారెస్ట్ అకాడమీలో అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఇకపై పోడు పట్టాలు ఇవ్వబోమని,తేల్చిచెప్పిన సంగతి తెలిసిందే. దీంతో పోడు భూములలో వ్యవసాయంపై ఆధారపడిన గిరిపుత్రులు ఉపాధి లేక ప్రభుత్వంపై నిరసనలు చేయడం మొదలు పెట్టారు. ఈ విషయమై 2019జులై 19 అసెంబ్లీలో సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించగా, దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి పోడు పట్టాలపై సబ్ కమిటీ వేసి పరిష్కరిస్తామని బూటకపు హామీలు ఇచ్చి కాలయాపన చేయడమే కాకుండా గిరిపుత్రుల జీవనోపాధిపై కక్షకట్టారు. దీంతో గిరిపుత్రులు, పోడుభూములపై ఆధారపడిన గిరిజనులు ప్రభుత్వంపై మండిపడ్డారు. దీంతో ప్రభుత్వం పోడు భూముల సమస్యను హరితహారం పేరుతో అటవీఅధికారులు, గిరిపుత్రుల నడుమ చిచ్చుపెట్టే పథకంగా మార్చింది. అటవీ అధికారులకు 19.5 కోట్లను మంజూరు చేసిన ప్రభుత్వం గిరిపుత్రుల నుంచి పోడు భూములను లాక్కోవటంతోపాటు వారిని అటవీ ప్రాంతం నుండి తరిమివేసే కుట్రకు శ్రీకారం చుట్టింది. దీనిపై



కాంగ్రెస్ మండిపడింది. పోడుభూముల విషయంలో ఎంతటి పోరాటానికైనా సిద్ధమనే సంకేతాన్ని ఇచ్చిన పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గిరిపుత్రుల్లో ధైర్యాన్ని నింపారు. వాస్తవానికి 2014-2015 కాలం నుండి అటవీ భూముల వివరాలను గణాంకాలతో సహా వెలువరచ్చాల్సిన ఫ్యాక్ట్ అండ్ ఫిగర్స్,యాన్యువల్ అడ్మిస్ట్రేషన్ రిపోర్ట్ ఎక్కడికక్కడే నిలిచిపోయింది. గతకొన్నేళ్లుగా అటవీ భూములకు సంబంధించిన ఏ వివరాలనూ ఆశాఖ ప్రకటించడం లేదు. తద్వారా గిరిపుత్రుల్లో ఆగ్రహావేశాలు, ప్రభుత్వ వ్యతిరేకత అధికమైంది.దీంతో గిరిజనులకు అండగా,వారికి మద్దతుగాకాంగ్రెస్ పోరాటాలతో నడుం బిగించింది.అటవీ అధికారులు పోడు భూములను గిరిపుత్రుల నుండి స్వాధీనం చేసుకునే ప్రక్రియలో పెద్ద యుద్ధమే జరుగుతుండగా వారిపక్షానకాంగ్రెస్ ఎప్పుడూ ఉంటూనే ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఇప్పటివరకు తెలంగాణలో జులై 2022 నాటికి అటవీ భూమిపై 97,434 మందిగిరిజనులకు హక్కుల పట్టాలున్నాయి. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే ఆయా పట్టాలను మంజూరుచేసింది. తదనంతరం తొమ్మిదేళ్ల టిఆర్ఎస్ పాలనలో గిరిజనుల ఓటు బ్యాంకు కోసం పోడు పట్టాలంటూ మభ్యపెట్టడం తప్ప ఒక్క ఎకరాకూడా వారికి అందించింది లేదు. ఇప్పటికీ రెండు లక్షలకుపైగా గిరిజనులుదరఖాస్తులు అటవీ భూమి పట్టాలు కోరుతూ గ్రామసభల ముందున్నాయి. పోడు పట్టాలపై ప్రభుత్వం చెప్పేది ఒకటి, చేసేది మరొకటి అన్న చందంగా మారటంతో తమకు చెందిన పోడు భూములపై గిరిజనులు రణానికి సిద్ధమయ్యారు.వారికి తోడుగా కాంగ్రెస్‌నడుం బిగించడంతో ప్రభుత్వంపై బహిరంగ పోరు మొదలైంది. వాస్తవానికి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతో పకడ్బందీగా రూపొందించిన అటవీ చట్టాలను బేఖాతర్ చేస్తూప్రస్తుతం అధికారంలోఉన్న కొందరు నేతల మద్దతుతో స్థానికంగాఉండే భూస్వాములు వారి బినామీలు యధేచ్ఛగా వేలాదిఎకరాల భూములను కబ్జాలను కొనసాగిస్తున్నారు. ప్రస్తుత అనధికార లెక్కల ప్రకారం దాదాపు లక్షన్నర ఎకరాలకు మించిన అటవీ భూములపై అనర్హులైన వ్యక్తులే దొడ్డిదారిన హక్కులుపొందారని,అందులోనూ రిజర్వు అడవులు మధ్యలో రెవెన్యూ పట్టాలు ఎలాజారీ చేశారోతమకే అర్థంకావడం లేదని గిరిపుత్రులు అటవీశాఖ అధికారులు నివ్వెరపోతున్నారు. తెలంగాణలో 66లక్షల ఎకరాల విస్తీర్ణంలోనున్న అడవుల్లో ఇదివరకే 8లక్షల ఎకరాల అడవులు కబ్జాలతో కనుమరుగైతే మరో 10లక్షల ఎకరాల అడవులు నేడుకబ్జాకోరల్లో చిక్కుకొని విలవిల్లాడుతున్నాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన పోడు పోరాటం, ఆ తర్వాత మహిళలను జైలుకు పంపడంవంటి ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. అంతేకాకుండా అటవీ అధికారులు పంటలనునాశనం చేయడమే కాకుండా వారిపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారు. గిరిజన సంఘాలకు చెందిన తుడుందెబ్బ నేతృత్వంలో వందలాది గిరిజనులు పోడు భూముల పట్టాలను తక్షణమే అందించాలని డిమాండ్‌చేస్తూ ఉట్నూరులోని ఐడిడిఏ కార్యాలయం ముట్టడించడం జరిగింది. వారికి కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతివ్వడంతో ప్రభుత్వం వారిపై కేసులకు వెను కంజ వేసేలా చేసింది. మరి పోడుభూముల విషయంలో గిరిపుత్రులు ఎవరి వాదనతో ముందుకుసాగుతారో వేచి చూడాలి. ●

# ప్రజావాక్కు



## ఎందుకీ ఉత్తరకుమార ప్రగల్భాలు?

రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయి.అయినా నేరస్తులకు శిక్షలు పడిన దాఖలాలు మృగ్యం.అయినా ముఖ్యమంత్రిగారు అసలు చట్టమే కాని దిశ పకడ్బందీగా అమలు చేస్తామని మూడు సంవత్సరాల ఉంచి ఊదరగొడుతున్నారు. హడావిడిగా 2019 వ సంవత్సరంలో ప్రచారం కోసం తీసుకువచ్చిన బిల్లులో అనేక లోపాలు ఉండడంతో కేంద్రం ఆమోదించలేదు. ఆ తర్వాత ఆ బిల్లుని పట్టించుకోకుండా వదిలేసి, లేని చట్టాన్ని అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదం. బాధ్యతారాహిత్యం కూడా. ఎంతో మంది సలహాదారులు ఉన్నారు. ఇలాంటి ప్రకటనలతో విశ్వసనీయత పోతుందని చెప్పలేరా? లేక వారికి కూడా బుద్ధి మాంద్యమా?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## మరమ్మతులు చేపట్టాలి

శ్రీకాకుళంజిల్లా మత్స్యలేశంలో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఆర్అండ్‌బి బంగ్లా శిథిలావస్థకు చేరింది. గతంలో ఇక్కడ బీచ్‌ను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఈబంగ్లాలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకొనేవారు. తర్వాతకాలంలో పర్యాటకాభివృద్ధిలో భాగంగా బీచ్‌లో ప్రభుత్వం గెస్ట్‌హౌస్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో ఈరహదారి బంగ్లాను వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది.సముద్రతీరంలో ఉన్న ఈపంచాయతీ పరిధిలో గ్రామాలకు వంశధార నది ఉంచి వరద ముప్పుతోపాటు సముద్రంలో తుఫాన్లు ఏర్పడినప్పుడు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మూడేళ్ల కిందట వరదలకు ఈ బీచ్ చాలా వరకు కోతకు గురైన విషయం విదితమే. అధికారులు స్పందించి ఈ భవనాన్ని తుఫాన్ షెల్టర్‌గా నిర్మించి వినియోగంలోకి తీసుకువస్తే ప్రయోజనంగా ఉంటుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## తనిఖీలు చేయాలి

పాలను ఎక్కువ కాలం నిలువ ఉంచేందుకు శవాలకు ఉపయోగించే ఫార్మాల్డిహైడ్‌ను అందులో వాడుతున్నట్టు ఇటీవలే ఆహార భద్రతఅధికారులు గుర్తించడం యధేచ్ఛగా జరుగుతున్న పాల దందాకు నిదర్శనం. ఇలా జరగడం ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తుంది. రాష్ట్రంలోని ప్రతిపాల సేకరణ, శుద్ధి కేంద్రాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలి. వాటి అనుమతులు రద్దు చేసి భారీగా జరిమానా విధించాలి.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

## కొడిగట్టిన దీపంలా ప్రభుత్వ విద్య

ప్రాథమిక విద్యారంగాన్ని సముద్ధరించాలన్న సంకల్పం రెండు తెలుగు రాష్ట్రప్రభుత్వాల నుంచి గట్టిగా వినవస్తున్నా, ప్రభుత్వ పాఠశాలల్లో దశాబ్దాలతరబడి తిష్ట వేసిన మౌలిక సమస్యలు ఈ యేడాది వెంటాడుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 28 లక్షలమంది, ఆంధ్రప్రదేశ్‌లో 37లక్షల మంది విద్యనభ్యసిస్తున్నారు. ఎప్పటిలాగే ఈ చదువులు వానాకాలం చదువులుగా సాగుతున్నాయనడంలో సందేహంలేదు. రాశిలో తప్ప వాసిలో ఎంతో వెనుకబడిన దృశ్యమే మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయ శిక్షణను మెరుగు పర్చడం, పిల్లల్ని కేంద్రీకృత బోధనవైపు మళ్లించడంలో సంస్థాగత లోపాలు అనేకం. ప్రైవేట్ పాఠశాలల్లో నాల్గవ వంతు సీట్లను పేద పిల్లల కోసం కేటాయించాలనే నిబంధన అమలు కావడంలేదు. ప్రైవేట్‌స్కూళ్లలో చదివే పేద పిల్లలకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌తోపాటు మధ్యాహ్న భోజన పథకం కూడా లోపభూయిష్టంగా అమలవుతోంది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

## సందర్శకులకు కనువిందు

దేశవ్యాప్తంగా గల మూడురాష్ట్రపతి నిలయాలలో సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం ఒకటి. ఘనమైన చరిత్ర కలిగిన ఈ చారిత్రక కట్టడం ఇక నుంచి సందర్శకులకు కనువిందు చేయనుంది.సాధారణంగా ఈనిలయాన్ని సందర్శించడానికి 15 రోజులు మాత్రమే అవుతుంది. ఈ నియమాన్ని మారుస్తూ ప్రభుత్వసెలవు దినాలు,సోమవారం రోజు మినహా అన్ని రోజులలో ఏడాదంతా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులు చూసే విధంగా రాష్ట్రపతి భవన్ అనుమతించింది. ఇక్కడి విశాలమైన పచ్చిక బయళ్లు, ఉద్యానవనాలు,పండ్లతోటలు సందర్శకులకు ఆహ్లాదాన్ని కలిగించనున్నాయి. మార్చి 14 నుంచి ఆన్‌లైన్ ద్వారా రూ.50 చెల్లించి టికెట్లు బుక్ చేసుకోవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## న్యాయం జరిగేనా?

దేశంలో హింసావాదం పెచ్చుమీరిపోతోంది. దానితో సమాజంలో భయం, వణుకు పుట్టుకొస్తున్నాయి. బతుకులకు భద్రత కరవైపోయింది.ఎప్పుడు ఎటువంటి పరిస్థితులు ఎదుర్కోవలసి వస్తుందో తెలియకుండాపోతోంది.కొందరు పైశాచికంగా వ్యవహరిస్తుండడం, నేరం చేయడానికి కాని, శిక్షలు అనుభవించడానికి నెరవకపోవడం ఆందోళన కలిగిస్తుంది. క్రూరమైన నేరాలు చేసే నేరగాళ్లకు నిజంగా శిక్షలు పడతాయా?

-బి.సత్యనారాయణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పురుషునితో పాటు మహిళలు అన్ని రంగాల్లో ముందుండటం గర్వకారణం

**: మేయర్ భాగ్యలక్ష్మి,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 7,ప్రభాతవార్త**

పురుషునితో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుండటం గర్వకారణమని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ అధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూం నందు అదనపు కమీషనర్ (జనరల్) యం.శ్యామల అధ్యక్షతన నిర్వహించిన 111వ




ఛాంబర్‌లో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

మహిళా దినోత్సవ వేడుకల్లో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్లు పాల్గొన్నాఉ. ఈ సందర్భంగా అంర్జాతీయ మహిళా దినోత్సవం స్థాపకురాలు,మహిళా ప్రాధాన్యత,మహిళల హక్కుల సాధన కోసం కృషి చేసిన క్లారా జెట్కిన్ చిత్రపటానికి పూల మాల వేసి మేయర్ రాయన భాగ్యలక్ష్మి,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్లు అందరు మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి అందరికి 111వ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా, మహిళలను ప్రోత్సహిస్తూ 50 శాతం రిజర్వేషన్ విధానాన్ని అమలు చేస్తూ, మహిళలకు అనేక ఉన్నతమైన పదవులను ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎల్‌కెజి నుండి పిజి వరకు ఆడపిల్లల చదువు నిమిత్తం అన్ని రకాల సహాయ సహకారం అందించడం,విద్యా దీవెన, ఫీజ్ రియంబర్స్‌మెంట వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత వైఎస్‌ఆర్ ప్రభుత్వానికే చెందిందన్నారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్స్) కెవి సత్యవతి,చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి,డిప్యూటీ కమీషనర్ రెవిన్యూ డి.వెంకటలక్ష్మి,ప్రాజెక్ట్ ఆఫీసర్(యుసిడి) శకుంతల,జాయింట్ డైరెక్టర్(అమృత్) డాక్టర్ కెబిఎన్‌ఎస్ లత,విఏఎస్ డాక్టర్ రవిచంద్,మేనేజర్ బి.శ్రీనివాస్,ఇతర అధికారులు,మహిళా ఉద్యోగినిలు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో లక్ష్మీ జయంతి వేడుకలు

**విజయవాడ(గవర్నర్‌పేట),మార్చి 7,ప్రభాతవార్త** ఫాల్గుణ పౌర్ణమి,లక్ష్మీ జయంతిని పురస్కరించుకొని మంగళవారం లెనిన్ సెంటర్ లోని శ్రీ షిర్డి నాగసాయిబాబా-నాగమానసాదేవి అమ్మవారి మందిరంలో నాగమాన సాదేవి అమ్మవారిని లక్ష్మీదేవి అలంకారంలో భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మందిర వ్యవస్థాపకులు సుధా స్వామి అధ్వర్యంలో పంచామృతాలతో,పలు రకాల పూలతో అమ్మవారికి అభిషేకాలను నిర్వహించారు .హోలీ పండగ కావడంతో సాయిబాబాను పల్లకిలో



ఊరూగించారు. ఏపిసిఆర్‌డిఏ కార్యాలయం వద్ద నుండి లెనిన్ సెంటర్ మీదుగా పల్లకీ ఊరేగింపును నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఊరేగింపులో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. మందిర వ్యవస్థాపకులు సుధాస్వామి అధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఫోక్సో కేసులో నిందితునికి ఐదేళ్ళ జైలు శిక్ష

**విజయవాడ క్రైం,మార్చి 7,ప్రభాతవార్త**

9 సంవత్సరాల బాలికపై అసభ్యంగా ప్రవర్తించినట్లుగా కృష్ణలంక పోలీసులు నమోదు చేసిన కేసులో నిందితుడైన ఆకుల శివకుమార్‌పై నేరం రుజువుకావడంతో అతనికి ఐదేళ్ళ జైలు శిక్షతో పాటు రూ.20వేల జరిమానాను విధిస్తూ జరిమానాలో 18 వేలు,మరో 50వేలు నష్టపరిహారం వచ్చే విధంగా చూడాలని డిస్ట్రిక్స్ లీగల్ సెల్ సర్వీస్ అథారిటీని ఆదేశిస్తూ ఫోక్సో కోర్టు న్యాయమూర్తి మంగళవారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2017 ఫిబ్రవరి 6న గీతానగర్ ప్రాంతానికి చెందిన ఒక మైనరు బాలిక స్కూలు నుండి ఇంటి కి వెళ్తుండగా నిందితుడు ఆకుల శివకుమార్ సదరు మైనరు బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు అనంతరం శివకుమార్‌పై కోర్టులో ఛార్జిషీటును దాఖలు చేశారు.ప్రాసిక్యూషన్ తరపున సిఎంఎస్ సిబ్బంది 6 గురు సాక్షులను ప్రవేశపెట్టగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గుజ్జుల నాగిరెడ్డి విచారించారు. విచారణ అనంతరం నేరం రుజువుకావడంతో పై విధంగా న్యాయమూర్తి తీర్పును వెలువరించారు.

## పండుగలు సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలు..

**ఎమ్మెల్యే రక్షణనిధి వెల్లడి**

**ఎ కొండూరు, మార్చి 7, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిధి నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, విస్సన్నపేట, గంపలగూడెం మండల ప్రాంత ప్రజలకు రంగుల హోలీ పండుగ సందర్భంగా మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వాన్ని ఈ హోలీ పండుగ ప్రతీకలని, పండుగలు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించాలని ఎమ్మెల్యే రక్షణనిధి, నియోజకవర్గ ప్రజలను కోరారు. తిరువూరు నియోజకవర్గంలో ఈ రంగుల హోలీ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకొని ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ పండుగ విశిష్టతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మెంబరు భూక్యా గనియా, సర్పంచ్ జమలమ్మ, సిపిఐ నాయకులు, జరబల పెద్దబాబు, జరబల చంద్రశేఖర్, భూక్యా రాణి, ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, వైసిపి యూత్ నాయకులు కాలసాని చెన్నారావు (రాడ్) పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# విజయవాడ వార్త



పనులను పర్యవేక్షిస్తున్న దృశ్యం

# వేసవిలో నీటి కొరత తీర్చడానికి కార్యాచరణ ప్రణాళిక

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 7,ప్రభాతవార్త** వేసవిలో నీటి కొరతను తీర్చడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించామని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వేసవిలో ప్రజలకు ఏ విధమైన నీటి కొరత లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఛాంబర్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగర జనాభా 12.41 లక్షలని, రోజు వారీ నీటి సరఫరా 187 ఎంఎల్‌డిఅని, ప్రజలకు మున్సిపల్ కార్పొరేషన్ రక్షిత నీటిని సరఫరా చేస్తుందని, కొండలతో నిండిన ఎక్కువ ప్రాంతాలకు బూస్టర్ల ద్వారా త్రాగునీటిని సరఫరా చేస్తోందని, రోజుకు రెండుసార్లు త్రాగునీరు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. వేసవిలో భూగర్భ జలాలు అడుగంటుతాయని, అదనపు పవర్ బోర్లు వేయడం,చేతి బోర్లను ఫ్లషింగ్ చేయడం,అదనపు ట్యాంకర్ల ద్వారా టెయిల్ ఎండి పాయింటట్లకు నీటిని సరఫరా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. త్రాగునీటి రవాణా, కొత్త చేతి బోరు బాబులు,కొత్త పవర బోర్‌వెల్స్,పంపు సెట్లు అందించడం,పంపు సెట్‌లను మరమ్మత్తులు చేయడం,పంపిణీ పైపుల కోసం స్లూయిస్ వాల్వ్‌లు,సిఐడి జాయింట్లు,లీక్ ప్రూఫ్ మెటీరియల్స్ వంటి నిర్వహణా సామాగ్రిని కొనుగోలు చేయడం కోసం వేసవి యాక్షన్ ప్లాన్ తయారు చేసామన్నారు. కాలుష్యాన్ని నివారించేందుకు చేతి బోర్లు,పవర్ బోర్ల నిర్వహణా సామాగ్రి సేకరణ,హెడ్ వాటర్ వర్క్స



కోసం విద్యుత్ విడి భాగాలు,నిర్వహణ సామాగ్రి తదితరాలను నిర్వహిస్తామన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ క్రింద 35 పనులను ప్రతిపాదించామని, మున్సిపల్ కార్పొరేషన్ జనరల్ ఫండ్స్ నుండి రూ.221.03 లక్షలతో నీటి కొరతని తీర్చడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహుని దివ్యరథోత్సవం

**జై నరసింహా...జైజై నరసింహా నామస్మరణతో మారుమ్రోగిన మంగళగిరి**

**మంగళగిరి, మార్చి 7 ,ప్రభాతవార్త :**పట్టణంలో వేంచేసియున్న శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీస్వామివారి ధివ్య రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శ్రీస్వామి వారు మంగళవారం తెల్లవారుజామున కళ్యాణం జరుపుకొని అనంతరం శ్రీస్వామివారు కళ్యాణమూర్తిగా భూదేవి,శ్రీదేవి సమేతంగా దివ్య రథోత్సవంపై



అధిష్టించి పట్టణ పురవీధుల్లో వైభవంగా భక్తులకు కనువిందుగా దర్శనమిచ్చారు.కళ్యాణమూర్తి అయిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దివ్య రథోత్సవంలో దర్శించినవారికి మరల జన్మ ఉండదని శాస్త్ర ప్రమాణం.ఈ ఉత్సవానికి కైంకర్యపరులుగా మాఢభూషి వేదాంతచార్యులు వ్యవహరించారు .దివ్యరథోత్సవ ఏరాట్లను ఆలయ కార్యనిర్వాహక అధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.సంవత్సరానికి ఒక్క పర్యాయమే పెద్దరథంగా పిలువబడే దివ్య రథంపై స్వామి ఊరేగింపు జరుగుతుంది.ఈ సందర్భంగా భక్తులు కిక్కిరిసిపోయారు.మంగళగిరి వీధులన్నీ నమో నారసింహా అంటూ నారసింహుని నామంతో మారుమ్రోగింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా గుంటూరు నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ జె.రాంబాబు నేతృత్వంలో సిబ్బంది పటిష్ట బందోబస్తు నిర్వహించారు.తొలుత ఎమ్మెల్యే ఆర్కే రథం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు సమర్పించారు.అలాగే దివ్య రథోత్సవ వేడుకల్లో మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డితోపాటు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరారు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మహిళలను గౌరవించాలి

**ఆరుగొలనుపేట(చాట్రాయి)మార్చి7,ప్రభాతవార్త**

సమాజంలో మహిళలందరికీ గౌరవించాల్సిన అవసరం ఉందని ఆరుగొనుపేట అప్పర్ ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు అన్నారు. అంతర్జాతీయం మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మహిళా ఉపాధ్యాయలను దుస్సాలువాతో సత్కరించి మెమోంటోలు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కతిలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో ఆ సమాజం వృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా మహిళలకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నాయని వాటికి అనుగుణంగా మన ప్రవర్తన ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు వెల్లంకి రాధామాధవి,జి.శ్రీలక్ష్మి,



కె.స్వర్ణకుమారి, బి.మౌనిక లను సత్కరించగా డి.విప్లవకుమార్, టి.రామారావు,డి.వెంకట్రామయ్య,వి.పెద్ద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వహించకుండా భాధ్యతగా నిర్వర్తించాలి

**:మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 7,ప్రభాతవార్త**విధుల్లో అలసత్వం వహించకుండా బాధ్యతగా విధులను నిర్వర్తించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన 64వ డివిజన్,కండ్రిక ప్రాంతం లోని పలు వీదుల్లో పారిశుధ్య,అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణా విధానాన్ని పరిశీలించి సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ప్రధానంగా మెరుగైన పారిశుద్ధ్య విధానాన్ని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఆయా డివిజన్లలో ప్రతి రోజు చెత్త సేకరణకు,డ్రెయిన్స్‌ను శుభ్రపర్చడానికి సిబ్బంది వస్తోందీ లేనిదీ అడిగి తెలుసుకొని ఎవరూ చెత్తను వీధుల్లో లేదా డ్రెయిన్‌లలో పడేయకుండా చెత్త సేకరణకు వచ్చే పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదే విధంగా డివిజన్లలో ఇంటింటి చెత్త సేకరణ విధానం,డ్రెయిన్‌హాలలో మురుగునీటి పారుదలను పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. డ్రెయిన్‌లలో నీటి పారుదలకు అడ్డంగా ఉన్న చెత్త,వ్యర్థాలను తొలగించాలని నూరు శాతం బాస్కెట్ కలెక్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా యూజర్ ఛార్జిలు సక్రమంగా వసూలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ండ్రిక ఎన్‌ఎస్‌సి బోస్‌నగర్ రోడ్డు పక్కన ఉన్న టీ అండ్ టిఫిన్ సెంటర్ హోటల్ యజమాని రోడ్డుపై చెత్త చెదారం పడేయటం,ప్లాస్టిక్ గ్లాసులు వాడడం గమనించి అతనికి జరిమానా విధించారు. సింగ్‌నగర్ ట్రాన్స్ఫర్ స్టేషన్‌లో ఇంజనీరింగ్ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటనలో అదనపు ప్రజారోగ్య శాఖాధికారలు, ఇంజనీరింగ్ అధికారులు,శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**విజయవాడ, మార్చి 7, ప్రభాతవార్త** :విజయవాడ ఘంటశాల సంగీత కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీదేవి సాంస్కృతిక సాంఘీక సంక్షేమ సంఘం "నారీశక్తి" అవార్డుల ప్రధానోత్సవంలో సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని జీవితపథంలో మహిళల ప్రాముఖ్యతను తెలియచేస్తూ ప్రసంగించారు. అనంతరం మహిళలతో పాటు పాల్గొన్న మహిళా కార్పోరేటర్లను సన్మానించారు. కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి ఈ అవార్డు ప్రధానోత్సవంలో పాల్గొని మహిళలకు అభినందనలు తెలిపారు.

## హెచ్‌సిజి క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్ మహిళా దినోత్సవ వేడుకలు

**విజయవాడ, మార్చి 7, ప్రభాతవార్త :**

హెచ్‌సిజి క్యూరీ సిటీ క్యాన్సర్ సెంటర్ విజయవాడ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని 'కలర్స్ ఆఫ్ ఎంపవర్‌మెంట్' పేరుతో మంగళవారం ప్రచారంలో నిర్వహించిన రెండువేల మీటర్ల మేర సాగిన ఇన్ హెర్ వాకథాన్'ను జిల్లా కలెక్టర్ ఎస్




ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నూపుర్ అజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. సత్యనారాయణ పురం జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ వాక్‌థాన్ బిఆర్‌టిఎస్ రోడ్డులోని హెచ్‌సిజి సిటీ క్యాన్సర్ సెంటర్ వరకు సాగింది. మహిళలు ఎదుర్కొంటున్న రోజువారి సవాళ్లను హైలెట్ చేయడమే లక్ష్యంగా మహిళా సాధికారతను ప్రోత్సహించడానికిమహిళలు బూట్లు ధరించగా పురుషులు తమ స్త్రీ భాగస్వాములతో కలిసి స్టిలెక్టోస్‌లో నడిచారు. ఆ క్రమంలో హెచ్‌సిజి క్యాన్సర్ సెంటర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తెర్గి యువకిషోర్ మాట్లాడుతూ 'కలర్స్ ఎంపవర్‌మెంట్' క్యాంపెయిన్ మహిళల శక్తి, సృజనాత్మకతను హైలెట్ చేస్తుందన్నారు. శక్తి, ధైర్యం స్వేచ్ఛకు ప్రతీకగా ఉండే గులాబి, పసుపు నీలంరంగు టీషర్టులను ధరించి మహిళా సాధికారత కోసం తమ మద్దతును ప్రదర్శించారు. కార్యక్రమంలో తల్లులు, భార్యభర్తలు, కుమార్తెలు సహా వారి భాగస్వాములతో పాటు పురుషులు పాల్గొన్నారు.

# మంత్రి రోజాకు ఏఎన్‌యు విశిష్ట మహిళా పురస్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి7, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఏఎన్‌యులో నిర్వహించిన సంబరాల్లో ప్రతీ ఏటా అందించే విశిష్ట మహిళా పురస్కారంను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి

**- అన్నిరంగాల్లో మహిళలకు సగభాగం: రోజా**
**- వర్సిటీలో మహిళలకు సముచ్ఛిత స్థానం : వీసి**
**- ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

ఆర్.కె.రోజాకు ఏఎన్‌యు అందజేసింది. అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ విశిష్ట మహిళా పురస్కారాన్ని రోజాకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పురస్కార గ్రహీత రోజా మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్నింటా సగభాగం ఉన్నారన్నారు. మగవారితో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఇది కేవలం ప్రచారంలో కాదని వాస్తవరూపం అని వివరించారు. ప్రతీ మహిళా విజయం వెనుక తండ్రిగా, అన్నగా, భర్తగా, పురుషుని ప్రోత్సాహం ఉంటుందని, ఉండాలని ఆకాంక్షించారు. అన్నిటికంటే మానవత్వం చాలా గొప్పదన్నారు. చిన్ననాటి నుండి కష్టపడి ఎదిగిన తనకు చిత్ర పరిశ్రమలో, రాజకీయ రంగంలో తన ఎదుగుదల, అభివృద్ధిని, సాధించిన విజయాలను బేరీజు వేసుకుని నాగార్జున విశ్వవిద్యాలయం విశిష్ట మహిళా పురస్కారం ప్రదానం చేయడం జీవితంలో



మరువలేనిదన్నారు. ఇది తనకు చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఇటువంటి అవార్డులు తీసుకున్న తర్వాత తన బాధ్యత ఇంకా రెట్టింపయ్యిందని పేర్కొన్నారు. నటిగా, రాజకీయ నాయకురాలిగా తన మూడు దశాబ్దాల జీవితంలో ఒక మహిళా ఎలా కష్టపడ్డానో అందరికి తెలుసన్నారు. తన కుటుంబంలో ఉన్న నాన్న, సోదరులు, భర్త, కుమారుడు తనను నిత్యం ప్రోత్సహించారని వివరించారు. అలాగే కష్టపడిన ప్రతీ ఒక్కరూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులు,మహిళలు ఏదైనా ప్రమాదంకు గురైతే దిశ పోలీస్‌స్టేషన్‌కు పిర్యాదు చేయవచ్చునన్నారు. ఎన్ని చర్యలు తీసుకున్నా కొందరు సైకోల వల్ల మహిళలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టేందుకు ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ తనకంటే ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రోజాను ఏఎన్‌యు ఘనంగా సత్కరించిందన్నారు. మహిళలకు ఏఎన్‌యు సముచ్చిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని, అధికార యంత్రాంగంలో సగం మంది మహిళలే ఉన్నారని వారిని గౌరవించడం విశ్వవిద్యాలయ బాధ్యతగా పేర్కొన్నారు. ఈ వేడుకలకు మహిళా అధ్యయక కేంద్రం డైరెక్టర్ ఆచార్య కె.వి.శాంతిశ్రీ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి, సమాజంలో ఉన్న పరిస్థితులను అవగాహన చేసుకునేలా వివిధ కార్యక్రమాలు, సదస్సులు అధ్యయన కేంద్రం ద్వారా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి సునీత, ప్రిన్సిపాల్స్ జాన్సన్, ప్రమీలారాణి, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, అధికారులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా మహిళలపై నిర్వహించిన షార్ట్‌ఫిల్మ్ ఆకట్టుకుంది. అనంతరం మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు, విద్యార్థినులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు మంత్రి రోజా, వీసి రాజశేఖర్లు ట్రోఫీలు అందజేశారు.

## ఎంఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకానికి బడ్జెట్‌లో కోతతో పథకానికి తూట్లు..

**ఎ కొండూరు, మార్చి 7, ప్రభాతవార్త :**

కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్‌ఆర్‌ఇజిఎస్)కు బడ్జెట్‌లో గత ఏడాది కంటే ఈ ఏడాది నిధుల్లో కోత పెట్టడం ఈ పథకానికి తూట్లు పెట్టే దుర్మార్గ చర్య అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చిలుకూరు వెంకటేశ్వరరావు విమర్శించారు. ఈ పథకం విజయవంతంగా కొనసాగాలంటే బడ్జెట్‌లో రూ.2.40 వేల కోట్లు కేటాయించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం గొల్లమందల గ్రామంలో జరుగుతున్న కరువు పని పథకాన్ని పరిశీలించి కూలీలతో మాట్లాడి కూలీలు ఈ కరువు పనిలో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం వెంకటేశ్వరరావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ మేకల డేవిడ్ మాట్లాడుతూ కూలీలకు ఈ పథకం కింద పని కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని, రోజుకు రూ.600 కూలీ ఇవ్వాలని, పనిచేసే ప్రాంతంలో కూలీలకు టెంట్లు, మంచినీరు, మజ్జిగ అందించాలని, పనిముట్లు అందించాల్సి ఉండగా అవేమి అందించడం లేదని ఈ పథకాన్ని నీరు గార్చటానికి ప్రభుత్వం కుటిల ప్రయత్నం



చేస్తుందని, అటువంటి ప్రయత్నాలు విరమించుకొని అన్ని సౌకర్యాలతో ఈ పథకాన్ని కొనసాగించి కూలీలకు జీవనోపాధికి ఆటంకం ఏర్పడకుండా పని కల్పించి ఆదుకోవాలని కామ్రేడ్ వెంకటేశ్వరరావు, కామ్రేడ్ డేవిడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ దాడి ఆది నారాయణ, కామ్రేడ్ దాడి శ్రీనివాసరావు, కామ్రేడ్ నెక్కళపు శ్రీనివాసరావు, కామ్రేడ్ బోదెడ్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్ 98 శాతం హామీలు నెరవేర్చారు

**తుళ్లూరు, మార్చి7, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 98 శాతం హామీలు నెరవేర్చారని తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అదనపు సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం తుళ్లూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన మాటను తప్పకుండా హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నేత ఆలోకం సురేష్, బుర్రా వెంకట శివారెడ్డి, నేలపాటి నాగేంద్రం, తుమ్మూరు రమణారెడ్డి, కొప్పుల శేషగిరిరావు, శృంగారపాటి సందీప్, కంతేటి పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో మహిళా దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, మార్చి 7,ప్రభాతవార్త :** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్‌విఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో లేడీ అడ్వయిజరీ అండ్ ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఆధ్వర్యంలో ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు.దేశ ఆర్థిక ప్రగతి సాధనలో కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేయడంలో స్త్రీ కృషి ఎనలేదని కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.వేడుకలకు ఏపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ-బాపట్ల,జూనియర్ లెక్చరర్ కె.రమాసుందరి ముఖ్యఅతిధిగా పాల్గొని,దైవయుగం నుంచి నేటియుగం వరకు సమాజంలో మహిళల పాత్రను మరియు వారి ఆవశ్యకతను వివరిస్తూ,ప్రకృతిలోని పంచభూతాలను స్త్రీయొక్క గుణాలతో పోలుస్తూ ఆమె తన సందేశాన్ని కొనసాగించారు.సృష్టికి మూలమైన స్త్రీని ప్రతిఒక్కరూ గౌరవించాలని కళాశాల సెక్రటరీ రాయపాటి గోపాలకృష్ణ సూచించారు.ఉపాధ్యాయ వృత్తిలోని మహిళలు మారుమూల గ్రామాల్లో పర్యటించి అవగాహన కార్యక్రమాల ద్వారా స్త్రీలను చైతన్య పరచాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అధ్యాపక,అధ్యాపకేతర మహిళా సిబ్బందికి తమ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.




# పురుషులకు ధీటుగా అన్నీ రంగాల్లో రాణిస్తున్న మహిళలు

**గుంటూరు కల్చరల్, మార్చి 7,ప్రభాతవార్త :** పురుషులకు ధీటుగా మహిళలు అన్నీ రంగాల్లో రాణిస్తున్న పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని డాక్టర్ దీప్తి ప్రవల్లిక పేర్కొన్నారు.మంగళవారం స్థానిక నల్లపాడులోని విక్టోరియా కాలేజీలో ఉమెన్స్‌డే సందర్భంగా సూట్స్ కేర్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం,క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి ప్రవల్లిక మాట్లాడుతూ నేటితరం మహిళలు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారని ఈ క్రమంలో క్యాన్సర్‌పట్ల ప్రతిఒక్కరూ ముందస్తు అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ బి.అప్పారావు కరస్పాండెంట్ ఇనన్నయ్య మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమని,ప్రతి ఒక్క విద్యార్థిని తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు.అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సూట్స్‌కేర్ సంస్థ ప్రతినిధి ఎదురుపాక వెంకట్,పెమ్స్ ప్రాజెక్టు లీడర్ డాక్టర్ దీవెన,డాక్టర్ సంకీర్తన,విక్టోరియా కాలేజీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# విఆర్ హైస్కూల్లో విద్య వైజ్ఞానిక ప్రదర్శన

**గుంటూరు విద్య, మార్చి7,ప్రభాతవార్త :** వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగిఉన్న సృజనాత్మకతను బయటకు తీయడానికి ఎంతగానో విద్యవైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయని ఏపి ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి మేకల రవీంద్రబాబు పేర్కొన్నారు.స్థానిక పాతగుంటూరులోని విఆర్ హైస్కూల్లో సైన్స్ ఎక్స్పో2023ను రవీంద్రబాబు తన స్వహస్తాలతో మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ వెలిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒకటి నుండి పదో తరగతి వరకు 120ఎగ్జిబిట్స్‌ను కార్పొరేట్ స్థాయికి ధీటుగా విద్యార్థులు ప్రదర్శించారన్నారు.విజ్ఞాన,సాంఘీక,రసాయన,భౌతిక,పర్యావరణ వృక్ష జంతుశాస్త్రానికి సంబంధించిన ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో ఆత్మీయ అతిధులుగా జిల్లా కోశాధికారి వంగా శ్రీనివాసరవు,జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన వెంకటరావు,తూర్పు డివిజన్ అధ్యక్షులు బి.మల్లికార్జునరావు విద్యార్థులు,తల్లిదండ్రులు,స్థానిక ప్రజలు హాజరై విద్యార్థులను ప్రశంసించారు.



# మంత్రిరోజాను మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్సార్‌టియు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 7,ప్రభాతవార్త :** వైఎస్ఆర్ ట్రేడ్ యూనియన్ జోనల్ ఇన్‌చార్జీ చిత్తూరు జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ ఇన్‌చార్జీ ఏటిగడ్డ వెంకటప్పారెడ్డి మంత్రి రోజా మహిళా దినోత్సవ సంబరాలకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీకి విచ్చేసిన సందర్భంగా యూనివర్సిటీ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులతో కలసి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ నాయకులు నూతక్కి వేంకటేశ్వర్లు,పప్పు శివప్రసాద్,కోదండపాణి,ప్రదీప్,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




# నేడు అవగాహన...లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్, మార్చి 7,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో మార్చి 8నఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.వేడుకలకు రచయిత్రి ఎవికే సుజాత,హిందూ కళాశాల విశ్రాంత వైస్ ప్రిన్సిపాల్ బి.జయ సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు.మహిళల మాట-పాట కార్య క్రమం,సీనియర్ మహిళా సభ్యులకు సత్కారం,మహిళలు-మానసిక సమస్యలపై ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ సురేష్‌కుమార్ ఆరోగ్యప్రసంగం ఏరాప్టు చేయబడ్డాయి.మహిళలను గౌరవించేందుకు ఏర్పాటు చేయబడ్డ ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# వైసీపీ విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జిగా విఠల్

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 7,ప్రభాతవార్త :**
విద్యార్థినేత విఠల్ కు కీలకపదవి దక్కింది.ఎప్పుడూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే విఠల్‌కు పదవి రావడంతో విద్యార్థులు పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.వైసీపీ కృష్ణా,ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల విద్యార్థి విభాగం జోనల్ ఇన్‌చార్జ్‌గా బి.విఠల్ నియమితులైయ్యారు.ఈ మేరకు మంగళవారం వైసీపీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.పార్టీ ఆవిర్భావం నుంచి సిఎం జగన్మోహనరెడ్డి పై అభిమానంతో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి స్ఫూర్తితో,రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు పానుగంటి చైతన్య అడుగుల్లో అడుగు వేస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి విఠల్. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో విఠల్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డా ప్రతి కార్యకర్తకు పార్టీ అధిష్టానం సముచిత పదవులతో గౌరవిస్తుందని అందుకు తన నియామకమే నిదర్శనం అని చెప్పారు.తన నియామకానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి విఠల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఉన్నతంగా ఎదగాలి

**తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త :** ఆధునిక సమాజంలో అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఉన్నతంగా ఎదగడం ద్వారానే మహిళా సాధికారతకు అవకాశాలు మెండుగా లభిస్తాయని తెనాలి జడ్‌పిటిసి సభ్యులు పిల్లి ఉమాప్రణతి అన్నారు. మండలంలోని కొలకలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పినపాటి అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యురాలు ఉమాప్రణతి ముఖ్య అతిధిగా పాల్గొని పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయునిలకు, విద్యార్థినీలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ప్రతి విద్యార్థిని జీవితంలో ఉన్నతమైన స్థానానికి ఎదిగేందుకు విద్య ఎంతో అవసరమని, తద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించడం సులభతరమవుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుని శానంపూడి శోభాదేవికి 2023సంవత్సరానికి గాను మహిళా సాధికారిత అవార్డును ప్రధానం చేశారు. అవార్డు గ్రహీత హెచ్‌ఎం శోభాదేవి మాట్లాడుతూ బాల్యం నుంచి ఆడ పిల్లలు చదువులో రాణించాల్సిన అవసరాన్ని నేటి సమాజ స్థితిగతులకు అనుగుణంగా ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొనే దిశగా బాలికలు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను దుశ్శాలువాలతో సత్కరించారు. రూరల్ డవలప్‌మెంట్ ట్రస్టు వారు పాఠశాలకు రూ.40వేలు విలువ చేసే ఆటవస్తువులను అందజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌డిడి ప్రతినిదులు రామాంజనేయులు, సౌజన్య, కల్చరల్ సెక్రటరీ మత్తే అన్నారావు, పి.నాగయ్య, డేవిడ్ సన్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# క్షయవ్యాధి పట్ల నేటి యువత అవగాహన కలిగి ఉండాలి

**తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త :** మారుతున్న కాలమాను పరిస్థితులకు అనుగుణంగా నేటి యువతీ యువకులు, విద్యార్థినులు క్షయవ్యాధి లక్షణాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెనాలి టిబి యూనియన్ సూపర్‌వైజర్ టి.రవికుమార్ అన్నారు. మండలంలోని అంగలకుదురు గ్రామ బిసి హాస్టల్ విద్యార్థినులకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అంటు వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని సిడబ్ల్యూఎం సొసైటీ వారు మంగళవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న రవికుమార్ మాట్లాడుతూ క్షయవ్యాధి అంటు వ్యాధి అని గాలి ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని వ్యాధి లక్షణాల పట్ల అవగాహన తెలుసుకోవాలన్నారు. సిడబ్ల్యూఎన్ సొసైటీ డైరెక్టర్ పీఠర్‌థామస్ మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు తమ సొసైటీ ద్వారాఅవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసే అవకాశం లభించడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. మేటి విద్యార్థినులే భావితరపు ఉన్నత మహిళలని, బాల్యం నుంచి పౌష్టికాహారం తీసుకుంటూ రోగ నిరోధక శక్తిని పెంచుకుని తాము ఎంచుకున్న రంగంలో ఉన్నతంగా ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం లక్ష్మి, సరోజని, హెల్త్ అసిస్టెంట్లు శ్రీను, ఆశా కార్యకర్తలు సుబ్బరాజు, శిరీష పాల్గొన్నారు.




# ప్రముఖ కళాకారుడు సాంబయ్యకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా స్థానిక పెమ్మసాని ధియేటర్‌లో మంగళవారం రామదాసు చిత్రాన్ని ప్రదర్శించారు. ఒకనాటి మేటి చిత్రం కావడంతో ప్రేక్షకులు విశేషంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారుడు భజన సంఘం కళాకారుడు దానబోయిన సాంబయ్యను ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. కాళహస్తి రఘు, కాజా శ్రీనివాసరావు, దేవరి తాండవ కృష్ణ, దూపుగుంట్ల చంద్రశేఖర్, ఆళ్ళ నాగు, గాండ్ల రాములు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జగన్, గుమ్మడి ప్రసాద్, దేవిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం ఉచిత చిత్రంగా మిస్సమ్మ చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# కొల్లిపర శ్రీనివాస్ మృతి పార్టీకి తీరనిలోటు

### మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త :** తెలుగుదేశం పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో మెరుగైన సేవలు అందిస్తున్న పట్టణానికి చెందిన 19వ వార్డు పార్టీ సమన్వయ కర్త కొల్లిపర శ్రీనివాసరావు గుండెపోటుతో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. పట్టణంలోని వస్త్ర వ్యాపార రంగం ద్వారా తనదైన గుర్తింపును పొందిన శ్రీనివాసరావు అకాల మృతి పట్ల మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శ్రీనివాసరావు భౌతికాయాన్ని సందర్శించి పుష్పగుచ్ఛాలంచి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ శ్రీనివాసరావు క్రమశిక్షణ గల క్రియాశీలక నాయకుడుగా పార్టీకి అందించిన సేవలు మరువలేనివని నివాళి అర్పించారు. పలువురు తెలుగుదేశం నాయకులు శ్రీనివాసరావు మరణం పట్ల తమ ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.



# ఘనంగా శ్రీతిరపతమ్మ గోపయ్య స్వామి వారి తిరుణాళ్ళు

**కొల్లిపర,మార్చి 7 ప్రభాతవార్త:** మండలంలో శ్రీతిరపతమ్మ గోపయ్య స్వామి వారి తిరుణాళ్ళ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.మహిళా భక్తులు పొంగళ్ళు చేసుకుని స్వామి వార్లకు నైవేద్యంగా తీసుకెళ్ళారు.పసుపు,కుంకుమ,గాజులు అమ్మవార్లకు సమర్పించారు. మొక్కుబడులు తీర్చుకున్నారు.చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీతిరపతమ్మ గోపయ్య స్వామి వారి దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అసౌక్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.ఎస్‌ఐ రవీంద్రరెడ్డి ఆద్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.అదే విధంగా మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీతిరపతమ్మ గోపయ్య స్వామి వారి తిరుణాళ్ళు ఘనంగా జరిగాయి.ఆలయాలు విద్యుత్ కాంతులతో దగదగ మెరిసాయి.



# తెలుగు సాహిత్యం వెలుగుతున్నంత కాలం అబ్రహం బ్రతికే ఉంటాడు

### నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ పొన్నెకంటి రత్నాకర్

**తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త :** తెలుగు సాహిత్యం జన హృదయాల్లో బ్రతికున్నంత కాలం నూతక్కి అబ్రహం ఒక సాహితీ వేత్తగా బ్రతికే ఉంటాడని నాగార్జున యూనివర్శిటీ ప్రొఫెసర్ కన్నెగంటి రత్నాకర్ అన్నారు. మండలంలోని కొలకలూరులో పంచాయితీ కార్యాలయంలో మంగళవారం నూతక్కి అబ్రహం 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ రత్నాకర్ మాట్లాడుతూ జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత కవి కోకిల, కవికులభూషణ, మధురకవిగా కీర్తి ప్రతిష్టలు పెంచుకున్న నూతక్కి అబ్రహం సాహిత్య రంగానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. గ్రామ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రంజిత్‌కుమార్‌లు అబ్రహం చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. గుర్రం జాషువా ప్రధమ శిష్యునిగా 40కుపైగా రచనలు చేశారని తెలుగుజాతి, తెలుగుబాష ఉన్నంత వరకు తెలుగు కవులు బ్రతికే ఉంటారని వక్తలు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. నేటి ఆధునిక యుగంలో గూగుల్‌లో సోధిస్తే తెలుగు కవుల్లో ఒకరైన అబ్రహం పేరు వస్తుందన్నారు. గ్రామంలో ఎంతో మంది కళాకారులు, కవులు ఉన్నారని, వారిలో ముంద వరుసలో అబ్రహం ఉంటారని ఆయన వ్రాసిన కావ్యాల్లో మరువలేనిది, మత్కుణమని, ప్రీతి అన్నారు. గ్రామంలోని సాహితీ వేత్తలు, కళాకారుల పరంపరలో గ్రామ ఖ్యాతి విశ్వవ్యాప్తమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతక్కి ఆచారి, సచివాలయ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా దుర్గమ్మ తిరునాళ్ళు

**తెనాలి, మార్చి 7, ప్రభాత వార్త :** స్థానిక బాలాజీరావుపేటలోని అయ్యప్పపురం ప్రధాన అయ్యప్ప దేవాలయంలో పాల్గుణ పౌర్ణమి సందర్భాన్ని పురస్కరించుకుని అష్టభుజ దుర్గా అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం మంగళవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి బ్రహోత్సవ కళ్యాణ వేడుక ఒకవైపు, దుర్గమ్మ తిరునాళ్ళ ఉత్సవాలు మరోవైపు భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచాయి. ఆలయ మహిళా కమిటీ ఆధ్వర్యంలో దుర్గమ్మ తిరునాళ్ళలో భాగంగా పాలపొంగళ్ళ నివేదన, పసుపు గౌరీ పూజా విధులు, మహిళా భక్తులు స్వయంగా జరుపుకున్నారు. తిరునాళ్ళకు ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉదయం 10గంటల నుండి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వెంకటలక్ష్మి శిష్య బృందం కూచిపూడి, భరతనాట్య నృత్య ప్రదర్శనలు, జానపద నృత్య ప్రదర్శనలతో పాటుగా బి.ప్రవీణ్ బృందం ఆలపించిన శ్రీలక్ష్మి తిరుపమ్మ తల్లి బుర్రకథ, నటరాజ నృత్య కేంద్రం వారి కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు, విజయలక్ష్మి శ్రీనివాస నాట్య మండలి నిర్వాహకులు, ప్రముఖ హార్మోనిస్టు డి.సుబ్రమణ్యంల ఆధ్వర్యంలో ప్రదర్శించిన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర భక్తి పూర్వ నాటక ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఏర్పాటు చేశారు. కాగా తిరునాళ్ళకు వచ్చిన యావన్మది భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక ప్రధాన అర్చకులు గురుస్వామి దుర్భాహరిబాబు శాస్త్రి పర్యవేక్షణలో తిరునాళ్ళు వైభవంగా నిర్వహించారు. కఠెవరం గ్రామ సర్పంచ్ బండికళ్ళ ప్రసాద్, ఉప సర్పంచ్ మంచాల వెంకట సురేష్, కొండంరాజులు అన్నసమారాధన కార్యక్రమాన్ని, సాంస్కృతిక కార్యక్రమాలను ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రారంభించారు. ఆలయ ఉత్సవాల కమిటీ సభ్యులు కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించారు.





# గండాలయస్వామి సన్నిధిలో అన్నదాన మండపం ప్రారంభం

**మంగళగిరి, మార్చి 6,ప్రభాతవార్త :** మంగళగిరి కొండపై ఉన్న గండాలయ స్వామి సన్నిధిలో దాతల సహకారంతో నిర్మించిన అన్నదాన మండపం ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు చేతుల మీదుగా ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవిలు ప్రారంభించారు.అనంతరం గండాలయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఈవో రామకోటిరెడ్డి,పట్టణ వైసీపీ అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు,దేవతి భగవనారయణ,బేతపూడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆధునిక సౌకర్యాలతో ఆల్ఫా సర్వీస్ సెంటర్


**గుంటూరు విద్య, మార్చి 6,ప్రభాతవార్త :**
నగరంలోని తమ సర్వీస్ సెంటర్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది.కెమెరా బాడీ,లెన్స్‌లకు అత్యుత్తమ కష్టమర్ సర్వీస్‌ను అందించడమే ఆల్ఫాకెమెరా బాడీ రిపేర్ సెంటర్ లక్ష్యమని నేషనల్ హెడ్ విశాల్ మాథూ తెలిపారు.కస్టమర్లకు అత్యుత్తమ సేవలు అందించేందుకు నిరంతరం కృషిచేస్తున్నామని,అందులో భాగంగానే నెట్‌వర్క్‌ను విస్తరిస్తున్నామని సోనీ ఇండియా కష్టమర్ సర్వీస్ నేషనల్ హెడ్ విశాల్ మాథూర్ తెలిపారు.

# ఏకో సిస్టం వృద్ధికి తగిన ప్రాధాన్యం

**గుంటూరు విద్య, మార్చి 7,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో డీప్ టెక్ స్టార్టప్‌లకు తగిన ప్రోత్సాహకాన్ని అందించేందుకు ప్రముఖ ఒప్పో ఇండియా ఎంటర్‌ప్యూనర్‌షిప్ ఎకోసిస్టమ్ వృద్ధిని ప్రోత్సహించేందుకు రాష్ట్ర నోడల్ ఏజేన్సీగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుందని సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్‌కుమార్ తెలిపారు.గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమలు,మౌలిక సదుపాయాలు,పెట్టుబడి, వాణిజ్యం,సమాచార సాంకేతికత,చేనేత,టెక్స్‌టైల్స్ శాఖమంత్రి గుడివాడ అమర్‌నాథ్ సమక్షంలో ఒప్పొ ఇండియా భారత్ ఆర్ అండ్ డి అధిపతి,ఉపాధ్యక్షుడు తస్లీమ్ ఆరీఫ్,ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అనిల్‌కుమార్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

# రాజన్న చలివేంద్రం ప్రారంభం

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 7,ప్రభాతవార్త :**
వేసవికాలం సమీపించిన నేపధ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటుచేయడం హర్షించదగ్గ విషయం అని కార్పొరేటర్ శ్రీవల్లి,వైసీపీ సీనియర్ నేత కోనురు సతీష్‌శర్మ అన్నారు. మంగళవారం లాడ్జిసెంటర్‌లో వైసీపీ నాయకులు మన్నేపల్లి హనుమంతరావు శర్మ ఆధ్వర్యంలో నూతన రాజన్న చలివేంద్రాన్ని శ్రీవల్లి,సతీష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీవల్లి,సతీష్‌శర్మ మాట్లాడుతూ గత 10సంవత్సరాలుగా తన సొంతఖర్చులతో మన్నేపల్లి హనుమంతరావు చలివేంద్రాలను ఏర్పాటు చేసి లక్షలాది మంది ప్రజల దాహార్తిని తీర్చుతున్నారని ప్రశంసించారు.మార్చిలోనే మూర్చపోయేలా ఎండలు మండుతున్నాయి.ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చలివేంద్రం నిర్వాహకులు మన్నేపల్లి మాట్లాడుతూ ప్రార్ధించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నమ్మి తన వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వినమ్రంగా చెప్పారు.కార్యక్రమంలో నేరుసు శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



# పనిసమయాల్లో భద్రతా పరికరాలు వినియోగించాలి

### డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్‌రెడ్డి



**మాచర్ల, మార్చి 7 ప్రభాతవార్త:** కర్మాగారంలో పని సమయాల్లో ఉద్యోగులు, కార్మికులు తప్పనిసరిగా భద్రతా పరికరాలను వినియోగించాలని డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కేసీసీ సిమెంట్ ఫ్యాక్టరీలో నిర్వహించిన జాతీయ భద్రతా వారోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. విధి నిర్వహణలో అజాగ్రత్తగా ఉండే ప్రమాదాలకు దారి తీస్తాయన్నారు. ప్రత ఒక్కరూ మన లక్ష్యం – శూన్య హాని అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఉన్నతాధికారులు సలహాలు, సూచనలు పాటించాలన్నారు. బెస్ట్ సేఫ్టీ అవార్డు అందుకున్న పాటిబండ్ల కాశయ్య ఇంటికి వెళ్లి అతన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ జీఎం బీవీపీఎస్ ప్రసాద్, వెంకటరమణ, శ్రీనివాసరావు, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రామిరెడ్డికి ఘనసన్మానం




**మాచర్ల, మార్చి 7 ప్రభాతవార్త:** పల్నాడు, ప్రకాశం, బాపట్ల జిల్లాల యూత్ విభాగం జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిని ఆ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం మంగళవారం పార్టీ నేతలు, కార్యకర్తల రాకతో కిక్కిరిసిపోయింది. పట్టణం, మండలం, నియోజకవర్గ పరిధి నుంచి వైసీపీ నేతలు, కార్యకర్తలు వందలాదిగా తరలివచ్చి వెంకట్రామిరెడ్డిని సన్మానించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ముందుగా విశాఖపట్నం కేంద్రంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతాన్ని పురస్కరించుకొని వైసీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఈ సమ్మిట్ వలన అనేక పరిశ్రమలు వస్తాయని, 6 లక్షల మంది దాకా ఉద్యోగాలు దొరుకుతాయన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, బూడిద శ్రీను, తాడి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేణుగోపాలస్వామి కళ్యాణం



**దుర్గి, మార్చి7, ప్రభాతవార్త :** దుర్గి వేణుగోపాలస్వామి కళ్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. పలువురు పుణ్య దంపతులు పీటలమీద కూర్చొని వేద పండితుల మంత్రోచ్ఛరణలతో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈవో గుర్రం శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ కటకం కోటయ్య ఆధ్వర్యంలో జరిగిన కళ్యాణ మహోత్సవంలో వేదపండితులు వడ్లమాను వేణుగోపాలచార్యులు, డాల్‌మిల్లు అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి వెంకటప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్ వద్ద ఫిల్టర్ హౌస్‌ను పరిశీలించిన ఇన్‌ఛార్జి కమిషనర్



**నరసరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త :** పురపాలక సంఘం ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు మంగళవారం శాంతినగర్ వద్ద ఉన్న ఫిల్టర్‌హౌస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో పట్టణ ప్రజలకు ఇటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మంచినీటిని సరఫరా చేస్తామన్నారు. ఇప్పటికే వేసవి కాలానికి సంబంధించి పూర్తి చర్యలు ముందస్తుగా తీసుకోవడం జరిగిందన్నారు. రెండు చెరువులను పూర్తి స్థాయిలో నింపామన్నారు. శాంతినగర్ వాటర్ ప్లాంట్‌లో ఫిల్టర్ బెడ్స్ పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపట్టామన్నారు. పట్టణంలో నీటి ఎద్దడి ఉండబోదని జాగ్రత్తగా మంచినీటిని ఉపయోగించుకోవాలన్నారు.

# మూడు జిల్లాల ఎస్టీ సెల్ ఇన్‌ఛార్జిగా వెంకటేశ్వరరావు



**నరసరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బాపట్ల, పల్నాడు, ప్రకాశం మూడు జిల్లాల జోనల్ ఇన్‌ఛార్జిగా పట్టణానికి చెందిన పాలపర్తి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయనను కలిసి పాలపర్తి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు. అనంతరం కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానాన్ని కల్పిస్తారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో గౌరవం ఉంటుందన్నారు. పాలపర్తి వెంకటేశ్వరరావు మూడు జిల్లాలకు ఇన్‌ఛార్జిగా నియమితులవ్వడం సంతోషమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**నరసరావుపేట టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :** రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ట్రస్ట్ నిర్వాహకులు పూనూరి కృష్ణకుమారి అధ్యక్షతన



నిర్వహించారు. కార్యక్రమంలో విజయవాడ దుర్గా మల్లేశ్వరి ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు నిడమనూరి కళ్యాణి – సురేంద్ర, హెచ్‌ఎం ఎం.కుమారి, షేక్.కమురూన్, ఆర్.కె.దుర్గపద్మజా, శ్రావణి, సకిరా, ప్రశాంతి, నూర్జహాన్, మహాలక్ష్మి, భవనం లక్ష్మి, సౌజన్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు. కృష్ణకుమారి ఆధ్వర్యంలో వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. సమాజంలోని అన్ని రంగాలలో మహిళలు ఎదిగినప్పుడే ఆయా కుటుంబాలు, సమాజం బాగుంటుందని కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ప్రముఖులు తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

# మహిళా విద్యతోనే సమాజ అభివృద్ధి

**నరసరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబంలో మహిళలు విద్యావంతులైనప్పుడే ఆ కుటుంబాలు, సమాజం తద్వారా దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పాల్గొని మాట్లాడారు. వ ం ఎ ి ా ళ ా దినోత్సవాన్ని పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న సి.ఐ. సుభాషిణితో పాటు డాక్టర్ వసంతరాయ, పొదుపు సంఘాలలోని మహిళలకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ చదువుకోవాలన్నారు. ఆడపిల్ల చదువు ఇంటితో పాటు సమాజానికి వెలుగును పంచుతుందన్నారు. అదే విధంగా తల్లిదండ్రులు పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలన్నారు. చిన్నచిన్న కలహాలతో ఘర్షణ పడితే ఆ ప్రభావం పిల్లలపై పడుతుందన్నారు. డబ్బులు లేకపోయినా మంచి ప్రవర్తన పిల్లలకు నేర్పితే ఉన్నత స్థాయికి వారు వెళ్తారన్నారు. తల్లిదండ్రులు మాట్లాడే ప్రతి మాటను పిల్లలు ఆచరణలో తీసుకువస్తారని అందుకే చాలా జాగ్రత్తగా ఉండాలని, మంచి విలువలను, సత్ ప్రవర్తనను, పెద్దల పట్ల గౌరవాన్ని చిన్నారులకు నేర్పే బాధ్యత ముఖ్యంగా తల్లిపైనే ఉంటుందని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. పొదుపు సంఘాల అక్క చెల్లెలకు ఇప్పటికే రెండు విడతలలో రూ.14 వేల కోట్లను ముఖ్యమంత్రి జగన్ అందించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా ప్రముఖులను ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఎన్.కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# తెదేపా ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా ప్రజలు నమ్మరు

**నరసరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై, రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందని చేసే విష ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం 14వ వార్డు పరిధిలోని ప్రకాష్‌నగర్‌లో ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఇంటి స్థలాలు, పెన్షన్లు అందించే కార్యక్రమంలో అర్హులైన వారు ఎవరైనా ఉంటే తప్పకుండా వారికి సెకండ్ ఫేజ్‌లో వాటిని అందించే కార్యక్రమం చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా పల్నాడు జిల్లాలో తెలుగుదేశం నాయకులు ప్రతి రోజు విషం చిమ్మడమే ఎజెండాగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ప్రజలు తిరిగి వారికి బుద్ధి చెప్తారన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుండే సమాజంలోని అన్ని సామాజిక వర్గాలకు మేలు చేసేందుకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. తాము ఏమి చేస్తామో చెప్పుకోలేని తెలుగుదేశం దాడులు జరుగుతున్నట్లు ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అదే విధంగా వారు అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఏం చేశారో, రాష్ట్రానికి ఎంత అభివృద్ధిని అందించారో చెప్పేందుకు వారి వద్ద ఎటువంటి విషయాలు లేవన్నారు. ఈ కారణంగానే పదేపదే పోలీసులపై, అధికారపార్టీ నాయకుల వ్యక్తిగత అంశాలపైనా, కుటుంబాల పైనా మానసికంగా ఇబ్బంది పెట్టేందుకు విమర్శలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, పార్టీ నాయకులు మద్దిరెడ్డి నరసింహారెడ్డి, మాగులూరి రమణారెడ్డి, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.



# ఈశ్వర్ కళాశాలలో పి.వి.సింధూకు సత్కారం

**నరసరావుపేట, మార్చి 7 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పి.వి.సింధూకు సత్కారం నిర్వహించారు. కళాశాలలో జరిగిన క్రికెట్ పోటీలలో విజేతలకు బహుమతులను పి.వి.సింధూ అందించారు. ఈ సందర్భంగా సింధూ మాట్లాడుతూ టోర్నమెంట్‌లలో విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాస్ఫూర్తితో ముందుకు వెళ్ళాలన్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరి జీవితంలో ఆటలు కూడా ఒక భాగం కావాలన్నారు. శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పి.వి.సింధూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కార్యదర్శి కరీమ్, డైరెక్టర్ షరీఫ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం సిద్ధాంతాల కోసం బాలకోటిరెడ్డి పని చేస్తారు

**నరసరావుపేట టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :** తెలుగుదేశం సిద్ధాంతాల కోసం బాలకోటిరెడ్డి పని చేశారని ఆయనను కోల్పోవడం పార్టీకి, వ్యక్తిగతంగా తనకు ఎంతో లోటని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని అలవాల గ్రామంలో బాలకోటిరెడ్డి శతదిన కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు పాల్గొని బాలకోటిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నిత్యం ప్రజల్లో ఉండి ప్రజలకు దగ్గరగా ఉండేవారని తెలిపారు. ఆయన బ్రతికిఉంటే తమకు అడ్డం వస్తున్నారనే కారణంతోనే ఆయనను హత మార్చడం జరిగిందని విమర్శించారు. మొదటిసారి హత్యా ప్రయత్నం చేసిన సమయంలో పోలీసులు పట్టించుకోని సరైన జాగ్రత్త చర్యలు తీసుకొని ఉంటే ఆయన ప్రాణాలు ఉండేవన్నారు. ఈ హత్యకు ముమ్మాటికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే తాము విజయం సాధించవచ్చనే ఆలోచనతో వైకాపా నాయకులు ఉన్నారని విమర్శించారు. దాడులు చేసే ఏ ఒక్కరిని వదలబోమన్నారు. 2024 ఎన్నికల్లో విజయం సాధించేది తెలుగుదేశంపార్టీయేనని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కుమ్మెత కోటిరెడ్డి, పులిమి రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండు కార్లు ఢీ..ఒకరికి స్వల్ప గాయాలు

**సత్తెనపల్లి, మార్చి 7 ప్రభాతవార్త :**

రెండు కార్లు ఢీకొని ఒకరికి స్వల్ప గాయాలైన సంఘటన పట్టణంలోని హోలీ ఫ్యామిలీ స్కూల్ దగ్గర మంగళవారం చోటు చేసుకుంది. నిరంతరం ప్రధాన రహదారిలో విపరీతమైన రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో ఉదయం వేళ, సాయంత్రం వేళలో స్కూల్ కి వచ్చే వారు, వెళ్ళే వారు ఎంతో మంది రాకపోకలు సాగిస్తుంటారు.

అక్కడ పట్టణ పోలీస్ వారు కానీ, నేషనల్ హైవే అథారిటీ వారు కాని స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయలేదు. రహదారికి సంబంధించిన సూచికలు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు, స్కూల్ కి వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. అధికారులు స్పందించి భవిష్యత్తులో ఏ ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా మేల్కోనేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# దేవస్థానం కళ్యాణ మండపం నిర్మాణంకు మాజీ ఎమ్మెల్యే జీ.వీ భారీ విరాళం



**వినుకొండ, మార్చి7, ప్రభాతవార్త:** నూజెండ్ల మండలం మదమంచిపాటి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానం కళ్యాణ మండపం నిం ్మాణానికి జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు రూ. 10,50,116 విరాళం ప్రకటించి ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కిరెడ్డి సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులకు నగదు అందజేశారు. దేవస్థానం సేవా సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న ఇటువంటి ప్రజా ఉపయోగకర కార్యక్రమానికి తన వంతు ఆర్థిక సాయం చేయడం ఆనందంగా ఉందని జీ.వీ అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మాదినేని ఆంజనేయులు, మక్కెన కొండలు, కాకాని వీరాంజనేయులు, కుంటా కోటిరెడ్డి, కాకాని బాబు, బత్తుల గోవిందరాజులు, మోటమర్రి నరసింహారావు పాల్గొన్నారు.

# కోర్టు ఆవరణలో మహిళా దినోత్సవ వేడుకలు



**వినుకొండ, మార్చి7, ప్రభాతవార్త:** స్థానిక కోర్టు ఆవరణ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి ఏ. తౌషిద్‌హుస్సేన్, కోర్టు సిబ ్బంది ఆధ్వర్యంలో మహిళలు కేక్ కట్ చేశారు. మహిళా సిబ ్బందిని న్యాయమూర్తి చేతుల మీదగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ నేటి ఆధునిక మహిళ భావితరాలకు ఆదర్శనీయమన్నారు. మహిళలను పురుషునితో సమానంగా గౌరవించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆర్. సామ్రాజ్యం, అంజనీదేవి, లక్ష్మి, శివకుమారి , నాగపద్మ, చెన్నకేశవరెడ్డి, పి.వి రమణారెడ్డి, గౌస్‌మొహిద్దీన్‌ఖాన్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**వినుకొండ, మార్చి7, ప్రభాతవార్త:** వైకాపా అరాచక పాలన అంతమొందించేందుకు ప్రతి తెదేపా కార్యకర్త ఒక సైనికుడిలా పని చే యాలని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జీ.వీ మాట్లాడుతూ క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ కన్వీనర్లు సమర్థవంతంగా పని చేస్తూ ఓటర్ వెరిఫికేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. తెదేపాకు ప్రజల నుంచి వస్తున ్న ఆదరణ చూసి ఓర్వలేక వైకాపా ద ్వంద్వ వైఖరితో అధికారం అడ్డుపెట్టుకొని ఓట్లు తొలగించే దుర్మార్గానికి పాల్పడుతుందని ప్రతి కార్యకర్త ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించి ఓట్ల తొలగింపును అడ్డుకోవాలన్నారు. గ్రామాల్లో వైకాపా నాయకులు చేస్తున్న దౌర్జన్యాలు, దుర్మార్గాలను అడ్డుకొని ప్రజలకు అండగా నిలవాలన్నారు. వైకాపా అక్రమ కేసులకు బెదరకుండా ప్రజా సమస్యలపై పోరాడాలని అన్నారు. కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు సముచితస్థానం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, గన్నమనేని వెంకయ్య, ముంద్రు సుబ్బారావు, రాపర్ల జగ్గారావు, అంజిరెడ్డి, వీరాంజనేయరెడ్డి, మీసాల మురళీకృష్ణయాదవ్, గడిపూడి విశ్వనాథం, పి.వి సురేష్‌బాబు, గుంటూరు సాంబశివరావు, మక్కెన ఏడుకొండలు, రాంబ్రహ్మం, పెసల వెంకటనారాయణ, సౌదాగర్‌జానీ, కార్యకర్తలు, పాల్గొన్నారు.


# పార్టీలో కష్టపడిన వారికి అరుదైన పదవులు

### యూత్ విభాగం జోనల్ ఇన్‌చార్జి వెంకట్రామిరెడ్డి ఎన్నికపట్ల హర్షం

**కారంపూడి, మార్చి 7 ప్రభాతవార్త:** పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి అరుదైన పదవులు తగ్గుతాయని మండల వైసీపీ నేతలు అన్నారు. మంగళవారం కారంపూడిలోని గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల నియోజకవర్గంను అభివృద్ధి చేస్తుంటే వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి కార్యకర్తల సంక్షేమానికి కృసి చేస్తూ పార్టీ బలోపేతానికి పాటుపడుతున్నారని, అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యూత్ విభాగం జోనల్ ఇన్‌చార్జిగా నియమించారన్నారు. వెంకట్రామిరెడ్డి మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పల్నాడు ప్రాంతానికి అరుదైన గౌరవం అందిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ షేక్ షఫి, సీనియర్ నాయకులు షేక్ అక్బర్ జానీబాషా, సర్పంచ్ రమావత్ ప్రమీలాబాయి తేజానాయక్, యూత్ మండల కన్వీనర్ చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, కొమ్ము చంద్రశేఖర్, సూరె అంకారావు, ఆశం విజయభాస్కరరెడ్డి, అంతరగడ్డ ఏసోబు, చల్లా ప్రసాద్, వేముల పద్మ లింగయ్య, మర్రి శేషయ్య, కోరే సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బట్టీల పొగతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

### ఆర్అండ్‌బి స్థలంలోనే ఇటుక బట్టీలు



**కారంపూడి, మార్చి 7 ప్రభాతవార్త:** ఇటుక బట్టీల నుంచి వచ్చే పొగతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండల కేంద్రమై కారంపూడిలోని నరసరావుపేట రహదారిలో ఇటుక బట్టీల పొగ రాత్రుల సమయంలో మంచు కమ్మినట్టుగా ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణానికి దూరంగా, నివాసాలకు దూరంగా బట్టీలు ఉండాలని అధికారులు ఆదేశించినా సమీపంలోనే ఉండడం అధికారుల పర్యవేక్షణ కూడా కరువైనట్లు అగుపిస్తోంది. బట్టీలకు బొగ్గు వినియోగించడం వలన దాని నుంచి వచ్చే పొగ శ్వాసకోశ వ్యాధులకు కారణమవు తుందని వైద్యులు చెబుతున్నారు. రోడ్డు పక్కనే ఉన్న బట్టీల నుంచి వచ్చే పొగ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోంది. పొగను నివారించడంలో కాలుష్య నివారణ అధికారులు ఏనాడూ ఇటువైపు రాకపోవడం వలన బట్టీల వ్యాపారులు యథేచ్ఛగా తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఆర్అండ్‌బి రోడ్డు పక్కనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేసినా ఆ శాఖాధికారుల పర్యవేక్షణ కరువైనట్లు కనపడుతోంది. అదికారులు స్పందించి ఇటుక బట్టీల నుంచి వచ్చే పొగను నిర్మూలించి ఆరోగ్యాన్ని కాపాడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం



**గురజాల, మార్చి 7 ప్రభాతవార్త:** గురజాల పట్టణంలోని ఆనిగ్రేస్ వృద్ధాశ్రమంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని న్యాయవాది కలివెల ప్రభుదాసు ఆధ్వర్యాన ఘనంగా నిర్వహించారు. న్యాయవాదులు మహిళల చట్టాలపై వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణణించాలన్నారు. అలాగే వారి హక్కుల సాధన కోసం పోరాడాలన్నారు. అనంతరం వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యకమ్రంలో న్యాయవాదులు జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

**వెల్దుర్తి, మార్చి 7 ప్రభాతవార్త:** వేసవి కాలం దృష్ట్యా గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రసాద్ సూచించారు. మండల కేంద్రమైన వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలకు వాటర్ ఎయిడ్ ఇండియా ఆధ్వర్యాన ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నీటిని పరీక్షించుకోవాలన్నారు. వాటర్ ఎయిడ్ ఇండియా జిల్లా సమన్వయకర్త చంద్రశేఖర్ మాట్లాడుతూ భూగర్భ జలాలు పెంపొందించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మాడబోయిన గురుప్రసాద్, రాజశ్రీ, లక్ష్మణరావు, రవివర్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# సల్మాన్ మూవీలో మెగా పవర్‌స్టార్



టాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్ హీరోగా, పూజాహెగ్డే హీరోయిన్‌గా 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' అనే సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. తెలుగులో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా నటించిన కాటమ రాయుడు సినిమాకు ఇది హిందీ రీమేక్ అనే టాక్ విన్పిస్తోంది.. ఇపుడు అదేసినిమాను హిందీలో సల్మాన్‌ఖాన్ ఫిలింస్‌బ్యానర్‌పై సల్మాన్ స్వయంగా నిర్మిస్తూ హీరోగానటిస్తున్నారు. ఫర్హాద్ సమీ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాలో వెంకటేష్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఏప్రిల్4న విడుదల కానున్న ఈచిత్రానికి సంబంధించి ఒక వార్త తెరపైకొచ్చింది.. ఈసినిమాలో రామ్‌చరణ్ కన్పించనున్నారు. ఇదిలా ఉండగా, సల్మాన్‌ఖాన్ కూడ మెగాస్టార్ చిరంజీవి 'గాడ్‌ఫాదర్' చిత్రంలో ఆయన ముఖ్యఅనుచరుడి పాత్రలో కన్పించారు. గాడ్‌ఫాదర్ సినిమా సూపర్‌హిట్ అయిన సమయంలో రామ్‌చరణ్ కూడ తన రుణం తీర్చుకుంటానంటూ అప్పట్లో సల్మాన్‌కు మాటిచ్చారు. ఈ తరుణంలోనే సల్మాన్ సినిమాలో రామ్‌చరణ్ ఒకస్పెషల్ సాంగ్‌లో కన్పించబోతున్నట్టు సమాచారం..

# సందడిచేసిన రానా నాయుడు యూనిట్

బాబాయ్ అబ్బాయ్ వెంకటేష్ రానా తండ్రీకొడుకులుగా తొలిసారి కలిసి నటిస్తున్న క్రేజీ ప్రాజెక్టు 'రానా నాయుడు' ఇందులో వెంకటేష్ నాగ నాయుడు, రానా రానా నాయుడు పాత్రల్లో నటిస్తున్నారు. సుందర్ ఆరోన్ లోకోమోటివ్ గ్లోబల్ నిర్మించగా, కరణ్ అన్షుమాన్ , సువర్ణ్ ఎస్.వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. ఇప్పటికే ఈప్రాజెక్టుపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. మార్చి 10న రానా నాయుడు నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో యూనిట్




మీడియాతో మాట్లాడింది.. వెంకటేష్ మాట్లాడుతూ, ట్రైలర్‌కు అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ఇప్పటి వరకు మమ్మల్ని ఆదరించిన మా అభిమానులకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని అన్నారు.. రానా నాయుడు నాకు కొత్త ప్రపంచం అన్నారు. ఇది నా మొదటి లాంగ్ ఫార్మాట్ ప్రాజెక్టు అన్నారు. చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు.. ఎంతో ప్రతిభగల రానాతో స్క్రీన్ పంచుకోవటం హైలెట్ అన్నారు. మేం ఈసిరీస్‌లో ఇలా కలిసిపనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో రానా దగ్గుబాటి మాట్లాడారు. ఈ సిరీస్ హిందీ, తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో మార్చి 10 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి రానుందని తెలిపారు.



న్యూఈవెంట్ లుక్ : డబ్ల్యుపిఎల్ ప్రారంభ వేడుకలో కృతికర్బంద, కియారా అద్వానీ

# రియల్ ఫైటర్

కెమెరా ముందు నేను ఎపుడూ లోప్లీగా ఫీలవలేదు.. సెట్స్‌పైకి రావటం గొప్ప ఉత్సాహాన్నిస్తుంది.. నేను ఇంతకు మునుపుకంటే బలంగా, మరింత శక్తివంతంగా ఉన్నాను...'



హీరోయిన్ హంసానందిని ..మహిళా దినోత్సవం సందర్భంగా బ్రెస్ట్‌క్యాన్సర్‌తో తనుచేసిన స్ఫూర్తిదాయకమైన పోరాటాన్ని ప్రయాణాన్ని పంచుకున్నారు.. లాక్‌డౌన్ తర్వాత తన సినిమా షూటింగ్‌ను తిరిగి ప్రారంభించిన సమయంలో 2020 జూలైలో తనకు గ్రేడ్3 కార్సినోమా ఉన్నట్టు నిర్ధారణ అయ్యిందని చెప్పారు.. ఆమె తల్లి కూడ 18 ఏళ్లక్రితం రొమ్ము క్యాన్సర్‌తో పోరాడారు.అయితే దురదృష్టవశాత్తూ ఓడిపోయారు. రోగనిర్ధారణ తర్వాత భయం, గందరగోళం, ఆందోళన ఆవహిం చాయని గతాన్ని గుర్తుచేసుకున్నారు. వరుస స్కాన్లు, పరీక్షల తర్వాత ఆమె ధైర్యంగా శస్త్రచికిత్స చేయించుకుని ట్యూమర్ ను తొలగించారు. క్యాన్సర్ వ్యాప్తిని అరికట్టటానికి అవసరమైన 16 సైకిల్స్ కిమోథెరపీని కూడ ధైర్యంగా ఎదుర్కొన్నారు..కష్టకాలం ముగిసిందని భావిస్తున్న సమయంలో ఆమెకు బిఆర్‌సిఎ1 (వంశపారంపర్య రొమ్ము క్యాన్సర్) పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది.. దీని అర్థం ఆమెజీవిత కాలంలో మరో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం దాదాపు 70శాతం ఉందని తెలిసింది.. ఈ రిస్క్‌ను ఎదుర్కోవటానికి ఏకైక మార్గమైన ఇంటెన్సివ్ ఇన్వాసివ్ ప్రొఫిలాక్టిక్ సర్జరీని ఆమె గత ఏడాది చేయించుకున్నారు. కఠినమైన చికిత్సలు, సవాలుతోకూడిన రోగనిర్ధారణ ఉన్నప్పటికీ వ్యాధి తనజీవితాన్ని నిర్దేశించకూడదని, చిరునవ్వుతో పోరాడుతూ, తిరిగి తెరపైకి రావాలని, ఇతరులకు అవగాహన కల్పించటానికి స్ఫూర్తిని నింపేలా తన కథను చెప్పాలని హంసానందిని తనకు తానుగా వాగ్దానం చేసుకున్నారు. ఆమె రోగనిర్ధారణ చేసి ఏడాదిన్నర అయ్యింది. ఆమె తనవాగ్దానాలకు కట్టుబడి ఉన్నారు. ముందస్తు రోగనిర్ధారణ, సమర్థులైన వైద్యులు సహాయక నెట్‌వర్క్ , ఆమె కుటుంబం సానుకూల మనస్తత్వం వలన తిరిగి ఆరోగ్యకరమైన స్థితికి వచ్చానని చెప్పారామె.. గత ఏడాది నవంబర్‌లో సినిమా షూటింగ్ కోసంమళ్లీ సెట్‌లోకి అడుగుపెట్టారు.. ఆమె చేతిలో చాలాప్రాజెక్టులు ఉన్నాయి.. త్వరలో బిగ్‌స్క్రీన్ పైకి రావాలని ఎదురుచూ స్తున్నారామె. ట్రీట్మెంట్ తర్వాత సెట్స్‌లో తన అనుభవం గురించి అడిగినపుడు ఆమె ఇలా అన్నారు. కెమెరా ముందు నేను ఎపుడూ లైఫ్లీగా ఫీలవలేదు.. సెట్స్‌పైకి రావటం గొప్ప ఉత్సాహాన్నిస్తుంది.. నేను ఇంతకు మునుపుకంటే బలంగా, మరింత శక్తివంతంగా ఉన్నాను...' అని అన్నారామె. కాగా ఈ భయంకర వ్యాధికి వ్యతిరేకంగా హంసాచేసిన సాహసోపేతమైన పోరాటం ఆమెకు అభిమానులు, సహచరులు , సెట్‌లో వారియర్, ఫైటర్ అనే మారుపేర్లను సంపాదించిపెట్టాయి.. సెల్ఫ్ చెకప్‌లు, రెగ్యులర్ మమోగ్రఫీ, జన్యు పరీక్షల ద్వారా ముందస్తున రోగనిర్ధారణ గురించి ఇతరులకు అవగాహన కల్పించటానికి తనను తాను అంకితం చేసుకోవాలని హంసానందిని నిర్ణయించుకున్నారు..

నేను జీవించి ఉన్నందుకు విశ్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నా కీమోథెరపీ సమయంలో నేను ప్రతి క్షణాన్ని నా చివరిదాకా జీవిస్తానని, మెరుగైన స్థితి కోసం ప్రయత్నిస్తానని నాకు నేను ప్రామిస్ చేసుకున్నాను..' దానికి తగ్గట్టుగానే రొమ్ము క్యాన్సర్ బారిన పడి మరణించిన నా తల్లిపేరు మీద 'యామినీ క్యాన్సర్ ఫౌండేషన్'ను నెలకొల్పుతున్నానని చెప్పటానికి సంతోషిస్తున్నాను..

# సుధీర్‌బాబు విభిన్న లుక్స్



నైట్రోస్టార్ సుధీర్‌బాబు వరుస సర్‌ప్రైజ్‌లతో వస్తున్నారు. శ్రీవెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్మోహన్‌రావు నిర్మించిన, నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ దర్శకత్వం వహించిన మామా మశ్చీంద్ర లో సుధీర్‌బాబు మూడు విభిన్న లుక్స్‌లో కన్పించనున్నారు.. ఊబకాయం ఉన్న దుర్గ, ఓల్డ్ డాన్ పరశురామ్, క్యారెక్టర్ పోస్టర్లకు మంచి స్పందన వచ్చిది. డిజె క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేయటం ద్వారా మూడవ సర్‌ప్రైజ్‌తో వచ్చారు.. టీషర్ట్, రిప్డ్ జీన్స్ ధరించి హెడ్‌సెట్‌తో పూర్తిగా పారవశ్యలోకన్పిస్తున్నారు. మొదటి రెండు గెటప్‌ల్లో డీగ్లామ్ లుక్స్ లో కన్పించగా, మూడో లుక్‌లో డీజేగా తన రిథమ్‌తో మనసుల్ని దోచుకునేలా కన్పించారు.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతునన ఈ ద్విభాషా చిత్రాన్ని సృష్టిసెల్యూ లాయిడ్ పోసాలి నారంగ్, సృష్టి సమర్పిస్తున్నారు. వినూత్నమైనకాన్సెప్టతోయాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందు తున్న ఈచిత్రం లో కొంతమంది ప్రముఖ నటీనటులు నటించారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.

# 'కుటుంబ సమేతంగా చూడాల్సిన సినిమా'

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింభిస్తూ రూపొందిన చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కల్యాణ్‌రామ్, సుధీకర్‌రెడ్డి, జయరామ్, మురళీధర్ తదితరులు ప్రధానపాత్రల్లో నటించారు. దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వేణు ఎల్దండి దర్శకత్వంలో హర్షిత్, హన్షిత నిర్మిం చారు. ఈనెల 3న ఈచిత్రం థియేటర్లలో విడుదలైంది.. హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివావాసయాదవ్ ఈచిత్రాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈసినిమాలో కమెడియన్‌గా మెప్పించటమే కాకుండా పలు టివి షోస్‌లో నటించి ఆకుట్టకున్న వేణు



గారు బలగం సినిమాతో దర్శకుడిగా మారారని అన్నారు. దిల్‌రాజుగారు ఎపుడూ మంచి చిత్రాలను అందించాలని ఆలోచిస్తుంటారని పేర్కొన్నారు ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో ఈసినిమాలో గ్రామస్తులు మనసంస్కృతులను ఇప్పటికీ పాటిస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ఏం జరుగుతాయనే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈసినిమాను అద్భుతంగా చిత్రీకరించారని అభినందించారు. తెలంగాణ ప్రజలు, తెలుగు రపజలు ఈసినిమాను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమన్నారు.

# 'జస్ట్ ఏ మినిట్' మోషన్ పోస్టర్‌కు స్పందన



రెడ్ స్వాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో కార్తీక్ ధర్మపురి సహకారంతో పూర్ణస్ యస్వంత్ దర్శకత్వం వహిస్తున్నచిత్రం 'జస్ట్ ఏ మినిట్'.. అర్షద్ తన్వీర్ స్టోరీ, సీ క్రీన్‌ప్లే అందిస్తున్నారు.. ఈసినిమాకు అభిషేక్‌రెడ్డి పచ్చిపాలా, నాజియా, జబర్దస్త్ ఫణి నటిస్తున్నారు.. ఏడు చాపల కథ సినిమాతో మంచి గుర్తింపు పొందిన అభిషేక్ రెడ్డి ఇప్పటికే వాక్చాతుర్యంతో జెన్యూన్ స్టార్‌గా ప్రేక్షకాదరణ పొందారు. ఈచిత్రం క్లీన్ కామెడీ కంటెంట్‌తో మళ్లీ మన ముందుకు రానున్నారు.. ప్రేక్షకులు బాగా ఆదరించిన బులెట్ బండి సాంగ్ సంగీత దర్శకుడు ఎస్‌కె బాజీ ఈచిత్రానికి సంగీత దర్శకత్వం వహిస్తు న్నారు.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంది..

# ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నా:

ఎంఎం శ్రీలేఖ.. ఆ పేరు వినగానే సంగీత ప్రియుల మనసు పులకించి పోతుంది.. తను పాడే చక్కని పాటలతో సంగీత ప్రేమికుల మనసు గెలుచుకుంది..తన 9వ ఏట నే పద్యగానం చేసి ఆతర్వాత 12 సంవత్సరాల వయసులో 1994లో దాసరి నారాయణరావు దర్శకత్వంలో వచ్చిన నాన్నగారు చిత్రంతో సంగీత దర్శకురాలిగా పరిచయం అయ్యిది. తన జర్నీలో సురేష్ ప్రొడక్షన్స్‌లో వచ్చిన తాజ్‌మహల్ మూవీ తనకు మంచి పేరు తెచ్చిపెట్టింది.. ఆ తర్వాత ఒక్క సురేష్ ప్రొడక్షన్స్‌లోనే అత్యధికంగా 13 మ్యూజికల్ హిట్ సినిమాలను సంగీతం అందించటం జరిగింది.. రీసెంట్‌గా వచ్చిన హిట్ 2లో ఎంఎం శ్రీలేఖ సంగీతం అందించిన ఉరికే ఉరికే అనే రొమాంటిక్ సాంగ్‌కు సిద్‌శ్రీరామ్ అద్భుతమైన గొంతుతో పాడి ప్రేక్షకులను మైమరపింపజేశారు... ఇలా ఇప్పటి వరకు తను 5 భాషల్లో 80 సినిమాలకుపైగా సంగీతం అందించిన ఏకైక




మహిళా సంగీత దర్శకురాలు అని బుక్ ఆఫ్ స్టేట్ రికార్డు పేర్కొంది.. ఇప్ప టికే 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. ఈసందర్భంగా నైజీరియా, యుఎస్ఎ,, కెనడా, సింగపూర్, మలేసియా, హాంగ్‌కాంగ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జర్మనీ, ఫ్రాన్స్, స్వీడెన్ మొదలగు 25 దేశాల్లో 25 సింగర్స్‌తో ఈనెల 17 నుంచి వరల్డ్ మ్యూజిక్ టూర్ ప్రోగ్రామ్ స్టార్ చేయనున్నారు. అయితే గత నెలలోనే దర్శకుడు రాజమౌళి శ్రీలేఖ వరల్డ్ టూర్ పోస్టర్‌ను విడుదల ఏశారు.. ఈనెల 17న బయలుదేరుతున్న సందర్భంగా హైదరాబాద్‌లోని ఎఫ్‌ఎన్‌సిసి కల్చరల్ సెంటర్‌లో సెలబ్రేషన్స్ జరిపారు.. ముఖ్యఅతిథిగా తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ నంద, ప్రముఖ దర్శకుడు విజయేంద్రప్రసాద్ , కమెడియన్ ఆలీ, భాస్కరభట్ల, లక్ష్మీభూపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంఎం శ్రీలేఖ మాట్లాడారు.. నా 12 ఏళ్ల సెలబ్రేషన్స్ కార్యక్రమానికి వచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు అన్నారు. నేను ఇంత సక్సెస్‌ఫుల్‌గా ఉన్నానంటే కారణం తల్లిదండ్రులు, మా చిన్నాన్న విజయేంద్రప్రసాద్, డాక్టర్ రామకృష్ణగార్లే ముఖ్యకారణం అన్నారు.. ఈ ప్రయాణంలో నన్ను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. నాకు తోడుగా ఉన్న నా మ్యూజిషన్స్, సింగర్స్, లిరిక్ రైటర్స్ అందరి కష్టం ఉందన్నారు. వారికి కృతజ్ఞతలు అని అన్నారు. దాసరిగారు, రామానాయుడుగారు,ముప్పలనేని శివ, చంద్రమహేష్ గార్లు అవకాశం ఇవ్వటం వల్లే నా జర్నీ విజయవంతంగా సాగుతోందన్నారు.. తన ద్వారా చంద్రబోస్‌గారు ఇండస్ట్రీకి పరిచయం అవ్వటం, తనిపుడు ఆస్కార్ లెవల్లో మంచి గుర్తింపు సాధించటం చాలా హ్యాపీగా ఉందన్నారు. అయితే అందరూ అనుకున్నట్టు నా ప్రయాణం సాఫీగా సాగలేదని, అందరిలాగే నేను ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని అన్నారు. నేను ఇప్పటి వరకు డబ్బుల కోసం ఆస్తులు, కూడబెట్టటం కోసం పనిచేయలేదని, నా ఆత్మ సంతృప్తి కోసమే పనిచేశానని అన్నారు.. కొన్ని సందర్భాల్లో నా సొంత డబ్బులు పెట్టి అవసరమైన మేరకు ఎక్విప్‌మెంట్ కొన్నానని అన్నారు. ఇప్పటిప నేను రెంటెడ్ హౌస్‌లోనే ఉన్నానని అన్నారు.అంటే మీరు అర్థం చేసుకోవచ్చని అన్నారు. అయితేనేను ఆస్తులు సంపాదించకపోయినా నా పాటలతో ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

# కవ్వించే కన్నెపిల్ల...



హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటించిన సినిమా 'బెదురులంక-2012'... లౌక్య ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం3గా రవీంద్ర బెనర్జీ, ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈ చిత్రానికి యువరాజ్ సమర్పకులు.. క్లాక్స్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇందులో కార్తికేయ సరసన 'డీజే టిల్లు' ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం నుంచి మంగళవారం 'వెన్నెల్లో ఆడపిల్ల,, కవ్వించే కన్నెపిల్ల.. అనే సాంగ్‌ను విడుదల చేశారు.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంలో కార్తికేయ-నేహాశెట్టిల కెమిస్ట్రీ చాలా అందంగా ఉంది.. ప్రేమికుల మధ్య రొమాంటిక్ మూమెంట్స్, ఫీలింగ్స్ చక్కగా ఆవిష్కరించారు.. చిత్ర నిర్మాత బెన్నీ మాట్లాడారు. మణిశర్మగారు అద్భుతమైన సంగీతం అందించారని పేర్కొన్నారు. ప్రేమ కథలోని కీలకమైన సందర్భంలో ఈపాట వసుత ందని మేకర్స్ తెలిపారు. ఇది హిలేరియస్ ఎంటర్ టైనర్ గా మేకర్స్ తెలిపారు.. నిర్మాణానంతర కార్యక్రమాలు చివరి దశలో ఉన్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామని అన్నారు.

# మిలిటరీ ఔట్‌ఫిట్‌లో వరుణ్‌తేజ్ లుక్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ యాక్షన్ మోడ్‌లోకి వచ్చేశారు. ఆయన నటిస్తున్న గాండీవదారి అర్జున సినిమా కొత్త షెడ్యూల్ యుఎస్‌లోజరుగుతోంది.. గరుడవేగ ఫేం స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు.. ఇటీవల మేకర్స్ విడుదల చేసిన స్లైకింగ్ గ్లింప్స్‌కు, టైటిల్‌కు



అద్భుతమైన స్పందన వచ్చింది. ఈసినిమాపై అంచనాలు పెరిగాయి.. అక్టోబర్ నుంచి శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది.. ఇటీవల యూరోపియన్ కంట్రీస్‌లో భారీ షెడ్యూల్స్‌ను పూర్తిచేశారు. యాక్షన్ సీక్వెన్స్ కోసం ఫారిన్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. యుఎస్‌ఏలోని ముసోరిలో పిక్చర్ స్క్వేర్ లొకేషన్లలో కొత్త షెడ్యూల్‌ను ప్రారంభించారు.. ఈ షెడ్యూల్‌లో అత్యంత భారీ యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు.. అద్భుతమైన ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిస్తున్నారు. బివిఎస్‌ఎన్ ప్రసాద్, బాపినీడు, ఎస్వీసీసీ పతాకంపై తెరకెక్కుతోంది.. వరుణ్‌తేజ్ ఈచిత్రంలో సెక్యూరిటీ ఆఫీసర్‌గా నటిస్తున్నారు. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల నుంచి ప్రజలను అతను ఎలా కాపాడాడు అతని స్ట్రాటజీస్ ఏంటి.. అనేది ఆసక్తికరంగా మారాయి. వరుణ్‌తేజ్ కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రమిది.. మిలిటరీ ఔట్‌ఫిట్‌లో వరుణ్‌తేజ్ లుక్ చూసినవారు అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'లాల్ సలాం' రెగ్యులర్ షూటింగ్



పాన్ ఇండియా ఆశ్చర్య పోయేలా భారీ బడ్జెట్ విజువల్ వండర్స్ చిత్రాలే కాదు. వెరైటీ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించటానికి ఎపుడూ ఆసక్తి చూపించే నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్.. ఇపుడు ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వంలో లాల్ సలాం అనే చిత్రాన్ని రూపొందిస్తోంది.. ఇటీవల పూజా కార్యక్రమాలను పూర్తిచేసుకున్న ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ హోలీ సందర్భంగా సోమవారం ప్రారంభమైంది.. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగానటిస్తున్నారు.. ఈ చిత్రంలో సూపర్‌స్టార్ రజనీకాంత్ కీలకపాత్రలో కన్పించబోతున్నారు.. లైకా ప్రతినిధులు మాట్లాడుతూ, విభిన్న మైన చిత్రాలకు లైకా ఎపుడూ ఆదరణ ఇస్తుందన్నారు. అందులో భాగంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నామన్నారు.. ఇందులో ఓ పవర్‌ఫుల్ పాత్ర ఉందని దాన్ని చేయటానికి సూపర్ స్టార్ రజనీకాంత్‌గారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. ఈచిత్రానికి ఆస్కార్ అవార్డు గ్రహీత ఎఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు.

# 'కన్యాకుమారి'తో వస్తున్న దామోదర



ఆనంద్ దేవరకొండ హీరోగా గతంలో పుష్పక విమానం అనేఫుల్ లెంగ్త్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ తీసి ఆకట్టుకున్న దర్శకుడు దామోదర మొదటి సినిమాతోనే విషయం ఉన్నవాడిగా గుర్తింపు తెచ్చుకు న్నారు.. ఈసారి విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు.. దామోదర స్వీయదర్శకత్వంలో ర్యాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి కన్యా కుమారి అనే టైటిల్‌ను ఫిక్స్ చేసి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్ ఆకట్టుకుం టోంది.. పుష్పక విమానంలో హీరోయిన్‌గా నటించిన గీతా శైనీ, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్నారు.. మొదటి చిత్రాన్ని తెలంగాణ ప్రాంతం నేపథ్యంలో చూపించిన దామోదర ఈ కథను శ్రీకాకుళం నేపథ్యంలో గ్రామీణ ప్రేమకథగా తెరకెక్కిస్తున్నారు.. ప్రస్తుతం చివరి షెడ్యూల్ చిత్రీకరణ జరుపు కుంటున్న ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# అరుణ్ రామచంద్రపిళ్లై అరెస్టుతో తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడుగా వుండి చాలాకాలంగా విచారణకే పరిమితమైన హైదరాబాద్ వాసి అరుణ్ రామచంద్ర పిళ్లైని కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) తాజాగా అరెస్టు చేయడం తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలు రేగాయి. పిళ్లై అరెస్టుకు సంబంధించి ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు సమర్పించిన రిమాండు రిపోర్టులో తెలంగాణ సిఎం కెసిఆర్ తనయ ఎంఎల్‌సి కూడా అయిన కవిత పేరును పలుమార్లు ప్రస్తావించడం సంచలనం రేపింది. ఇంతకు ముందు ఇడి అధికారులు అరెస్టు చేసిన పలువురు నిందితుల రిమాండు రిపోర్టులోనూ కవిత పేరును పేర్కొనడం విశేషం. కాగా రామచంద్ర పిళ్లై చిరు వ్యాపారిగా జీవనం ప్రారంభించి రాజకీయ నేతల అండతో బడా వ్యాపారవేత్తగా ఎదిగినట్లు ఈడీ అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే హైదరాబాద్‌తోపాటు బెంగళూరులో అనేక వ్యాపారాలను అతను కలిగివున్నట్లు ఈడీ అధికారులు అంటున్నారు.

లిక్కర్ స్కాంలో తాజాగా అరెస్టయిన రామచంద్ర పిళ్లైకి ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన అరబిందో ఫార్మా డైరక్టర్ శరత్ చంద్రారెడ్డి, సమీర్ మహేంద్రు, విజయ్ నా యర్‌లతో బలమైన సంబంధాలు వున్నాయని, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ కవితకు ఇతను బినామిగా వున్నాడని ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించిన నివేదికలో తెలిపారు. పిళ్లైపై ఈడీ అధికారులు మోపిన ప్రధాన అభియోగం దక్షిణాది రాష్ట్రాల గ్రూపు నుంచి సేకరించిన వంద కోట్ల రూపాయలను ఆప్ నేతలకు అందించాడని. ఇదే విష యాన్ని ఇప్పటికే సిబిఐ అన్ని ఆధారాలతో కోర్టుకు నివేదిక ఇవ్వడం విశేషం. దక్షిణాది రాష్ట్రాల తరపున వున్న నేతల్లో కవిత కూడా వున్నారని సిబిఐ పేర్కొంది. ఇక ఇండో స్పిరిట్ అనే కంపెనీకి పిళ్లై అన్నీ తానై వ్యవహరించాడని ఈడీ మోపిన మరో అభియోగం. ఈ కంపెనీలో 32.5 శాతం వాటా పిళ్లైదేనని ఈడీ తన అభియోగ ంలో పేర్కొంది. హైదరాబాద్‌కు చెందిన పలువురు మద్యం వ్యాపారులకు ఢిల్లీలో అక్రమంగా మద్యం దుకాణాలు వచ్చేందుకు పిళ్లై ఆప్ నేతలతో కలిసి పక్కాగా వ్యవ హరించాడని ఈడీ తన అభియోగంలో పేర్కొంది. ఢిల్లీ అబ్కారీ శాఖ అధికారులతో కలిసి 2021..22కు సంబంధించి రూపొందించిన మద్యం పాలసీ విషయంలో పిళ్లై కీలకంగా వ్యవహరించాడని, ఇందుకు సంబంధించి తమ వద్ద అన్ని ఆధారాలు వున్నాయని ఈడీ అధికారులు కోర్టుకు సమర్పించిన నివేదికలో వుంది. మరోవైపు హై దరాబాద్‌కు చెందిన రాబిన్ డిస్టిల్లరీస్‌కు కూడా పిళ్లై డైరక్టర్‌గా వున్నాడని సిబిఐ పేర్కొంది. 2022 ఏప్రిల్ 22వ తేదీన స్థాపించిన ఈ కంపెనీకి ప్రేంసాగర్ గండ్రా మ రో డైరక్టర్‌గా వున్నాడని సిబిఐతో పాటు ఈడీ పేర్కొన్నాయి. ఢిల్లీకి చెందిన సమీర్ మహేంద్రు ఆధ్వర్యంలో నడిచే ఇండో స్పిరిట్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రాబిన్ డిస్టిల్లరీస్ కంపెనీకి మంచి సంబంధాలున్నాయని ఈడీ తన నివేదికలో పేర్కొంది. ఢిల్లీలో వున్న ఓన్లీ టచ్ లాండర్ అనే ఈవెంట్ మేనేజ్‌మెంట్ అనే సంస్థకు సమీర్ మహేంద్రు తో పాటు ఈ స్కాంలో మరో నిందితుడైన విజయ్ నాయర్‌లు యజమానులుగా వున్న విష యాన్ని కూడా ఈడీ కోర్టుకు తెలిపింది. సమీర్ మహేంద్రు, విజయ్ నాయ ర్‌ల మధ్య అనేక విషయాలలో డీల్‌ను కుదిర్చేందుకు పిళ్లై మధ్యవర్తిగా వ్యవహరించినట్లు ఈడీ పేర్కొంటోంది. ఇందులో భాగంగా పిళ్లై సమీర్ మహేంద్రుతో పాటు వి జయ్ నాయర్‌లకు లిక్కర్ స్కాంకు సంబంధించి కోట్ల రూపాయలు ముడుపులుగా ఇచ్చాడని ఈడీ పేర్కొంది. దీని తరువాత తనకు అందిన లంచాలలో కొంతభాగాన్ని ఢిల్లీ ఉద్యోగులకు ఇచ్చాడని ఈడీ వెల్లడించింది. ఇదే సమయంలో స మీర్ మహేంద్రు, విజయ్ నాయర్‌లకు పిళ్లై చెల్లించిన ముడుపులు ఇండో స్పిరిట్ ద్వారా వచ్చిన డబ్బులేనని ఈడీ తెలిపింది. ఇండో స్పిరిట్ కంపెనీ అక్రమంగా అర్జించిన 69 కోట్ల రూపాయల్లో 29 కోట్ల రూపాయలు పిళ్లై బ్యాంకు ఖాతాల్లోకి మళ్లాయిని ఈడీ పే ర్కొంది. ఈ డబ్బులతో పిళ్లై హైదరాబాద్‌కు చెందిన ఓ పత్రికాధిపతితో కలిసి ఒక టివి ఛానల్ ఏర్పాటుకు 4.75 కోట్ల రూపాయలు, 3.85 కోట్ల రూపాయలు అభిషేక్ బోయిన్‌పల్లికి ఇచ్చినట్లు ఈడీ పేర్కొంది. ఈ కేసులో పిళ్లైకి చెందిన రాబిన్ డిస్టిల్లరీస్ ప్రైవేట్ లిమిటెడ్, రాబిన్ డిస్టిల్లరీస్ డిస్ట్రిబ్యూషన్ ఎల్‌ఎల్‌పి చిరునామ...బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత బంధువులకు చెందిన బ్యూటీ పార్లర్ ఒకటిగా వున్న విషయాన్ని కూడా ఈడీ కోర్టుకు తెలిపింది. కాగా ఈ కేసులో 2022 జూలై 17వ తేదీన పిళ్లైతో పాటు 13 మందిపై సిబిఐ కేసు నమోదు చేసింది. అనంతరం ఇదే కేసులో మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ మరో కేసు నమోదు చేసి విచారణ చేయసాగింది.

> చిరువ్యాపారి నుంచి బడా వ్యాపారవేత్తగా ఎదిగిన పిళ్లై
> నేతల సహకారంతో హైదరాబాద్, బెంగళూరులో అనేక వ్యాపారాలు
> లిక్కర్ స్కాంలో ఆప్ నేతలకు అనుకూలంగా
> కవిత తరపున చక్రం తిప్పినట్లు ఇడి అభియోగాలు

## జనఔషధితో ప్రజల జీవనశైలి సులభతరం

### ప్రధాని నరేంద్రమోడీ

**న్యూఢిల్లీ, మార్చి 7:** ప్రధాన మంత్రి జన్ ఔషధి పరియోజన కార్యాచరణ ఎంతో ప్రయోజన ్కరమైన ఫలితాలిచ్చిందని ప్రధాని నరేంద్ర ్మోడీఅన్నారు. ఈ పథకం వైద్యచికిత్సకు అయ్యే ఖర్చులవిషయంలో దేశంలోని కోట్లకొద్దీప్రజలను ఆందోళనల బారినుండి విముక్తంచేయడం ఒక్కటే కాకుండా వారికి సులభతర జీవనశైలిని కల్పిం చిందని మోడీ అన్నారు. రసాయనాలు ఎరువులు కేంద్రమంత్రి ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సూక్ మాండవీయ మాట్లాడుతూ దేశ ప్రజలు ఐదో జన్‌ఔషధి దివస్ జరుపుకుంటున్నారని ఈపథకం భారత దేశంలో సామాన్య ప్రజానీకం జీవనంలో ఒక ప్రత్యక కార్యాచరణ ప్రభావాన్ని కల్పించిందన్నారు. దేశంలో 12 లక్షల మందికిపైగా పౌరులు జన్‌ఔషధి కేంద్రాల ద్వారా నిత్యం మందులు కొనుగోలుచేస్తున్నారని, ఆ కేంద్రాల్లో మందులు బజారుధరలకంటే 50 నుంచి 90శాతం వరకూ చౌకగా లభిస్తున్నా యన్నారు.

గగన్‌యాన్‌కు ముందుగా..

## పైలట్ పారాచూట్ల పరీక్షలు విజయవంతం

**శ్రీహరికోట (తడ), మార్చి 7, ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపనున్న గగన్‌యాన్ ప్రయోగానికి ముందు పారాచూట్ల పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసింది. ఇస్రో మానవ రహిత, మానవ సహిత ప్రయోగాలను జరపడానికి ముందుగా ఇప్పటికే ఎన్నెన్నో పరీక్షలు, పరిశోధనలు విజయవంతంగా నిర్వహిస్తోంది. భూకేంద్రాలతో పాటు అంతరిక్షంలోనూ ఈ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇస్రో ప్రధాన కార్యాలయం బెంగళూరు సమీపంలోని చిత్రదుర్గ వద్ద గగన్‌యాన్ పైలెట్ మరియు అపెక్స్ కవర్ సపరేషన్ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించింది. పారాచూట్ల రైల్‌ట్రాక్ రాకెట్ స్లెడ్ విస్తరణ పరీక్షలు ఇందులో భాగంగా ఉన్నాయి. మొదటి పరీక్ష రెండు పైలెట్ పారాచూట్ల క్లస్టర్డ్ విస్తరణను అనుకరించగా గగన్‌యాన్ మిషన్‌లో స్వతంత్రంగా ప్రధాన పారాచూట్లను అమర్చి విజయవంతంగా దిగి వచ్చేందుకు అనుగుణమైన పరీక్షలు జరిపారు. అంతరిక్షం నుంచి పారాచూట్లను ఉపయోగించి క్షేమంగా తిరిగి రావడానికి ఇవి ఉపయోగపడతాయని నమ్ముతున్నారు. ఈ సిస్టం అభివృద్ధిని తిరువనంతపురంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్, ఏరియల్ డెలివరి రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్‌లు సంయుక్తంగా నిర్వహించినట్లు ఇస్రో ప్రకటించింది. రైల్‌ట్రాక్, రాకెట్ గగన్‌యాన్, పైలెట్, అపెక్స్, కవర్, సపరేట్, పారాచూట్లు ఏ విధంగా పనిచేశాయో ఇస్రో ఫొటోల ద్వారా వివరించింది. ఈ పరీక్షలు విజయవంతమైన నేపథ్యంలో గగన్‌యాన్‌కు సంబంధించి మరిన్ని పరిశోధనలు, ప్రయోగాల కోసం భారత శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు.



గగన్‌యాన్ ప్రయోగానికి ముందుగా పారాచూట్ల పరీక్ష

## బడ్జెట్ ఫలాలు అందుకోండి

● పెట్టుబడులు మరింత పెంచండి ● పదో బడ్జెట్ వెబినార్‌లో మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 7:** కేంద్రప్రభుత్వంప్రవేశపెట్టిన బడ్జెట్‌ను పరిగణనలోనికి తీసుకుని పెట్టుబడులు మరింతగా పెంచి వాణిజ్య వ్యాపార అవకాశాలను మెరుగుపరుచుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. బడ్జెట్ అనంతర పదవ వెబినార్‌లో మోడీ మాట్లాడుతూ బడ్జెట్‌లో ఈసారి ప్రభుత్వ వ్యయాన్ని పదిలక్షలకోట్లకు పెంచామని ప్రధానిమోడీ చెప్పారు. బడ్జెట్ ఫలాలను అందిపుచ్చుకుని పారిశ్రామికవేత్తలు విస్తృత పెట్టుబడులతో ముందుకురావాలని కోరారు. ప్రపంచ ఆర్థికవ్యవస్థకు భారత్ ఆశాకిరణంగా మారుతోందని, 2021:22లో భారత్‌లకు అత్యధిక విదేశీ పెట్టుబడులు అందాయని, వీటిలో సింహభాగం ఉత్పత్తిరంగానికికే వచ్చాయన్నారు. అందువల్లనే ఇపుడు ప్రైవేటురంగంలో కూడా పెట్టుబడులు పెంచుకోవాలని, ప్రభుత్వం కూడా పెట్టుబడిదారులకు విస్తృతప్రయోజనాలు కల్పిస్తోందని చెప్పారు. ఉత్పత్తి ఆదారిత ప్రోత్సాహక పథకం భారత ఉత్పత్తి, సరఫరా చెయిన్‌లో కీలకంగా మారిందన్నారు. బబడ్జెట్ అనంతర వెబినార్‌లో పన్నుసంబంధిత అంశాలను ప్రస్తావించిన మోడీ గతాన్ని వ్యతిరేకించారు. పన్నులభారం గణనీయంగా దిగివచ్చిందని, జిఎస్‌టి, ఆదాయపుపన్ను, కార్పొరేట్‌పన్నుల తగ్గింపుతో భారత్‌లో పన్నులభారం ఎంతో తగ్గిందన్నారు. దీనివల్ల స్థూల పన్నుల రాబడి 2014లో సుమారు 11 లక్షల కోట్లుగా ఉండేదని, ప్రస్తుతం 33 లక్షలకోట్లకు మారిందన్నారు. అంటే ఇంచు మించుగా 200శాతంపెరిగిందన్నారు. అలాగే 2014లో వ్యక్తిగత పన్ను రిటర్నులు 3.5 కోట్లనుంచి నేటికి 6.5 కోట్లకుపెరిగాయని మోడీ గుర్తుచేసారు. పన్నుచెల్లింపు అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని జాతినిర్మాణానికి అదే కీలకమని పన్ను చెల్లింపుదారుల సంఖ్యపెరగడం చూసే ప్రభుత్వంపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. పన్ను చెల్లిపులద్వారా తిరిగి ప్రజల సంక్షేమానికే అవి వెళతాయని ప్రజల మంచి కోసమే ఖర్చుచేస్తారన్నారు. అమృత్‌కాల్ బడ్జెట్ సమ్మిళిత ఆర్థికరంగ వృద్ధికి దోహదం చేసిందని, బ్యాంకింగ్ రంగం కూడా తమ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసుకోవాలని సూచించారు. ఎనిమిదిపదేళ్లక్రితం విచ్ఛిన్నమైన బ్యాంకింగ్ వ్యవస్థ ఇపుడు లాభదాయక స్థితికిచేరిందన్నారు. 1.20కోట్ల ఎంఎస్‌ఎంఇలు ప్రభుత్వంనుంచి మహమ్మారి కాలంలో భారీ సాయం పొందగలిగాయన్నారు.

రెండు లక్షల కోట్ల వరకూ ఉచిత గ్యారంటీ పథకం కింద రుణాలు ఆర్థికసాయం పొందాయని, ఎలాంటి గ్యారంటీ లేకుండానే ప్రభుత్వం 20 లక్షలకోట్ల ముద్రా రుణాలి చ్చిందన్నారు. మొట్టమొదటిసారిగా 40 లక్షల వీధి వ్యాపారులు, చిన్న షాప్‌కీపర్లు బ్యాంకు నుంచి పిఎం స్వనిధి యోజనకింద రుణాలుపొందారన్నారు. ఆర్థిక క్రమశిక్షణ, పారదర్శక, సమ్మిళిత విధానం ఇపుడు కీలకంగా మారాయన్నారు.

విశ్వాస్, ఆపేక్షలు అంటే అంచనాలుపెరిగాయని ఆయన అన్నారు. స్థానికనినాదానికి ప్రాధాన్యతనిస్తూ దీనివల్ల స్వయం సమృద్ధి సాధించగలమని, ఇది జాతీయ స్థాయిలో గురుతర బాధ్యత అన్నారు. 75ఏళ్ల స్వాతంత్ర్య భారతావనిలో 75వేల కోట్ల లావా దేవీలు డిజిటల్‌గా జరిగాయన్నారు. రూపే, యుపిఐ కేవలం తక్కువస్థాయి లావాదేవీలే కాకుండా అత్యంత సురక్షిత లావాదేవీల వ్యవస్థలని మోడీ పేర్కొన్నారు. ఇండస్ట్రీ.4.0 యుగంలో రూపొందించిన వేదికలు ఇపుడు ప్రపంచదేశాలకు నమూనాలుగా మారుతు న్నాయని, ప్రభుత్వ ఈ మార్కెట్ ప్లేస్, డిజిటల్ లావాదేవీలే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమన్నారు.

## రూ.425 కోట్ల విలువైన డ్రగ్స్ జప్తు

### ఐదుగురు ఇరానియన్ల అరెస్ట్

**అహ్మదాబాద్, మార్చి 7:** మాదక ద్రవ్యాలను అక్రమంగా సరఫరా చేయడానికి ప్రయత్నించిన ఐదుగురు ఇరాన్ దేశస్థులను అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.425 కోట్ల విలువైన 61 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మాదకద్రవ్యాలతో భారత జలాల్లోకి ప్రవేశించిన ఇరాన్ పడవను గుజరాత్ తీరంలో భారత తీరప్రాంత భద్రతా (ఐసిజి) సిబ్బంది స్వాధీనం చేసుకుంది. ఆ పడవలోని ఐదుగురు ఇరానీయులను అరెస్ట్ చేసింది. సముద్ర మార్గం ద్వారా భారీగా మాదకద్రవ్యాలను భారత్‌లోకి తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గుజరాత్‌లోని యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఇచ్చిన నిఘా సమాచారంతో ఐసిజి సిబ్బంది అప్రమత ్తమైంది. సోమవారం రాత్రి రెండు పడవలతో అరేబియా సముద్రంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఆ సమయంలో గుజరాత్‌లోని కచ్ జిల్లా ఓఖా తీరానికి 340 కిలోమీటర్ల దూరంలో ఓ పడవ అనుమానాస్పదంగా కనిపించింది. దాన్ని పట్టుకునేందుకు కోస్ట్‌గార్డ్ పడవలు వెళ్లగా..వారు తమ పడవతోసహా పారిపోయేందుకు యత్నించారు. దాంతో, ఐసిజి సిబ్బంది అడ్డుకొని పడవతోపాటు ఐదుగురు ఇరానీయులను అదుపులోకి తీసుకుంది.

## రైతుల ఖాతాల్లోకి రూ.2లక్షల కోట్లు

### యుపిలో ఆదిత్యనాథ్‌యోగి ప్రభుత్వం రికార్డ్



**లక్నో, మార్చి 7:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రైతు అనుకూల విధానాలపై సిఎం యోగి ఆదిత్యనాథ్ మంగళవారం ఓ కీలక ప్రకటన చేశారు. ఇందులో ఆయన గత ఆరేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకుని చనిపోలేదని యోగీ తెలిపారు. యూపీలో సహకార చక్కెర కర్మాగారాలు, సొసైటీలకు 77 ట్రాక్టర్లను మంగళవారం హోలీ సందర్భంగా ఆయన అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చెరకు రైతులకు ఓ శుభదినమని యోగీ తెలిపారు. నేరుగా వారి ఖాతాల్లోకి 2 లక్షల కోట్లు బదలీ చేస్తున్నట్లు వెల్లడించారు. 2017లో తాను అధికారంలోకిరాక ముందు యుపిలో చెరకు రైతులు పంటల సాగుకు తగినంత తీరు, విద్యుత్ లేక పంటలు తగులబెట్టుకునే వారని, బిజెపి అధికారంలోకి వచ్చాక ఆ పరిస్థితి మార్చామని సిఎం యోగి తెలిపారు. దళారుల కబంధ హస్తాల నుంచి తాము చెరకు రైతులకు విముక్తి కల్పించామన్నారు. గతంలో చెరకు రైతుల పరిస్థితి ఎలా ఉండేదో అందరికీ తెలుసని, ప్రధాని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు ప్రభుత్వ అజెండాలో తొలిసారిగా చేరి ప్రభుత్వ కార్యక్రమాలతో లబ్ధి పొందడం ప్రారంభించాడన్నారు. గతంలో వడ్డీ వ్యాపారులపై ఆధారపడిన ప్రతి రైతు ఇప్పుడు సాయిల్ హెల్త్ కార్డ్, కిసాన్ బీమా యోజన, వ్యవసాయ నీటిపారుదల పథకం, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధితో ప్రయోజనం పొందుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 2.60 కోట్ల మంది రైతులు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని సద్వినియోగం చేసుకుంటున్నారని యోగీ ఆదిత్యనాథ్ తెలిపారు. గత మూడున్నరేళ్లలో రూ.51,000కోట్లను వారి ఖాతాల్లోకి బదలాయించామన్నారు. రైతు కేవలం రైతు మాత్రమేనని, కులం, మతంలేవని యోగి స్పష్టం చేశారు. 2017కి ముందు రాష్ట్రంలో కరెంటు లేదు, సాగుకు నీరు లేదని, ఇప్పుడు తాము సాగునీరు అందించామన్నారు.

## వెయ్యి కిలోల ఉపగ్రహాన్ని కూల్చేసిన ఇస్రో

### అంతరిక్ష వ్యర్థాల నివారణకే ఈ చర్య

### 2011 నుంచి మేఘా ట్రోపిక్స్ శాటిలైట్ సేవలు

**శ్రీహరికోట (తడ), మార్చి 7, ప్రభాతవార్త:** అంతరిక్ష వ్యర్థాలను నిర్మూలించడం ధ్యేయంగా ప్రపంచ శాస్త్రవేత్తలు పనిచేస్తున్నారు. ఇందులో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ కూడా భాగస్వామ్యంగా ఉంది. ఈ ఏడాదిని అంతరిక్ష వ్యర్థాల నివారణ కోసం శాస్త్రవేత్తలు, వివిధ అంతరిక్ష పరిశోధనా సంస్థలు కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానించి ఉన్నాయి. ఇందులో భాగంగా ఇస్రో రూపొందించి 2011లో ప్రయోగించిన వెయ్యి కిలోల బరువు ఉన్న ఉపగ్రహాన్ని మంగళవారం కూల్చివేశారు. మెగా ట్రోపిక్స్ శాటిలైట్‌ను ఇస్రో 2011 అక్టోబర్ 12న ప్రయోగించింది. మన శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పిఎస్‌ఎల్‌వి సి-18 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని అంతరిక్ష కక్ష్యలోకి చేర్చారు. భూ ఉపరితలం మీద వాతావరణ పరిశీలనకు ఉద్దేశించి ఈ శాటిలైట్‌ను రూపొందించారు. ఇస్రోతో పాటు ఫ్రాన్స్ అంతరిక్ష సంస్థ (సిఎన్‌ఇఎస్) సంయుక్తంగా దీన్ని ప్రయోగించాయి. ఉపగ్రహాన్ని మాత్రం ఇస్రో స్వయంగా నిర్మించింది. అయితే దీని కాలం తీరిపోయింది. ఉపగ్రహం జీవితకాలం ముగిసిన తర్వాత యుఎన్‌ఐఎడిసి నిబంధనలకు అనుగుణంగా శాటిలైట్‌ను కూల్చివేసే ఒప్పందం ఉంది. మేఘా ట్రోపిక్స్-1 కూల్చివేతకు ఇస్రో గత ఏడాది ఆగస్టులోనే ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా శాటిలైట్‌ను తక్కువ ఎత్తులోని కక్ష్యల్లోకి దింపుతూ వచ్చింది. ఇప్పటివరకు మొత్తం 18 సార్లు ఉపగ్రహ గమనాన్ని ఇస్రో శాస్త్రవేత్తలు మార్చారు. ఎట్టకేలకు మంగళవారం ఉపగ్రహం భూ వాతావరణంలోకి ప్రవేశించి ఆ తర్వాత మండి బూడిదైపోయింది. ఎటువంటి ప్రమాదం లేని ప్రాంతంలో శాటిలైట్ మండిపోయినట్లు తెలుస్తోంది. ఇప్పటికీ ఇందులో 125 కిలోల ద్రవ ఇంధనం ఉంది. నియంత్రిత విధానంలో ఉపగ్రహ గమనాన్ని మార్చేందుకు ఈ ఇంధనం ఉపయోగపడింది. ఉపగ్రహంలో ఎక్కువ ఇంధనం మిగిలి ఉండటం వల్ల ఇతర ఉపగ్రహాలకు ప్రమాదం ఏర్పడుతుందని దీన్ని కూల్చివేయాలని నిర్ణయించినట్లుగా సమాచారం. ఎట్టకేలకు ఈ ఉపగ్రహ కూల్చివేత కార్యక్రమం ఎటువంటి అవాంతరాలు లేకుండా జరగడంతో ఇస్రో శాస్త్రవేత్తలు తమ పనితనాన్ని మరోసారి నిరూపించుకున్నారు.



అంతరిక్షంలో మేఘా ట్రోపిక్స్-1 ఉపగ్రహ ప్రయాణం

## మా క్షిపణులను కూల్చేస్తే యుద్ధ ప్రకటనగా భావిస్తాం

### యుఎస్‌కు ఉత్తరకొరియా మళ్లీ హెచ్చరిక

**ప్యాంగ్యాంగ్, మార్చి 7:** అమెరికాకు ఉత్తరకొరియా మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. తాము పరీక్షించే క్షిపణులను కూల్చివేస్తే..అది తమ దేశంపై యుద్ధ ప్రకటనగా భావిస్తామని స్పష్టం చేసింది. ఆ ప్రాంతంలో అమెరికా..దక్షిణకొరియా సంయుక్త యుద్ధ విన్యాసాలు చేయడాన్ని ఉత్తరకొరియా తప్పుపట్టింది. ఉత్తరకొరియా అధినేత కిమ్‌జోంగ్ సోదరి కిమ్‌యోజోంగ్ ఈ హెచ్చరిక చేసినట్లు ఆ దేశ అధికారిక మీడియా కెసిఎన్‌ఎ పేర్కొంది. ప్యాంగ్యాంగ్ వ్యూహాత్మకంగా నిర్వహించే పరీక్షలను అడ్డుకునేందుకు అమెరికా సైన్యం చేపట్టే చర్యలను యుద్ధ ప్రకటనగా భావిస్తామని కిమ్‌యోజోంగ్ హెచ్చరించారు. అవసరమని భావిస్తే తమ దేశం పసిఫిక్ మహాసముద్రంలో మరిన్ని క్షిపణులను పరీక్షించగలదని ఆమె తెలిపారు. ఉత్తరకొరియా మీడియా విభాగం కూడా అమెరికాపై విమర్శలు చేసింది. బి..52 బాంబర్లతో అమెరికా నిర్వహించే యుద్ధ విన్యాసాలు పరిస్థితిని మరింత రాజేస్తున్నాయని పేర్కొంది. అమెరికా..దక్షిణకొరియాలు క్షేత్ర స్థాయిలోనూ యుద్ధ విన్యాసాలకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించింది. పసిఫిక్ సముద్రం జపాన్ లేదా అమెరికా సొంత ఆస్తి కాదని ఉత్తరకొరియా విమర్శించింది. ఇటీవల జపాన్ సముద్రంవైపు ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలు నిర్వహించడం ఆందోళనకు కారణమైంది. అయితే, అమెరికా మిత్ర దేశాలేవీ ఇప్పటివరకు ఉత్తరకొరియా క్షిపణులను కూల్చి వేయలేదు. క్షిపణి పరీక్షలతో పసిఫిక్ మహా సముద్రాన్ని ఫైరింగ్ రేంజ్‌గా మార్చేందుకు ఉత్తరకొరియా ప్రయత్నిస్తోందని అమెరికా మిత్ర దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బి..52 బాంబర్లతో అమెరికా.. దక్షిణకొరియా పలుమార్లు ఆ ప్రాంతంలో సంయుక్త విన్యాసాలు నిర్వహించాయి. వచ్చేవారం నుంచి మరోసారి 10 రోజులపాటు యుద్ధ విన్యాసాలకు ఆ దేశాలు సన్నద్ధమవు తున్నాయి. దాంతో, ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారే అవకాశమున్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## నా ఫోన్‌లోకీ పెగాసస్ చొప్పించారు!

● లండన్ చాతమ్ వేదికపై రాహుల్‌గాంధీ

**లండన్, మార్చి 7:** భారత్‌లో భారతీయ జనతాపార్టీ నిరంతరం అధికారంలో ఉండాలన్న విధానాన్నే ఇష్టపడుతుందని, అదే కలలుగా కంటుందని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీపేర్కొన్నారు. ప్రతిపక్షం సమిష్టంగా రూపొందిందని, భారత ్ప్రజాస్వామ్యవ్యవస్థకు పట్టిన దుర్గతిని మరమ్మతు చేసేందుకు ఈ కూటమి కృషిచేస్తోందని అన్నారు. ఛాతమ్ హౌస్ మేధోవేదికలో పాలుపంచుకున్న రాహుల్ తన వ్యాఖ్యల్లో భారత్‌లోని బిజెపి ప్రభుత్వం ఇజ్రాయిలీ సాఫ్ట్‌వేర్ పెగాసస్‌ను తన ఫోన్‌లోకి చొప్పించిందని, దేశంలో అసమ్మతి వాణిని అణిచివేసేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఈవిధానాలను అనుసరిస్తోందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి నేటివరకూ చూస్తే అత్యధిక కాలం కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని గుర్తుచేసారు. బిజెపి గెలిచి అధికారంలో ఉన్న పదేళ్లకుముందు కాంగ్రెస్ పదేళ్లపాటు అధికారంలో ఉందని అన్నారు. బిజెపి నిరంతరం అధికారంలో ఉండాలన్న వాదాన్నే నమ్ముతుందని వాస్తవానికి దూరంగా ఉంటుందని అది సాధ్యమయ్యే కార్యాచరణ కాదన్నారు. 2014లో బిజెపి ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచిట్చందని గుర్తుచేసారు. గాంధీ పార్టీ అంతర్గత ప్రక్షాళనను కూడా ప్రస్తావించారు. గతంలోని యుపిఎ ప్రభుత్వ విధానాలు కూడా కొంత ప్రజలకు మేలుచేసాయని గుర్తుచేసారు. తమ పార్టీబేస్‌కూడా ఇపుడు గ్రామీణ ప్రాంతంనుంచి పట్టణప్రాంతానికి మారుతోందని చెప్పారు.గ్రామీణ ప్రాంతంలో పటిష్టతకు ఎంతో కృషిచేస్తున్నామని, అయితే పట్టణప్రాంతంలో తొలినాళ్లలో కొంత మిస్ అయ్యామని, ఇపుడు పరిస్థితులు మారుతున్నాయని అన్నారు. అయితే బిజెపి అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ పోయిందన్నది అపహాస్యమైన ఆలోచన విదానమని అన్నారు. కాంగ్రెస్‌పార్టీతోపాటు విదేశీ మీడియా కూడా భారత ప్రజాస్వామ్యంలో తీవ్రస్థాయి ముప్పు ఉందని ప్రముఖంగా వ్యాప్తిలోకి తెచ్చాయన్నారు. చర్చలకు బిజెపి విరుద్ధమని, ఎంజరుతుందో తమకు తెలుసునని, మాకుతప్ప ఏంజరుతుందో ఎవరికి తెలియదన్న గర్వంతో ఉందన్నారు. ఎందుకంటే నాఫోన్‌లోకి సైతం ఇజ్రాయిల్ పెగాసస్‌ను చొప్పించారన్నారు. అలాగే ఆర్‌ఎస్‌ఎస్ ఒక మతఛాందసవాద, నియంతృత్వ సంస్థ అని ప్రజాస్వామ్య వ్యవస్థ స్వరూపస్వభావాన్ని పూర్తిగా మార్చివేసిందని దేశంలోని రాజ్యాంగసంస్థలను అధీనంలోకి తెచ్చుకోవడంద్వారా సమస్యలను సృష్టించిందన్నారు. ఆర్‌ఎస్‌ఎస్‌ను ఒక సీక్రెట్ సొసైటీగా చెప్పుకోవచ్చున్నారు. దేశంలోని ప్రెస్, న్యాయవ్యవస్థ, పార్లమెంట్,ఎన్నికల సంఘం అన్ని సంస్థలను ఒత్తిడిలోకి నెట్టాయని, ఒకవిధంగా చెప్పాలంటే తమ అదుపులోకి తెచ్చుకున్నాయని పేర్కొన్నారు. అమెరికా ఇతర అగ్రరాజ్యాలంతో ఉక్రెయిన్ సంబంధాలు రష్యాకు ఎలా నచ్చడంలేదో ఇపుడు చైనాకు సైతం భారత్ అమెరికాతో అంటకాగుతుండటం అంతగా నచ్చడంలేదని, ఇదే సరిహద్దు వివాదాలకు సైతంకేంద్ర బిందువుగా మారుతోందని అన్నారు. భారత్ పాకిస్తాన్ సంబందాలపై ఆయన మాట్లాడుతూ ఇరుగుపొరుగు దేశంలతో సతత్సంబంధాలు కొనసాగించడం ఎంతోముఖ్యమన్నారు. అయితే అది ఆవలిదేశం వైఖరిపైనా ఆధారపడి ఉంటుందన్నారు. పాకిస్తానీలు భారత్‌లో ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్నారని, అందువల్లనే ఇరుదేశాలమధ్య స్నేహసంబంధాలు కష్టం అవుతాయన్నారు.




## హిమాచల్‌ప్రదేశ్‌లో రోడ్డు ప్రమాదం

### ఐదుగురు వలస కార్మికుల మృతి

**షిమ్లా, మార్చి 7:** హిమాచల్‌ప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఐదుగురు వలస కార్మికులు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగాగాయపడ్డారు. చండీగఢ్.. షిమ్లా జాతీయ రహదారిపై టొయోటా ఇన్నోవా కారు రోడ్డుపై నడిచి వెళ్తున్న వలస కార్మికులపైకి దూసుకువెళ్లింది. సోలన్‌జిల్లా ధరంపూర్ సమీపంలో మంగళవారం ఉదయం ప్రమాదం జరిగింది. గాయపడినవారిని స్థానికులు సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ముగ్గురు బీహార్‌లోని చంపారన్ జిల్లాకు చెందినవారు, మరో ఇద్దరు యుపిలోని కుషీనగర్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఇన్నోవా డ్రైవర్ రాజేశ్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## ఒక్క రోజులో కరోనా కేసులు 266

### దేశంలో మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,367

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 266 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,88,367కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,54,622 మంది కోలుకోగా 2970 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,775కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,905కి చేరగా,79,89,171 మంది వరకు కోలుకున్నారు.1,48,423మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,138కి చేరింది.అందులో 67,58,112మంది కోలుకున్నారు.71,588మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,263కి చేరింది.అందులో 40,33,537 మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,029కి చేరింది.అందులో 35,56,824 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## తల్లి కోసం తల్లడిల్లుతున్న

# పులికూనలు

### ఆత్మకూరు ఫారెస్ట్ కార్యాలయంలో ఉన్న నాలుగు పులి పిల్లలు

### సమీప అటవీ పరిధిలో తల్లి పులి కోసం గాలిస్తున్న ప్రత్యేక బృందం



**కర్నూలు, మార్చి 7, ప్రభాతవార్త :** తల్లి కనిపించక నాలుగు పులి పిల్లలు తచ్చాడుతున్నాయి. స్వంతంగా జీవించడం అలవాటు కానీ చిన్న పులి పిల్లలు తల్లి ఎక్కడుందా అని చుట్టూ చుట్టూ తిరగడం ఒకింత ముద్దుగా అనిపించిన... వాటి ఆరాటం చూస్తే మనస్సు తరుక్కుపోతుంది. వన్య మృగాలైన తల్లి కడుపునే పుట్టి తల్లి ప్రేమతోనే పెరుగుతాయి.. ఆ ప్రేమ అందకపోతే అల్లాడి పోతాయి ఆనడంలో సందేహం లేదు. ప్రస్తుతం పులి పిల్లలు వాటి ఆకలి తీరక.. అటవీ సిబ్బంది పెట్టే ఆహారం రుచించక.. అటు ఇటు తిరుగుతూ ఎటుపోవాలో తెలియక.. అక్కడే ఒకదానిపై ఒకటి పడి నిద్రపోవడం... శబ్దం అయితే ఉలిక్కిపడి లేవడం... మళ్ళీ చుట్టూ చూడడం... తల్లి జాడలేదని మళ్లీ కళ్ళు మూసుకోవడం చేస్తున్నాయి. ఆ చిన్ని పులులు తల్లిని చేరుతాయా? లేదా అన్న ప్రశ్నతోపాటు ఆతల్లి ఏమయింది, దారి తప్పిందా? లేక ఏదైనా ప్రమాదంలో ఇరుక్కుందా అన్న అనుమానంతో కల్గినప్పుడు ఆ కూనలపట్ల జాలి కలుగుతుంది. నల్లమల్ల అడవిలో టైగర్ ఫారెస్ట్ ఉంది. ఇక్కడ పెద్ద పులులు చాలానేఉన్నాయి. ఆ పులులు ఆహారం లేదా నీటి కోసం సమీప గ్రామాల వైపు మెయిన్ రోడ్లవైపు అప్పుడప్పుడు వస్తూ ఉంటాయి. ముఖ్యంగా పులులు పిల్లలను ఈనే సమయంలో మంచి సేఫ్టీ ప్లేస్ చూసుకుంటాయి. అలా గ్రామాల వైపు వస్తూ ఉంటాయి. అదే క్రమంలో నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మడాపురం సమీపంలో పెద్దపులి పిల్లలను ఈనింది. ఒకే కాన్పులో నాలుగు ఆడపులి పిల్లలను కనింది. నెల రోజులు అటు ఇటుగా వాటి వయసు ఉంటుందని నిపుణులు అంచనా వేశారు. ఈ లోపు ఏం జరిగిందో ఏమో తల్లి వేటకు వెళ్లిందో మరి ఎక్కడికి వెళ్లిందో తెలియదు. ఈ నాలుగు పులిపిల్లలు తమకు తోచిన విధంగా ముందుకు నడుచుకుంటూ వెళ్లాయి. నడుచుకుంటూ అవి కాస్త పెద్ద గుమ్మడ పురం గ్రామం సమీపానికి చేరుకున్నాయి. గ్రామస్తులు వాటినిచూసి కుక్కలు పీక్కుతింటాయన్న భయంతో వాటిని కాపాడారు. ఇప్పుడా కూనలను తల్లి వద్దకు చేర్చడం హాట్ టాపిక్ గా మారింది. వాటి తల్లి టీ 108 పులి చెంతకు చేరుతాయా లేక వన్య మృగ సంరక్షణ కేంద్రాల్లోనే బాల్యాన్ని గడుపుతాయా అన్న అంశం ఆసక్తికరంగా మారింది.

నంద్యాల జిల్లాలోని కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మడాపురం గ్రామ సమీపంలో తల్లి నుండి తప్పి పోయిన నాలుగు పులి పిల్లలను ప్రస్తుతం అటిశాఖ అధికారులు ఆత్మకూరుకు తరలించారు. అక్కడి పుశు వైద్య నిపుణులతో వాటికి చికిత్స చేయించారు. ఎండ దెబ్బకు రెండు కూనలు నీరసించి పోగా వాటికి ఓఆర్ఎస్ తాగించారు. తేలికపాటి ఆహారంఇచ్చారు. తరువాత అటవీశాఖ కార్యాలయంకు తరలించారు. తల్లి పులిని కాపాడేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి.సమీప ప్రాంతాలలో టీ-108 పులి అడుగుజాడలు కనిపెట్టేందుకు ఫారెస్టు అధికారులు ముమ్మురంగా గాలింపు చర్యలు చేపట్టారు. అందులో బాగంగా పులి పిల్లలు దొరికిన చుట్టు ప్రక్కల సి.సి.కెమరాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే తిరుపతి నుంచి ప్రత్యేక బృందం ఆత్మకూరు చేరింది. కాగా తల్లిపులిని కనుగోనే ప్రయత్నంలో పిల్ల పులులనుకూడా వెంట తీసుకు వెళ్లడం కొంత ఇబ్బందిగా ఉంది. కాగా ఇక్కడ ఇంకో అను మానం కూడా ఉంది. సదరు తల్లి పులి వేటకు వెళ్లిందా లేక ఏదైనా ప్రమాదంలో పడి పిల్లల వద్దకు రాలేకపోయిందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. మొత్తానికి పులి కూనల వ్యవహారంపై అటవీ అధికారులు వివరాలు తెలిపారు. పులి పిల ల్లను కాపాడేందుకు వెటర్నరీ వైద్యులు వాటికి ఆహారంఅందిస్తూ చల్లనిప్రదేశంలో వాటికి ఏర్పాట్లు చేసి పాలు, సెరిలాక్, ఓ.ఆర్.ఎస్ ఇస్తున్నారని, అయితే ఇందులో రెండు కూనలు ఆహారం సరిగా తీసుకోవడంలేదని అయిన వాటి పరిస్థితి బాగుం దని అధికారులు తెలిపారు. పులి పిల్లలు దొరికిన ప్రాంతం నుండి దాదాపు 200 కి.లో మేర అటివి ప్రాంతం వుందని, ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వీలైనంతలో తల్లి వద్దకు చేర్చేందుకు అన్ని చర్యలు తీసుకంటున్నామని సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వరరావు తెలిపారు.

# మంత్రి రోజాకు ఏఎన్‌యు విశిష్ట మహిళా పురస్కారం




మంత్రి రోజాకు విశిష్టమహిళా పురస్కారం అందజేస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు

### వర్శిటీలో ఘనంగా మహిళా దినోత్సవాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి7, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా మంగళవారం ఎఎన్‌యులో నిర్వహించిన సంబరాల్లో ప్రతీ ఏటా అందించే విశిష్ట మహిళా పురస్కారంను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి ఆర్.కె.రోజాకు ఏఎన్‌యు అందజేసింది. అంగరంగ వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ విశిష్ట మహిళా పురస్కారాన్ని రోజాకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పురస్కార గ్రహీత రోజా మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మహిళలు అన్నింటా సగభాగం ఉన్నారన్నారు. మగవారితో సమానంగా అన్నిరంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఇది కేవలం ప్రచారంలో కాదని వాస్తవరూపం అని వివరించారు. ప్రతీ మహిళా విజయం వెనుక తండ్రిగా, అన్నగా, భర్తగా, పురుషుని ప్రోత్సాహం ఉంటుందని, ఉండాలని ఆకాంక్షించారు. అన్నిటికంటే మానవత్వం చాలా గొప్పదన్నారు. చిన్ననాటి నుండి కష్టపడి ఎదిగిన తనకు చిత్ర పరిశ్రమలో, రాజకీయ రంగంలో తన ఎదుగుదల, అభివృద్ధిని, సాధించిన విజయాలను బేరీజు వేసుకుని నాగార్జున విశ్వవిద్యాలయం విశిష్ట మహిళా పురస్కారం ప్రదానం చేయడం జీవితంలో మరువలేనిదన్నారు. ఇది తనకు చాలా సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఇటువంటి అవార్డులు తీసుకున్న తర్వాత తన బాధ్యత ఇంకా రెట్టింపయ్యిందని పేర్కొన్నారు.

నటిగా, రాజకీయ నాయకురాలిగా తన మూడు దశాబ్ధాల జీవితంలో ఒక మహిళా ఎలా కష్టపడ్డానో అందరికి తెలుసన్నారు. తన కుటుంబంలో ఉన్న నాన్న, సోదరులు, భర్త, కుమారుడు తనను నిత్యం ప్రోత్స హించారని వివరించారు. అలాగే కష్టపడిన ప్రతీ ఒక్కరూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థులు, మహిళలు ఏదైనా ప్రమాదానికి గురైతే దిశ పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఎన్ని చర్యలు తీసుకున్నా కొందరు సైకోల వల్ల మహిళలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. వాటిని అరికట్టేందుకు ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ తనకంటే ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రోజాను ఏఎన్‌యు ఘనంగా సత్కరించిందన్నారు. మహిళలకు ఏఎన్‌యు సముచిత స్థానం కల్పిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని, అధికార యంత్రాంగంలో సగం మంది మహిళలే ఉన్నారని వారిని గౌరవించడం విశ్వవిద్యాలయ బాధ్యతగా పేర్కొన్నారు. ఈ వేడుకలకు మహిళా అధ్యయక కేంద్రం డైరెక్టర్ ఆచార్య కె.వి. శాంతిశ్రీ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి, సమాజంలో ఉన్న పరిస్థితులను అవగాహన చేసుకునేలా వివిధ కార్యక్రమాలు, సదస్సులు అధ్యయన కేంద్రం ద్వారా నిర్వహిసున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఓఎస్‌డి సునీత, ప్రిన్సిపాల్స్ జాన్సన్, ప్రమీళారాణి, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, అధికారులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ముందుగా మహిళలపై నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ ఆకట్టుకుంది. అనంతరం మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు, విద్యార్థినులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు మంత్రి రోజా, వీసి రాజశేఖలు ట్రోఫీలు అందజేశారు.

# మహిళలకు అన్యాయం జరిగితే ప్రభుత్వంసహించదు

### మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళలకు అన్యాయం జరిగితే ప్రభుత్వ సహించదంలేదని మహిళా కమీషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ వ్యాఖ్యానించారు.ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో మహిళలందరికి శుభాకాంక్షలను తెలిపారు.మహిళల ప్రయోజనాల కోసం మహిళా కమీషన్ స్పందిస్తోందన్నారు.సీఎం జగన్ మహిళల భద్రత, రక్షణ, వారు ఆర్థిక సామాజిక రంగంలో నిలద్రొక్కునేందుకు వీలుగా పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు పాలన చూశాం, ఇప్పటి పాలనలో ఆప్యాయంగాపలకరించే సిఎంను చూస్తున్నాం. ఒకప్పుడు పదవులు, పథకాలు అంటే చిల్లర నాణాలు విసినట్లు ఉండేవి కాని ఈ రోజు నోట్ల ప్రవాహంలో, కృష్ణా గోదావరి నదుల ప్రవాహంలా మహిళలు ఎక్కడ చూసినా ప్రవహిస్తున్నారు. ఇది కొంతమందికి నచ్చట్లేదు, పచ్చరంగులు వేసుకుని, పిచ్చి గడ్డాలు వేసుకొని బయలుదేరుతున్నారు. ఆడవారికి అధికారం ఇవ్వడం ఇష్టంలేని వారు, ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలకు అధికారం ఇవ్వడం ఇష్టంలేని వారు ప్రతిపక్షాల పేరుతో రాజకీయంచేయాలని మన ముందుకు వస్తున్నారు. మనమేం చేయాలి. మనకు ఈ స్థానం ఇచ్చినందుకు నీచమైన కుట్రలు చేస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది.

కందుకూరి వీరేశలింగం, రాజారామ్మోహన్‌రాయ్, బిఆర్ అంబేద్కర్, మహాత్మాపూలే'ని మర్చిపోని మనం ఈ రోజున దేశంలోనే లేని విధంగా 50శాతం రిజర్వేషన్లు తీసుకొచ్చిన మన జగన్‌ను మరచిపోతామా, కలలో కూడా జరగదు. మహిళా దినోత్సవాన్ని చాలా మంది ఒకరోజు చేస్తారు. కాని ఇక్కడ నాలుగేళ్లుగా ప్రతి రోజు మహిళా దినోత్సవమే. ఏ పథమైనా ఏ నిర్ణయమైనా మన అక్క చెల్లెమ్మలు అనే ఆరాటపడే సిఎంపై చేస్తున్న కుట్రలు మన మీద జరుగుతున్నవి, మాట్లాడే మాటలు మనపై మాట్లాడే మాటలు. ఇప్పుడు మనం ఒక్కో ఝాన్సీ లక్ష్మిలా, ఒక్కో వీరనారిలా మన ఊళ్లల నిలబడాల్సిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వం గుర్తించే స్థాయిలో మన మహిళలు ఉంటారు.

ఈ మహిళా దినోత్సవాన్ని సిఎం దంపతులకు అంకితం చేస్తున్నాం. మహిళా కమీషన్ ఈ సాధికారతను నిలబెట్టాలని నిరంతరం తాపత్రయ పడుతుంది. మేం మహిళా పార్లమెంట్ నిర్వహించి దిశ బిల్లును కూడా ఆమోదించేశాం. జగన్ పడుతున్న తపనకు అండగా నిలబడాలని మహిళా కమీషన్ కోరుకుంటుంది.



# ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధిస్తాం

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధిస్తామని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. స్థానిక కెబి రెస్టారెంట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన మీడియాతో మాట్లాడుతూ అవినీతిమయ పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి ఎమ్మెల్యేలకు టార్గెట్‌లు పెట్టిమరీ ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలవాలని అనుకుంటున్నాడని,వాలంటీర్ వ్యవస్థను స్వార్ధ రాజకీయాల కోసం వినియోగిస్తుండడం శోచనీయమన్నారు.పట్టభద్రులకే ఓటు హక్కు ఉన్న రీత్యా డిగ్రీ సర్టిఫికేట్ నకిలీదని తేలితే వాలంటీర్లతో పాటు అధికారులు శిక్షలు ఎదుర్కోక తప్పదన్నారు.యువత ఆకాంక్షలు నెరవేర్చడానికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి టిడిపి కట్టుబడి ఉందని,రాష్ట్ర విశాల ప్రయోజనాల రీత్యా తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గంలో పార్టీ తరపున పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌కి,ఉపాధ్యాయుల నియోజకవర్గంలో పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న రమణారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు,శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు,పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట అభివృద్ధి ప్రదాత విశ్వనాథం

**జగ్గయ్యపేట, మార్చి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణాన్ని ఆధునికంగా నిర్మాణం చేయటంలో, అభివృద్ధిపర్చటంలో దివంగత సర్పంచ్ సామినేని విశ్వనాథం వహించిన పాత్ర చిరస్మరణీయమైనదని పలువురు వక్తలు శ్లాఘించారు. మంగళవారం విశ్వనాథం వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్టాండ్, ఎస్‌జిఎస్ కళాశాలల్లోగల విశ్వనాథం విగ్రహాలకు వైసిపి యువజన నేత సామినేని వెంకట కృష్ణప్రసాదు ఆధ్వ ర్యంలో పార్టీ అభిమానులు, కార్య కర్తలు పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. ప్రభుత్వ వైద్య శాలలోని బాలింతలు, గర్భిణీలు, రోగులకు పండ్లు, రొట్టెలు పంచి పెట్టారు. కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర, ఎంపిపి అధ్యక్షులు మార్కపూడి గాంధీ, నాయకులు నంబూరి రవి, ఆకుల బాజి, బత్తుల రామారావు, షేక్ మోహిద్దీన్, గోగుల వెంకయ్య, లాహోరి బద్దునాయక్, చారుగుండ్ల కొండ, పింగళి నరసింహారెడ్డి, ఎస్‌జిఎస్ కళాశాల కార్యదర్శి కల్వకుంట్ల సాయిబాబు, శ్రీకృష్ణదేవరాయ సేవా సమితి అధ్యక్షులు యలమంచి రాజేంద్రప్రసాద్, ముత్యాల శేషు, సలాది సూరిబాబు, గెల్లా పూర్ణచంద్రరావు, కొత్తా పురుషోత్తం, కాశీ కిషోర్, తన్నీరు నాగేంద్ర, తిరుమలరావు, గింజుపల్లి కృష్ణ, దువ్వల రామకృష్ణ, మోరె బాబి, శేషం ప్రసాదు, తాళ్ళూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ప్రభుత్వవైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెడుతున్న వైఎస్సార్సీ యువజన నేత సామినేని వెంకటకృష్ణప్రసాదు, నాయకులు

# సభ్యతతో కూడిన భాషపై రాజకీయ నాయకులకు శిక్షణ అవసరం

### - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, మార్చి 7, ప్రభాతవార్త :** నేటి సమాజంలో కొందరు రాజకీయ నాయకులు ఉపయోగిస్తున్న భాష దారుణంగా ఉంటోందని, సభ్యత-సంస్కారంతో కూడిన భాషను ఉపయోగించేందుకు అటువంటి నాయకులు ఉపాధ్యాయుల వద్ద శిక్షణ పొందితే బాగుంటుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో జెఆర్‌సి విద్యా సంస్థల ఆధ్వర్యంలో శుభమస్తు వేడుకల మందిరంలో మంగళవారం జరిగిన కళాశాల విద్యార్థుల వీడ్కోలు (ఫేర్వెల్) వేడుకలో ముఖ్య అతిధిగా పాల్గొన్న రాజగోపాల్ విద్యార్థులనుద్ధేశించి ప్రసంగిస్తూ చక్కని భాషను మాట్లాడటం, వ్యక్తిత్వ నిర్మాణంలో శ్రద్ధ చూపటం, సామాజిక సేవల్లో భాగస్వాములు కావటం యువతకు అవసరమన్నారు. తాను రాజకీయ వేదికలపై ఇచ్చే ప్రసంగాల కంటే విద్యాసంస్థలకు వెళ్ళిన సందర్భాల్లో ఉపాధ్యాయులతో, విద్యార్థులతో మాట్లాడేందుకు ఎక్కువ ఇష్టపడతానన్నారు. మంచి ఉపాధ్యాయులతో ఉత్తమ సమాజం నిర్మాణం అవుతుందని తాను భావిస్తున్నానన్నారు. చదువుతోపాటు ప్రతి ఒక్కరూ జీవితంలో క్రమశిక్షణ కలిగి ఉండాలని, మనసా వాచా కర్మణా వాటిని త్రికరణ శుద్ధిగా పాటించాలని సూచించారు. అలాగే ఆరోగ్యం విషయంలో కూడా జాగ్రత్తపడాలని, నేడు చిన్న వయసులోని వారు కూడా గుండెపోటుకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులు నిరంతరం సమాజాన్ని పరిశీలిస్తూ ఉండాలని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఏవిధంగా పరిపాలన చేస్తున్నాయి, ఏఏ రంగాలపట్ల ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాయి అనేది గమనించి అవసరమైనప్పుడు ప్రభుత్వాలకు తమ సూచనలను లేఖగా రాయవచ్చునన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు కలలు కనటం గొప్పకాదని, వాటిని నెరవేర్చుకునే ప్రయత్నం అవసరమని అన్నారు.

జెఆర్‌సి విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల బోధన స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తద్వారానే ఈసంస్థలు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నాయని అభినందించారు. ఉత్తమ ఫలితాలతో ప్రతిభ చూపిన విద్యార్థులను జెఆర్‌సి విద్యార్థులకు యాజమాన్య ప్రతినిధులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. కాగా కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ శ్రీరాం సుబ్బారావు, కళాశాల ఛైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి, కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్, ప్రిన్సిపల్స్, వైస్ ప్రిన్సిపల్స్ జూటూరి వెంకటేశ్వర్లు (అబ్బులు మాష్టారు), కొల్లా నాగరమేష్, జల్లా తిరుపతిరావు, పి సుధీర్‌కుమార్, రాజు, రంగాపురం నాగేశ్వరరావు, అప్పన ఉదయభాస్కర్, చౌడవరపు రమేష్, పెనుగొండ సతీష్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో సుప్రీం కోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయానికి అతిధుల తాకిడి పెరుగుతుంది. ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణపూజలు,కాలసర్పదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. దేశస్థులే కాకుండా విదేశాలకు సంబంధించిన సెలబ్రిటీలు కూడా ఈ పూజలను జరిపించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సుప్రీంకోర్టు జడ్జి పంకజ్ మిథల్,కనిక్ మిథల్ కుటుంబసభ్యులతో విచ్చేసారు.ఈ సందర్భంగా వారికి దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ వి కె సాగర్‌బాబు స్వయంగా దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం చెప్పారు. సుప్రీం జడ్జి ఇక్కడ కు రాగానే ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు.వెంటనే అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్,ఎఇఓ సతీష్‌మాలిక్‌లు సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో ఏర్పాటు చేసారు. శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేద పండితులతో ప్రత్యేకాశీర్వచనాలు ఏర్పాటు చేసారు. స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలను అందించారు.వారికి స్వాగతంచెప్పిన వారిలో స్థానిక న్యాయస్థానాలకు చెందిన సీనియర్ సివిల్ జడ్జి బేబీరాణి, అడిషనల్ జూనియర్ జడ్జి జై కృష్ణప్రియ ఉన్నారు. ఆలయ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, ఎపిఆర్ఓ శ్రీనాథ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం, హరియాదవ్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# విద్యార్థుల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### అధికారులకు ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర ఆదేశాలు

**సచివాలయం, మార్చి7, ప్రభాతవార్తః** గిరిజన విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడిక రాజన్న దొర హెచ్చరించారు. రాష్ట్ర సచివాలయంలో మంగళశారం అధికారులతో నిర్వహించిన సమావేశంలో అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాలను పరిరక్షించడానికి గతంలో ఉన్న ఏఎన్ఎంల సేవలను



పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 590 మంది ఏఎన్ఎంలను నియమించడంతో పాటు ఆయా పాఠశాలల పరిధిలోని సచివాలయాల్లో ఉండే ఏఎన్ఎంలతో గిరిజన విద్యార్థులకు ముందుగా మ్యాపింగ్ చేయించాలని సూచించారు. గిరిజన విద్యాసంస్థలో భద్రత కోసం సీసీ కెమెరాలు అవసరమైన చోట ఏర్పాటు చేయాలన్నారు. 10వ తరగతి పరీక్షల్లో గిరిజన విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. చింతపల్లిలోని ఎస్టీ డిగ్రీ కళాశాలకు అవసరమైన సదుపాయాలు, సీతంపేటలోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు భవనాలను నిర్మించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే, అడిషనల్ డైరెక్టర్ రవీంద్రబాబు, జీసీసీ ఎండీ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అదాని కంపెనీలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారించాలి




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ.

### విశాఖ స్టీల్‌ను డంపింగ్ యార్డ్‌గా మార్చేస్తారు

### సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 7 ప్రభాతవార్త:** అదాని కంపెనీ వ్యవహారాలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ చేపట్టాలని,ఆ వివరాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందుంచాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెబి ఇంతకాలం నిద్రపోయి ఇప్పుడు మేల్కొనిందని ఎద్దేవా చేశారు.కమిటీ ప్రకటించగానే అదాని కంపెనీ స్వాగతం పలకడంలోనే అర్థం చేసుకోవచ్చున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను అమ్మాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కొన్నా స్క్రాప్ కింద అమ్మి వేసి 30వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని డంపింగ్ యార్డు కింద మార్చి వేస్తారని గేలిచేశారు.గ్యాస్ ధర కాంగ్రెస్ ప్రభుత్వం 400 చేసిందని కొబ్బరికాయ కొట్టిన మోడీ..నేడు 12 వందలు చేసిన దానికి కొబ్బరికాయ ఎక్కడ కొట్టాలని నిలదీశారు.ఏప్రిల్ 14 నుండి మే 1 వరకు చేపట్టిన 'మోడీ హఠావో దేశ్ బచావో' అనే నినాదంతో దేశవ్యాప్తంగా పాదయాత్రలు చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

ఎన్నికల కమిషన్ నియామకంపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నిర్ణయాన్ని తాము స్వాగతిస్తున్నామన్నారు. గతంలో లాగా కాకుండా ప్రధానమంత్రి ప్రతిపక్ష నేత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయాన్ని తీసుకోవడం మంచిదన్నారు. విశాఖ సమ్మిట్ ఒక నాటకమని, జగన్ పాలన ఓ సంవత్సరంలో ముగుస్తుందని, మూడేళ్ల క్రితం ఎందుకు పరిశ్రమలను ఆహ్వానించలేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలోని అమరరాజ లాంటి దిగ్గజ కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరలిపోయే స్థితికి తీసుకొచ్చిన జగన్..కొత్త పరిశ్రమలను ఎలా తీసుకురాగలడో చెప్పాలన్నారు. చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు లోకేష్ చేస్తున్న పర్యటనలను అడ్డుకోవడం చూస్తుంటే జగన్‌లో ఏదో తెలియని భయం పుట్టినట్లు ఉందని అన్నారు.అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి వర్గ సభ్యుడు పి.హరినాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని విమర్శించారు.స్థానిక సంస్థల ఎమ్మెల్సీ లో తమకే ఆధిపత్యం ఉందని తెలిసీ ప్రతిపక్షాలను కనీసం నామినేషన్ కూడా వేయకుండా చేయడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు. పట్టభద్రులతో పాటు ఉపాధ్యాయుల ఓట్లలో సైతం దొంగ ఓట్లు చేర్పించి ఎలాగైనా గెలవాలని చూడటం సిగ్గుచేటన్నారు.ఎన్నికలకు ముందు జగన్ చేసిన వాగ్దానాలలో సిపిఎస్ రద్దు,జాబ్ క్యాలెండర్ వంటి హామీల ఊసే లేదన్నారు.కొత్త ప్రాజెక్టులు చేపట్టకపోగా,పెండింగ్‌లో ఉన్న పాత ప్రాజెక్టులను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని ధీత్కరించారు.ఈనెల 15 లోపు టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించుకుంటే..ఉగాది నాటికి లబ్ధిదారులతో కలిసి తాము ఆక్రమించుకుని గృహప్రవేశాలు చేయిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు ఎ.రామానాయుడు,జిల్లా కార్యదర్శి పి.మురళి,జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ,కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉద్యాన విశ్వ విద్యాలయంలో
# అలంకరణ పువ్వులపై అంతర్జాతీయ శిక్షణ
### హాజరు కానున్న బంగ్లాదేశ్ ప్రతినిధుల బృందం

**తాడేపల్లిగూడెం,మార్చి07,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెం లోని డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమానికి వేదిక కావడం విశేషం. బంగ్లాదేశ్ ప్రభుత్వ సౌజన్యంతో ఆ దేశానికి చెందిన పది మంది ప్రతినిధులు బృందం "అలంకరణ పువ్వులు-విలువ ఆధారిత ఉత్పత్తుల తయారి" అనే అంశంపై ఉద్యాన విశ్వ విద్యాలయంలో తొమ్మిది రోజుల శిక్షణా కార్య క్రమం జరగనుంది. ఈ బృందంలో బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రణాళిక ఉప కార్యదర్శి, బంగ్లాదేశ్ ప్రభుత్వ వాణిజ్య విభాగ అధికారి, మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఉన్నారు. ఈ నెల 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు తొమ్మిది రోజులు పాటు యూనివర్శిటీ కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన కళాశాల, పూల శాస్త్ర విభాగం సమన్వయంతో ఈ అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 8వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు కె.వి.కె.ట్రైనింగ్ హాల్ లో ప్రారంభమయ్యే కార్యక్రమానికి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ తోలేటి జానకిరామ్ హాజరు కానున్నారు. ఈ తొమ్మిది రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా కడియం నర్సరీల సందర్శన, తిరుపతి ఉద్యాన పరిశోధనా స్థానం లోని నైపుణ్య శిక్షణా కేంద్రం సందర్శన ఉంటాయి. వాడిన పువ్వులను వ్యర్థాలుగా పారవేయకుండా సరైన విధానంలో ప్రాసెసింగ్ చేసి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం, మేలైన యాజమాన్య పద్ధతులు నిర్వహించడం, మార్కెటింగ్ తదితర అంశాల పై శిక్షణ ఉంటుంది. ఉద్యాన విశ్వ విద్యాలయం డీన్ ఆఫ్ హార్టికల్చర్ డాక్టర్ ఎ.ఎస్.పద్మావతమ్మ, పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎల్.నారం నాయుడు, విస్తరణ సంచాలకులు డాక్టర్ ఈ.కరుణశ్రీ లు అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమానికి సమన్వయకర్తలుగా వ్యవహరిస్తారు. చేమంతి పువ్వులలో 10 నూతన రకాలను, లిల్లీ పువ్వుల లో 4 హైబ్రిడ్ రకాలను, చైనా యస్టర్ పువ్వులలో 6 రకాలను, గ్లాడియోలస్ పువ్వులలో 10 నూతన రకాలను అభివృద్ధి చేసి, గత రెండున్నరేళ్లుగా డాక్టర్ వై.ఎస్.ఆర్.ఉద్యాన విశ్వ విద్యాలయం విద్య, పరిశోధనా కార్యక్రమాలకు అద్భుతమైన నాయకత్వం అందిస్తున్న ప్రఖ్యాత పూల శాస్త్రవేత్త, యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జానకిరామ్ ఆలోచనతో చేపట్టిన "పుష్ప ప్రసాదం", నైపుణ్య శిక్షణ తదితర కార్యక్రమాలు బంగ్లాదేశ్ లోని "షేక్-ఏ-బంగ్లా వ్యవసాయ విశ్వ విద్యాలయం", "సొసైటీ ఫర్ బ్రైట్ సోషల్ సర్వీసెస్" ను ఆకర్షించి బంగ్లాదేశ్ ప్రభుత్వ సహకారంతో ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరు కానున్నారు.

# 'మానమ్మకం నువ్వేజగన్' విజయవంతం చేయాలి!
### శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి





**శ్రీకాళహస్తి,మార్చి 7 ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమమే ప్రధాన లక్ష్యంగా నిరుపేదలను ఆదుకుంటూ మహిళలను మహారాణులు చేస్తూ ప్రతి కుటుంబానికి ఆర్థికంగా బలోపేతం చేస్తున్న యువ నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందిస్తున్నారని మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు, పక్కాగృహపథకం, ఇతరత్రా పథకాల వల్ల లబ్ధిపొందుతున్న వారి అభ్యున్నతికి సంబంధించి విస్తృతస్థాయిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శాసనసభ్యుడు మండల కన్వీనర్లు,సచివాలయ కన్వీనర్లు, గృహసారధుల అవగాహన సదస్సులో పిలుపు నిచ్చారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసారు.మా నమ్మకం నువ్వే జగన్'ను విజయవంతం చేయాలి! ప్రభుత్వం చేపడుతున్న విన్నూత్న పథకాలకు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. అయితే మనం చేస్తున్న మంచిపనిని అందరికి తెలిసేలా తెలియజేయాలని ఆయన తెలిపారు.నవతర్నాల పథకాన్ని సూపర్ సక్సస్ చేసారు.అలాగే ఏ నాయకుడు నిరుపేదలను ఆదుకోని విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 25వేల ఇళ్ళను అందించుటకు సాక్షాత్తు ముఖ్యమంత్రియే వచ్చారని ఎంఎల్ఏ వివరించారు ఇక గడప గడపకు మన ప్రభుత్వం పర్యటనలను శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు సంబరాలుగా జరుపుకున్నారు. మన పార్టీ మీద ప్రజలకు ఎనలేని గుర్తింపు ఉంది. అయితే కొందరు ఇతర పార్టీల నాయకులు మన పార్టీ మీద బురదచల్లుతూ తమ పబ్బం గడుపుకొనుటకు ప్రయత్నిస్తున్నారు.అయితే వారి ప్రయత్నాలనుతిప్పి కొట్లాలని ఈ నేపధ్యంలో ఈ నెల 18నుంచి జగనన్న రూపొందించిన మరో విన్నూత్న ప్రచారం,అవగాహన కార్యక్రమాలు "మా నమ్మకం నువ్వే జగనన్నా' కార్యక్రమాలను అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ప్రతి లబ్ధిదారుని ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాల స్టిక్కర్లను వారి గృహాల తలుపులకు అతికించాలని వారి అభిప్రాయాలను సేకరించాలని సూచించారు.అలాగే గత ప్రభుత్వం జన్మభూమి కమిటిల పేరుతో తెలుగుదేశం నాయకులు ఎలా జేబులు నింపుకున్నారో ప్రస్తుతం మన ప్రభుత్వ పాలనలో ఎంత పారదర్శకతతో అమలు జరుగుతున్నాయో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.మళ్ళీ అధికారం కోసం వెంపర్లాడుతున్న గత పాలకుల దమననీతిని ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం వాలంటీర్ల ద్వారా ఎలా పొద్దుపొడవక ముందే ఒకటవ తేది ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయో తేడాలను ప్రజలు తెలుసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.జగనన్న అమలు చేస్తున్న పథకాలు,అభివృద్ధి దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను వివరించాలని సూచించారు.వాలంటీర్ల వ్యవస్థ ద్వారా సుమారు 6లక్షల మందికి ఉద్యోగవకాశం కల్పించిన ఘనత సిఎందే అని విద్యావంతులకు కూడా వివరించాలని మధుసూధనరెడ్డి సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో జడ్‌పిటిసి సూబ్బారెడ్డి, మాజీ మార్కెటింగ్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, వడ్లతాంగళ్ బాలాజి ప్రసాద్‌రెడ్డి,ఎంపిటిసి గోవిందరెడ్డి, ఊట రమేష్, మునిరత్నం, గోపి గౌడ్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 30 శాతం తగ్గిన వంట నూనె ధరలు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** హోలీ, మహిళా దినోత్సవం సందర్భంగా వంట నూనెల ధరలు దిగొచ్చాయి. పండుగల సందర్భంగా వంట నూనెలకు డిమాండ్ పెరిగినప్పటికీ ధరలు మాత్రం తగ్గాయి. వంట నూనె ధరలు ఏకంగా 30 శాతం రేట్లు తగ్గాయి. ఆవాల నూనె లీటరు 165 రూపాయల నుండి 170 రూపాయలకు పెరగ్గా, ఇప్పుడు అది తగ్గి 135 రూపాయల నుండి 145 రూపాయల మధ్య పలుకుతోంది. ఇక రిఫైన్డ్ సోయాబీన్ వంట నూనె ధర 115 రూపాయలకు పడిపోయింది. సన్ ఫ్లవర్ ఆయిల్ రేటు 120కు తగ్గింది. కాగా గత వారం క్రితం వంట నూనెల ధరలు మరోసారి పెరిగాయి. కేవలం నెల రోజుల వ్యవధిలోనే వేరుశెనగ నూనె ధర లీటరుకు 15 రూపాయల నుండి 20 రూపాయలకు పెరిగింది. ఈ నెల 26వ తేదీ నాటికి వేరుశెనగ నూనె లీటరుకు 180 రూపాయలకు చేరింది. పామాయిల్ ధర లీటరుకు 3 రూపాయల నుండి 5 రూపాయల వరకూ ఎగబాకి ప్రస్తుతం 104 రూపాయలకు చేరుకుంది. ఇక పొద్దుతిరుగుడు నూనె లీటరుకు 135 రూపాయల వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

## రథోత్సవంలో అపశ్రుతి
# తప్పిన పెనుప్రమాదం

**బిట్రగుంట,మార్చి7,ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి రదోత్సవంలో మంగళవారం రాత్రి అపశృతి చోటుచేసుకుంది కొండబిట్రగుంటనుండి బయలుదేరిన రథం పాతబిట్రగుంట గ్రామంలో ఊరేగింపు పూర్తయిన అనంతరం తిరిగి వస్తుండగ కొండబిట్రగుంట పొలిమేర్లకు వచ్చేసరికి రోడ్‌మలుపులో రథం అదుపుతప్పింది.రథం కుండి వైపున వున్న ముందుచక్రం ప్రక్కనేవున్న కాలువలోకి దిగడంతో రథం అదుపుతప్పి నేలకువాలింది.రథం పూర్తిగానేలకొరగడంతో రథంలోని భక్తులు, అర్చకులు తృటిలో ప్రమాదంనుంచి బయటపడ్డారు.దీంతో ఈప్రాంతమంతా తీవ్రభయాందోళనలకు గురైనారు రథాన్ని



పైకిలేపేందుకు జె.సి.బి సాయంతో కృషిచేస్తున్నారు.కాగా ఈసంఘటన భక్తులను తీవ్రమనోవేదనకు గురిచేసింది.

# వేటగాళ్ల ఉచ్చులో పడి మృత్యువుతో పోరాడిన వన్యప్రాణి మృతి

**రాజవొమ్మంగి, మార్చి 7, ప్రభాతవార్త** వేటగాళ్ళ ఉచ్చులోపడి నడుమప్రాంతంలో తీవ్రంగా కోసుకునిపోయి నడవలేని స్దితిలో ఉన్న వన్యప్రాణి (దుప్పి)ని సోమవారం అటవీశాఖ సిబ్బంది వైద్యసేవలకు తరలించి అనంతరం అటవీశాఖ అధికారుల సంరక్షణలో ఉంచారు. మంగళవారం ఆవన్యప్రాణి మృత్యువుతో పోరాడి చివరకు ప్రాణాలను విడిచింది. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గ్రామ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమపాఠశాల ఎదురుగా సోమవారం మధ్యాహ్నం 516 ఈ జాతీయ రహదారి ప్రక్కనే వేటగాళ్ళ ఉచ్చు వైర్లు వలన తీవ్రంగా కోసుకొని పోయి నడవలేని స్థితిలో ఉన్న వన్యప్రాణిని అటవీశాఖ సిబ్బంది జెడ్డంగి పశువైద్యశాలకు తరలించారు. వైద్యసేవలు తదుపరి ఉర్లాకులపాడు అటవీ నర్సరీ వద్ద దుప్పిని అటవీశాఖ సిబ్బంది సంరక్షణలో ఉంచారు. మంగళవారం ఉదయం వన్యప్రాణి చనిపోయింది. దుప్పి మృతదేహానికి రాజవొమ్మంగి మండల పశువైద్యాధికారి డా.సిహెచ్.తరుణ్ పోస్ట్‌మార్టమ్ చేసారు. తీవ్రంగా రక్తం పోవడంతో షాక్‌కు గురై దుప్పి చనిపోయిందని డా.సిహెచ్. తరుణ్ తెలిపారు. సెక్షన్ ఆఫీసరు బాలాజీ శవపంచనామాను నిర్వహించారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం దుప్పి మృతదేహాన్ని అటవీ ప్రొడక్షన్ సిబ్బంది అటవీనర్సరీ ప్రక్కనే ఖననం చేసారు. వన్యప్రాణి మృతిని అనుమానాస్పదంగా (యుడిఓఆర్) రంపచోడవరం డివిజనల్ అటవీశాఖాధికారి నరేంద్రకు నివేదికను ఇస్తున్నట్లు రాజవొమ్మంగి రేంజర్ మడకం అబ్బాయిదొర ప్రభాతవార్తకు తెలిపారు. అధికారులు ఆదేశాలు ప్రకారం వన్యప్రాణి మృతిపై విచారణ జరుపుతామని రేంజర్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో సెక్షన్ ఆఫీసరు బాలాజీ, డా.సిహెచ్.తరుణ్, బీట్ ఆఫీసరు కె.అప్పారావు, తోలాటి దుర్గాప్రసాద్, ప్రొడక్షన్ సిబ్బంది చిట్టిబోయిన కుమార్, వీరంరెడ్డి కాశీ, మిరియాల శ్రీను, బోనెం కృష్ణ, కె.భూలోకం తదితరులు విధులను నిర్వహించారు.



# అంతర్జాతీయ స్థాయిలో విద్య
### నైపుణ్య, సృజనాత్మక రంగాల్లో రాష్ట్ర యువత ప్రపంచస్థాయి గుర్తింపునకు చర్యలు : సిఎం జగన్

**విజయవాడ, మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్దాయిలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్దల్లో చదువును అందించే దిశలో చర్యలు తీసుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు.ప్రపంచస్దాయిని ఆకర్షించే దిశలో విద్యారంగంలో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు.నైపుణ్య,సృజనాత్మక రంగాల్లో ప్రపంచస్దాయిలో రాష్ట్ర యువతకు గుర్తింపు తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారుపాథమిక విద్యాస్దాయి నుంచి ఉన్నత విదా య్స్దాయి వరకు విప్లవాత్మక సంస్కరణలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.దేశంలోనే ఒక ప్రతిష్టాత్మకంశంగా మనం గిరిజన విశ్వవిద్యాలయాన్ని కార్యచరణలోనికి తీసుకుని వస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాలతో పాటుగా ప్రైవేటు విద్యాసంస్దల పనితీరును మారుస్తామన్నారు.నిబంధనలకు విరుద్ద విధానాలను పాటించే ప్రైవేటు విద్యాసంస్దలపై చర్యలు తప్పవన్నారు. ప్రైవేటు కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలు,ఉండాల్సిన సిబ్బంది లేకపోతే గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల ప్రకారం కన్వీనరు కోటాలో పేదల పిల్లలకు సీట్లు వస్తాయన్నారు.వారికి ప్రభుత్వమే ఫీజు రియింబర్సుమెంటు కింద ఫీజులు ప్రభుత్వమే చెల్లిస్తోందన్నారు.ఈ ప్రైవేటు విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తున్న కోర్సుల ప్రకారం ఎన్‌బిఎ.ఎన్ఏసీ- న్యాక్ గుర్తింపు కుడా ఉండాలన్నారు..ఐటిటి తిరుపతి,ఐఐఎస్ఈఆర్ తిరుపతి,ఐఐఎం విశాఖ,ఎన్ఐటీ తాడేపల్లిగూడెంల్లో పనుల ప్రగతిని సీఎం జగన్ అధికారుల ద్వారా తెలుసుకున్నారు.ఆయా విశ్వవిద్యాలయాలు.విద్యాసంస్దలకు వెళ్ళే రహదారులు,డ్రైనేజీ, పారిశుద్యం, విద్యుత్తు కనెక్షన్ వంటి వాటిలో సమస్యలు లేకుండా చూడాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అనంతపురం కేంద్రీయ విశ్వవిద్యాలయం పనుల తీరును సీఎం జగన్‌కు అధికారులు వివరించారు.మనం అనేక ప్రణాళికలను రూపొందిస్తామన్నారు.వాటిని అందరికి తెలియ జేస్తాము,నిధులు సమీకరించుకుంటామన్నారు.అయితే కార్యచరణలో ఆలస్యం జరుగుతుందన్నారు.అదే జరుగకూడదన్నారు.మనం నిర్దేశించిన వ్యవధిలో అదే ప్రణాళికైనప్పటికి,కార్యచరణకు రావడం పూర్తి కావడం జరిగిపోవాలన్నారు.అప్పుడే మన కార్యదక్షతను ప్రజలు గుర్తిస్తారన్నారు.మనపై విశ్వసనీయత పెరుగుతుందన్నారు.ప్రతి వ్యవస్దలో అభివృద్ధి అంశాల్లో ప్రత్యామ్నయం ఉండాలన్నారు. విద్యార్దులపై ఉద్దేశపూర్వకంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా బోధన సాగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉపాధా యయులు,అధ్యాపకవర్గాలకు ఆదేశించారు.కోవిడ్ కారణంగా వృధా అయిన కాలాన్ని సర్దుబాటు చేసే క్రమంలో విద్యార్దులను మానసికంగా ఇబ్బంది పెట్టకూడదన్నారు. విద్య వికాసానికి దారి తీయాలే తప ్ప ట్రెస్‌కు లోను చేసేదిగా ఉండకూడదన్నారు.విద్యార్దులు ఒత్తిడితో సతమతం అయ్యేపరిస్ ్దతులు వద్దన్నారు.చదువులు ఆనందంగా సాగాలన్నారు.అంతే తప్పించి విద్యార్దులను మనోవ్యధకు గురిచేసేవిగా ఉండకూడదన్నారు. ఉన్నత విద్యపరంగా ఇప్పటి వరకు మనం అనేక సంస్కరణలు చేపట్టామన్నారు.అటానమస్ కళాశాల్లో ఇక అవినీతి,అక్రమాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టామనా ్నరు.జెఎన్‌టియూల పరిధిలోనే ప్రశ్న పత్రం రూపొందించే విధానం అమలులోకి తెస్తున్నామన్నారు.అటానమస్ కళాశాలల్లోనే ప్రశ్నా పత్రం చేసే విధానం విద్యార్దులను ఇబ్బందులు పెడుతున్న పరిస్దితులు ఇక ఉండకూడదనా ్నరు.విద్యారంగంలో ఉపాధి అవకాశాలను పెంపొందించే రీతిలో పాఠ్యప్రణాళిక అమలు తదితరంశాలపై సీఎం జగన్ అధికారులకు కీలకాదేశాలను జారీ చేయడంతో పాటు ఆయా కార్యక్రమాల కార్యచరణపై ప్రగతి నివేదికలను కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగంలో మౌలికమార్పులు తీసుకుని వస్తుంది.అంగన్ వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా రూపాంతరం చేసి,అక్కడ నుంచి పాఠశాల,ఉన్నత పాఠశాల,కళాశాలు,ఇతర ఉన్నత విద్యారంగాల్లో అనుహ్యామార్పులు తీసుకుని వస్తోంది.పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక్కటి తప్పనిసరిగా ఉండే విధంగా కొత్తగా 16 వైద్యకళాశాలను నిరి ్మస్తోంది.ఇందులో భాగంగానే గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటవుతుంది.ఇందుకు సంబంధించి అనుకున్న పనులన్ని సమయానికి ట్రైబల్ యూనివర్శిటి పూర్తి కావాలన్నారు.ఈ సందర్భంగా ఎప్పటికప్పుడు విద్యారంగ అంశాలపై సీఎం జగన్ పర్యవేక్షణ నిర ్వహిస్తున్నారు.క్షేత్రసా ్దయిలో ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ఆయన తెలుసుకుంటున్నారు.ఈ దిశలో సీఎం జగన్మోహనరెడ్డి పాలిటెక్నికల్ కోర్సుల్లో కొత్త వాటిని అమలులోకి తీసుకుని రావాలనా ్నరు.ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి పెడుతూనే,కోర్సుల ఇంటిగ్రేషన్ చేయాలన్నారు.ఇంజినీరింగ్ కోర్సులతో పాటుగా వెటర్నరీ,.అగ్రికల్చర్ కోర్సులను అవసరాలకు అనుగుణంగా ఇంటిగ్రేషన్ చేసే విధంగా మార్గదర్శక ప్రణాళికను సత్వరం రూపొందించాలన్నారు.ఉద్యోగాల కల్పన కేంద్రాలుగా పాలిటెక్నిక్ కాలేజీలను తీర్చిదిద్దాలన్నారు.ఈ తరం టీనేజీ యువత మంచి సృజనాత్మకతను కలిగివుంటున్నారన్నారు.తగిన శిక్షణ,నిపుణతను సానబడితే నూతన ఆవిష్కరణలను చేయగలిగే దిశలో ఉన్నారన్నారు.ఈ విషయంలో మన రాష్ట్ర యువత ముందంజన ఉంటుందన్నారు.వారిలోని ఇన్నోవేటీవ్ క్యారెక్టరును వెలుగులోకి తీసుకుని వచ్చే విధంగా పాఠ్యంశాలు,కార్యచరణ ప్రణాళిక ఉండాలన్నారు.

మనం అనుకున్నట్లు పాలిటెకి ్నకల్ కాలేజీలు ఎంప్లాయిమెంట్ ఓరియేంటేడ్‌గా ఉండాలంటే జాతీయంగాను,అంతర్జాతీయంగా వస్తున్న మార్పులను అందిపుచ్చుకోవాలన్నారు.అందుకు అనుగుణంగా కొత్త కోర్సులను రూపొందించాలనా ్నరు.ఇవి స్దానిక అవసరాలకు అనుగుణంగా మార్పుచేసినవై ఉంటే మరింత మంచిదన్నారు.నైపుణ్యాలను మెరుగుపర్చడానికి ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక స్కిల్ డెవలెప్‌మెంట్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు..ఇది వరకే పాలిటెక్నిక్,ఇంజినీరింగ్ వంటి కోర్సులను పూర్తి చేసిన వాళ్ళ ప్రతిభకు అక్కడ మరింత మెరుగులు పెడతారన్నారు.



## గృహసారథులే వైకాపా రథసారథులు
### - రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు

**సత్తెనపల్లి, మార్చి 7 ప్రభాతవార్త :** అధికారంలోకి వచ్చిన రెండేళ్ళలోనే 90 శాతం హామీలను అమలు చేసి మా నమ్మకం నువ్వే జగన్ అని ప్రజల విశ్వాసాన్ని వారి ఆశీర్వాదాలను పొందుతున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి స్ఫూర్తితో మనందరం పని చేయాలని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం లంకెలకూరపాడు, నార్నెపాడు, పలుదేవర్లపాడు, చాగంటివారిపాలెం, ముప్పాళ్ళ, గోళ్ళపాడు, కుందురువారిపాలెం సచివాలయ సమన్వయకర్తలు, గృహసారథుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఏ పార్టీకి లేనంత బలమైన వ్యవస్థ మనకు ఉందన్నారు. మీరందరూ సమిష్టిగా చిత్తశుద్ధితో పని చేస్తే అధికారం మళ్ళీ మనదేనన్నారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు, న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటినుంచే ఎన్నికలకు సిద్ధమయ్యేందుకు పార్టీ పరిపుష్టికి గృహసారథులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించారన్నారు. ఇప్పటినుంచి తరచూ మీతో సమావేశాలు అవుతూనే ఉంటామని, పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను, మీ విధుల్ని బాధ్యతలను మీకు గుర్తు చేస్తూనే ఉంటామన్నారు. ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల పట్ల అత్యధిక మంది ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారూరి పద్మ, జెడ్పీటీసీ సభ్యులు శిరిగిరి చంద్రకళ, స్థానిక సర్పంచ్ మోర్తాల వెంకటరమణారెడ్డి, నాయకులు ఎంజెఆర్ లింగారెడ్డి, శిరిగిరి గోపాలరావు, జెసిఎస్ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, నక్క శ్రీనివాసరావు, సర్పంచ్ కిక్కురు రామిరెడ్డి, కుందురువారిపాలెం సర్పంచ్ సైకం వెంకటప్పారెడ్డి, ముప్పాళ్ళ సర్పంచ్ మెడపలిమి సతీష్, పీలా లక్ష్మణ్, ఎంపిటిసి మలిరెడ్డి, ప్రభాకరరెడ్డి, చిన్న రాయన్న, మేడ రమణ, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## వైజ్ఞానిక ప్రదర్శనల ద్వారా సృజనాత్మకత
### --శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం నూతలపాటి అంజయ్య

**గుంటూరు కల్చరల్, మార్చి 7,ప్రభాతవార్త :** విద్యార్థుల్లో పరిశీలన తత్వం,ప్రశ్నించే అలవాటు ద్వారా నూతన ఆవిష్కరణకు నాంది పలుకుతాయని పిల్లల్లో అటువంటి సృజనాత్మకత ఆలోచనలకు శ్రీచైతన్య విద్యాసంస్థలు పూర్తిగా సహకరిస్తాయని శ్రీచైతన్య విద్యాసంస్థల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ నూతలపాటి అంజయ్య పేర్కొన్నారు.శ్రీచైత్న్య విద్యాసంస్థల అంతర్ పాఠశాలల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా స్థానిక అమరావతి రోడ్డు ఠాగూర్ రైస్‌మిల్లు వద్ద గల శ్రీచైతన్య పాఠశాలలో రెండవ తరగతి చదివే విదా ్యర్థి మేడా మురళీ మనోహర్ కిడ్నీల పనితీరు విధానంపై నమూనాను తయారుచేసి స్వయంగా వివరించడం ద్వారా రెండవ బహుమతి సాధించడంతో పాటు వెండి పురస్కారంతో పాటు ప్రశంసాపత్రాన్ని ముఖ్యఅతిథి డాక్టర్ ఈ విజయ సుభాషిణి చేత అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.రాధిక,డీన్ రంజిత్,స్వాతి, ఉపాధ్యాయులు,తదితరులు పాలొ ్గన్నారు.

## మేలు జరిగితేనే ఓటేయమన్న ఏకైక సీఎం జగన్

**గుంటూరు కలెక్టరేట్, మార్చి 07,ప్రభాతవార్త :** మేలు జరిగిందని భావిస్తేనే తమకు ఓటేయండని ప్రజలను ధైర్యంగా కోరిన మొట్టమొదటి ముఖ్యమంత్రి జగన్ అని శాసనమండలి సభ్యులు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయ పర్యవేక్షకులు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు.సీఎం జగన్ ఆదేశాల మేర గుంటూరు పశ ్చిమ నియోజకవర్గంలో పరిధిలోని పట్టాభిపురం మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూఘర్ కమ్ షాదీఖానా, వెనకున్న మున్సిపల్ స్థలంలో స్వయంగా ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఇస్లామిక్ కౌన్సిల్ సెంటర్,ఇస్లామిక్ లైబ్రరీ,దారుల్‌ఖజ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది.స్థానిక ఎమ్మెల్యే మద్దాళి గిరి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ నమ్ముకున్న నాయకుడు,సిద్ధాంతం కోసం ఎత్తిన జెండా దించని నైజం ముస్లీం మైనార్టీల సొంతమని అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు.ఎమె ్మల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిన్న ప్రేమించడమే ఇస్లామిక్ కల్చర్ అని తెలిపారు.బ్రదర్‌హుడ్ కల్చర్-హార్డ్ వర్క్ నేచర్‌తో పాటు ముస్లీంలు ఇంకా ఆధునీకరణ చెందాల్సిన అవసరం ఉందన్నారు.మేయర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం హాయంలో ముస్లీం సామాజిక వర్గానికి అసలు మంత్రివర్గంలో చోటేలేదని,ముస్లీంలను ఆపార్టీ అన్ని రకాలుగా అణచివేసిందన్నారు.దేశ చరిత్రలో ముస్లీంల అభివృద్ధికి మొట్టమొదటగా బీజం వేసిన మహానీయుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పేర్కొన్నారు.ఆయన తర్వాతి స్థానం వైఎస్ జగన్‌కె సొంతమన్నారు.ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్,ఎమ్మెల్యే మహ్మద్ ముస్తఫా,ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు ప్రసంగించారు.కార్యక్రమంలో గుంటూరు అర్బన్ ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్,డిప్యూటీ మేయర్ షేక్ సజీల,హాజ్ కమిటీ డైరెక్టర్ ముఫ్తీ అబు ్దల్ బాసిత ్,మతపెద్దలు అబ్బాస్,ముఫ్తీ బషీర్,.షాదీఽఖానా కమిటీ చైర్మన్ షేక్ ఫరియాజ్,కార్పొరేటర్,ఉడుముల శ్రీనివాసరెడ్డి,డివిజన్‌పార్టీ అధ్యక్షులు టిఎల్‌వి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పీడిత కులాలకు విద్య మాత్రమే బలమైన ఆయుధం

గుంటూరు కల్చరల్, మార్చి 06,ప్రభాతవార్త : శతాబ్ధాలపాటు తీవ్రమైన సామాజిక,ఆర్థిక,సాంస్కృతిక దోపిడికా గురైన నిమ్మజాతి కులాలకు డాక్టర్ బాబా సాహెడ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన బలమైన "విద్య" అనే ఆయుదంతో అన్ని విధాల అభివృద్ధి సాధించటంతోపాటు అన్ని సామాజిక వర్గాలను కలుపుకుంటూ రాజ్యాధికారం వైపు అడుగులువేయాలని రాష్ట్ర మాజీ మంత్రి,శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు.గత మూడు దశాబ్ధాలకు పైగా బ్రాడీపేట ఏఈఎల్‌సీ ప్రాంగణంలో లార్డ్స్ లైబ్రరీ నిర్వహిస్తున్న తలకాలయ రవీంద్ర ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ద్వారా ప్రొఫెసర్ వై.అశోక్‌కుమార్ నేతృత్వంలో "చేంజింగ్ ట్రెండ్స్ ఇన్ అర్బన్ ఫ్యామిలీస్" అంశంపై చేసిన పరిశోదనకుగాను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి)పట్టాను ప్రధానం చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ రవీంద్రను దుశ్శాలువాతో సత్కరించి అభినందించారు.కార్యక్రమంలో దళిత,మైనార్టీ నాయకులు డాక్టర్ ఆర్ ఆనంద్,ఆర్ హర్షవర్ధ న్,సునీల్,టి.శ్యాంబాబు,శ్యామ్‌సుందర్‌సింగ్,షేక్ బాజీ సాహెబ్,శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఫార్మసీ కళాశాల్లో ప్రొ.మహదేవలాల్ ష్రాఫ్ జన్మదిన వేడుకలు

**గుంటూరు విద్య, మార్చి 7,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో ప్రొఫెసర్ మహదేవ లాల్ ష్రాఫ్ జన ్మదిన వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.సమావేశానికి కళాశాల పాలకమండలి సెక్రటరీ డాక్టర్ ఎం.మధుసూదనరావు అధ్యక్షత వహించి ముఖ్యఅతిదిగా విచ్చేసిన మోహాలి లోని నిప్పర్ డైరెక్టర్ ప్రొఫెసర్ రఘురామ్‌రావును సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ రఘురామ్‌రావు మాట్లాడుతూ ప్రొఫెసర్ మహాదేవలాల్ ష్రాఫ్ బిటెక్ చదివిన తర్వాత బనారస్ హిందూ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా ప్రొపెసర్ మదనో ్మహన్ మాల్వియా పర్యవేక్షణలో 1932లో ఫార్మసీ డిగ్రీ కోర్సును ప్రారంభించినట్లు ఆ తర్వాత బిట్స్ పిలానిలో బెంగాల్‌లోని జాదవ్‌పూర్ యూనివర్సిటీలో ఫార్మసీ కోర్సులను ప్రారంభించి స్వాతం త్ర్య సమరంలో పాల్గొని ఫార్మా పరిశ్రమల స్థాపనకు కృషి చేసినందు వలన ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,న్యూ ఢిల్లీ వారు ఆయన జన్మదినాన్ని ఫాదర్ ఆఫ్ ఫార్మసీ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా వేడుకగా నిర్వహించాలని సూచించారు.గౌరవాధ్యక్షులు డాక్టర్ మన్నవ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఫార ్మసీ విదా ్యభివృద్ధికి ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రవేశపెట్టిన నూతన నిబంధనలను గురించి తెలియజేశారు.కళాశాల యాజమాన్యం ముఖ్యఅతిధిని దుశ్శాలువా,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.సమావేశంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,ఫార్మాడి డైరెక్టర్ డాక్టర్ సీతారామయ్య తదితర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆట



## మోతేరా వేదికగా చివరిటెస్ట్‌పైనే

# టీమిండియా ఫోకస్

## ఆసీస్ వర్సెస్ భారత్ మెగా ఫైనల్ టెస్ట్

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటికే మూడు టెస్టులు ముగిస్తే చివరిదైన నాలుగోటెస్టు ఈనెల 9న అహ్మదాబాద్‌వేదికగా మోతేరా స్టేడియంలోప్రారంభం అవుతోంది. తొలి రెండు టెస్టుల్లో గెలిచి ఉత్సాహం మీదున్న భారత్‌కు ఇండోర్‌లో ఆస్ట్రేలియా షాకిచ్చింది. టీమిండియా బ్యాటర్లు స్పిన్ ఉచ్చులో విలవిల్లాడారు. పర్యాటక జట్టు తొమ్మిది వికెట్ల తేడాతో మ్యాచ్‌లో గెలిచింది. దీనితోప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరాలంటే చివరిటెస్టులోభారత్ తప్పక గెలవాల్సిన పరిస్థితి. దీనితో చివరి టెస్టుకోసం భారత జట్టులో మార్పులుచేసే అవకాశం కనిపిస్తోంది. టీమిండియా తుదిజట్టులో రెండులేదా మూడు మార్పులుచేసే ఛాన్స్ ఉంది. మహ్మద్‌సిరాజ్‌స్థానంలో మహ్మద్ షమీని ఆడించే అవకాశం ఉంది. మూడో టస్టులో రాణించిన ఉమేశ్‌ఆదవ్‌ను చివరిటెస్టులోనూ కొనసాగించే ఛాన్స్ ఉంది. మొదటి రెండు టెస్టులు ఆడిన షమీ ఏడు వికెట్లు తీసాడు.

తెలుగుయువకుడు వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఇప్పటివరకూ వవికెట్లవెనుక మంచి ప్రదర్శనేచేసాడు. క్యాచ్‌లు అందుకోడంలో స్టంపింగ్‌చేయడంలో చురుగ్గా వ్యాహరించాడు. బ్యాటింగ్‌పరంగా మాత్రం భరత్ ఇబ్బందిపడ్డాడు. ఢిల్లీ టెస్టులో పర్వాలేదనిపించినా ఇండోర్‌లోమాత్రం ఆకట్టుకోలేకపోయాడు. దీనితో ఆతడి స్థానంలో ఇషాన్‌కిషన్‌ను బరిలోకి దింపే అవకాశం లేకపోలేదు. జార్ఖండ్ తరపున దేశవాళీ క్రికెట్‌లో ఆడిన ఇషాన్‌కు స్పిన్‌పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. బ్యాటింగ్‌పరంగా శ్రేయస్ అయ్యర్ నాలుగు ఇన్నింగ్‌ల్లో 42 పరుగులు మాత్రమేచేసాడు. అందులో ఒక ఇన్నింగ్స్‌లోచేసిన పరుగులే 26. దీనితో చివరి టెస్టులో ఆతడిని తప్పించి సూర్యకుమార్‌యాదవ్‌ను ఆడించే అవకాశం ఉంది. ఇప్పటివరకూ ఒక్కటెస్టు మ్యాచ్ మాత్రమే ఆడినా సూర్య మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇండోర్‌వేదికగా జరిగిన మూడో టెస్టులో మహ్మద్ సిరాజ్‌కు పెద్దగా ఛాన్స్‌రాలేదు. నాలుగోటెస్టులో ఒక్కపేసర్‌నుమాత్రమే బరిలోకి దించితే సిరాజ్‌స్థానంలో కుల్దీప్‌యాదవ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు. గత ఏడాది డిసెంబరులో కుల్దీప్ యాదవ్ ఎనిమిది వికెట్లతో సత్తా చాటాడు. ఒకవేళ ఇద్దరు పేసర్లను ఆడించాలని భావిస్తేమాత్రం ఈ సిరీస్ బౌలింగ్‌లో పెద్దగా ప్రభావంచూపలేకపోయిన అక్షర్‌పటేల్ స్తానంలో కుల్దీప్‌యాదవ్‌ను ఆడించే ఛాన్స్ ఉంది.

# ఐపిఎల్ 2023 సీజన్‌నుంచి 'డిఆర్ఎస్' పరిధి పెంపు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ జట్లకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఐపిఎల్ 16వ సీజన్‌నుంచి డిఆర్ఎస్‌ను మరింత విస్తరిస్తున్నారు. ఔట్, నాటౌట్‌కే కాకుండా ఇకపై నోబాల్, వైడ్‌బాల్‌లకు కూడా ఆటగాళ్లు సమీక్ష కోరేలా నిబంధనలు మార్చారు. ఇప్పటికే వుమన్స్ ప్రీమియర్‌లీగ్‌లో ఉపయోగిస్తున్నారు. వుమన్‌ప్రీమియర్‌లీగ్ తొలి ఎడిషన్‌లో గుజరాత్ జెయింట్స్,ముంబయి ఇండియన్స్‌మధ్య మ్యాచ్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ వైడ్‌బాల్ పరంగా డిఆర్ఎస్‌కోరింది. పలితం హర్మన్‌కు అనుకూలంగా వచ్చింది. ఢిల్లీ కేపిటల్స్, ఆర్సీబి పోరులో కూడా ఈ రూల్‌ను వాడారు. మేఘన్ షూట్ ఫుల్‌టాస్‌గా వేసిన డెలివరీని అంపైర్ నోబాల్‌గా ప్రకటించలేదు. దాంతో బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ సమీక్ష కోరింది. సఫలం కాలేదు. యుపి వారియర్స్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌ల్లోను ఇలాంటి సమీక్షలే కోరారు. ఒక్కోసారి అంపైర్‌తీసుకునే ఒక తప్పుడు నిర్ణయంతో మ్యాచ్ దమనమే మారిపోతున్నది. కొన్నిసార్లు గెలవాల్సిన మ్యాచ్‌లు ఓడిపోవాల్సి వస్తోంది. గతంలో ఇన్నింగ్స్ చివరి బంతులో నోబాల్ అయినా అంపైర్లు ఇవ్వకపోవడంతో భారీ విమర్శలు వెల్లువెత్తాయి. కొందరు ఆటగాళ్లు ఔట్ అయి పెవిలియన్‌కు చేరారు. ఇకపై ఇలాంటి విమర్శలు రాకుండా ఉండేందుకు ఆటగాళ్లకు మరో అవకాశం ఇవ్వాలని బిసిసిఐ నిర్ణయించింది. ప్రస్తుతం జరుగుతున్న వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోనోబాల్, వైడ్‌బాల్‌కోసం సమీక్ష కోరేలా సిబంధనలు సవరించింది. గ్రౌండ్‌లో అంపైర్లు తీసుకున్న నిర్ణయాలను సమీక్షించాలని క్రికెటర్లు కోరేఛాన్స్‌ఉంది. బ్యాటర్ ఔట్ అయ్యారోలేదో తెలుసుకోవచ్చు. వైడ్‌బాల్, నోబాల్ పరంగాను ఆన్‌ఫీల్డ్ అంపైర్‌నిర్ణయంపై సమీక్ష కోరవచ్చు అని డబ్ల్యుపిఎల్ నిబంధనల్లోనే చేర్చారు. రానున్న ఐపిఎల్ 2023సీజన్‌లోనూ ఈ రూల్ వర్తించనుంది.

# నవగిరేబ్యాట్‌పై ఎంఎస్‌డి07!



**ముంబయి:** భారత్‌లోప్రారంభం అయిన విమన్స్ ప్రీమియర్‌లీగ్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్లేయర్లు ఒకరితో మరొకరు పోటీపడుతూ మంచి ఆటతీరు చూపుతున్నారు. ప్రతిమ్యాచ్‌కూడా ఆసక్తికరంగానే సాగుతోంది. తొలి డబుల్ హీడర్‌లోనే ఆర్సీబిపై ఢిల్లీ కేపిటల్స్ 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యూపి వారియర్స్ 3 వికెట్లతేడాతో గెలిచింది. యుపికి చెందిన కిరణ్ నవగిరే ఓ ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో అర్ధసెంచరీతో సత్తాచాటింది. ఐదుఫోర్లు, రెండు సిక్స్‌లు బాదిన ఆమె 43 బంతుల్లో 53 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో ఆమె బ్యాటింగ్‌తో పాటు బ్యాట్‌మీద రాసిన అక్షరాలు కూడా ఆకట్టుకున్నాయి. కిరణ్ బ్యాట్‌పై స్పాన్సర్ లేబుళ్లు లేవు. దీనితో ఆమె తన బ్యాట్‌పై ఎంఎస్‌డి 07 అని స్కెచ్‌తో రాసుకుంది. గుజరాత్ జెయింట్స్ బౌలర్లపై నవగిరే ఎదురుదాడి చేస్తున్నపుడు వ్యాఖ్యాత ఆమె బ్యాట్‌పై ఉన్న అక్షరాలను గుర్తించారు. తన బ్యాట్‌పై ధోనీపేరు, ఆతడి జెర్సీ నంబర్ 07ను రాసుకున్న ఈ మహారాష్ట్రక్రికెటర్ తాను ధోనీకి ఏకలవ్య శిష్యురాలినని చెప్పకనే చెప్పింది. తాను దోనీని ఫాలో అవుతానని ఆతడిలా మ్యాచ్‌ఫినిష్‌చేయడమంటే ఇష్టమని చెప్పింది. అత్యంత నిరుపేదకుటుంబంనుంచి వచ్చిన కిరణ్ నవగిరే డబ్ల్యుపిఎల్‌లో బ్యాటింగ్‌చేస్తుండగా ఆమె తల్లితండ్రులు చిన్న ఎంట్లో అరుగుమీద నేలపై కూర్చుని ఫోన్లో ఆటను వీక్షించారు. కిరణ్‌బ్యాట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ఆమెపై ధోనీ ఫ్యాన్స్‌తోపాటు నెటిజన్లు ప్రశంసల వర్షంకురిపించారు.

# పరిస్థితిని బట్టి స్ట్రైక్‌రేట్ మారుతుంది!

## టీమిండియా సీనియర్‌బ్యాటర్ రాహుల్



**ముంబయి:** టీమిండియా బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో నాలుగు టెస్టుల సిరీస్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. టి20 ఫార్మాట్‌లో స్ట్రైకరేట్‌పై సోషల్‌మీడియాలో తీవ్రస్థాయిలో కొనసాగుతున్న చర్చలపై టీమిండియా స్టార్ బ్యాటర్ కెఎల్‌రాహుల్ స్పందించాడు. స్ట్రైకరేట్‌పై అతిగా అంచనావేస్తున్నారని వ్యాఖ్యానించాడు. లఖ్‌నవూ కెప్టెన్ అయిన రాహుల్ గతసీజన్‌లో మెరుగ్గానే రాణించాడు.

లక్నో జట్టు కొత్త జెర్సీ లాంచ్ సందర్భంగా రాహుల్ గౌతమ్ గంభీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెఎల్‌రాహుల్‌మాట్లాడుతూ ఫార్మాట్ ఏదైనాసరే స్ట్రైకరేట్ కీలకమే కానీ దానిని అతిగా అంచనావేసి చెప్పడం సరైనపద్ధతికాదన్నాడు. ఇదేమాట గతంలోకూడా చెప్పానని, మళ్లీ అదే చెపుతున్నట్లు పేర్కొన్నాడు. పరిస్థితిని బట్టి స్ట్రైకరేట్ మారుతుందని, మీరు మ్యాచ్‌లో 140 పరుగులనే ఛేదించాల్సి వస్తే అప్పుడు స్ట్రైకరేట్ 200 అవసరం లేదు. అందుకే మ్యాచ్‌ను బట్టి బ్యాటింగ్ దూకుడుగా చేయాల్సి ఉంటుందని తెలిపాడు. గడచిన కొన్నేళ్లుగా భారత్ తరపున గొప్పగా రాణించలేకపోతున్న కెఎల్‌రాహుల్‌పై ఆసీస్‌తో మూడో టెస్టులో వేటుపడింది. అయితే ఆతడిస్థానంలో వచ్చిన గిల్‌కూడా గొప్పగా ఏమీ ఆడలేదు. దీనితో నాలుగోటస్టులో రాహుల్‌కు చోటు కల్పించాలన్న డిమాండ్‌కూడా భారీ ఎత్తున వినవస్తోంది.

# పిఎస్ఎల్‌లో ఆఫ్రిది జట్టుకు తప్పని ఓటమి


**కరాచి:** పాకిస్తాన్ సూపర్‌లీగ్ 2023లో డిఫెండింగ్ ఛాంపియన్స్ లాహోర్ ఖలండర్స్‌కు తొలి ఓటమి ఎదురైంది. మంగళవారం పెషావర్ జాల్మీతోజరిగిన మ్యాచ్‌లో లాహోర్ ఖ్వాలండర్స్ 35 పరుగుల తేడాతో ఓటమి పాలయింది.

జట్టు కెప్టెన్ షాహీన్ ఆఫ్రిది 36 బంతుల్లో మూడుఫోర్లు ఐదు సిక్సులతో 52పరుగులుచేసాడు. హుస్సేన్ తలత్ 37 బంతుల్లో నాలుగు ఫోర్లు ఐదు సిక్సర్లతో 63 పరుగులుచేసి చితక్కొట్టినా ఓటమినుంచి తప్పించలేకపోయారు. పెషావర్ జాల్మీ బౌలింగ్‌లో అర్షద్ ఇక్బాల్, వహాబ్ రియాజ్‌లు చెరో మూడు వికెట్లు తీయగా అజ్మతుల్లా రెండు వికెట్లు తీసాడు. తొలుత బ్యాటింగ్ చేసిన పెషావర్ జాల్మీ 19.3 ఓవర్లలో 207 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు నయీమ్ అయూబ్ 36 బంతుల్లో 68 పరుగులుచేసాడు. కెప్టెన్ బాబర్ ఆజమ్ 41 బంతుల్లో 50 పరుగులతో రాణించారు. ఇక కొహ్లార్ కాడ్‌మోర్ 16 బంతుల్లో 36 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. లాహోర్ ఖలండర్స్ బౌలర్లలో షాహిన్ ఆఫ్రిది నాలుగు వికెట్లు తీయగా హ్యారిస్ రవూఫ్, జమాన్‌ఖాన్; రషీద్‌ఖాన్‌లు తలా రెండు వికెట్లు తీసారు.

# పెట్టుబడులకు ఈ స్టాక్స్ అనుకూలం: యాక్సిస్ సెక్యూరిటీస్

**ముంబై, మార్చి 7:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టేందుకు రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువగా ఆసక్తి చూపుతు న్నాయి. అయితే చాలా మందికి ఉన్న సమస్య ఏమిటంటే ఎలాంటి కంపెనీలను, షేర్లను ఎంచుకుని ఇన్వెస్ట్ చేయాలనే అవగాహన తక్కువగా ఉంటుంది. ఇలాంటి కారణాల వల్ల చాలా మంది నష్టా లను పొందుతున్నారు. దేశంలోని ప్రఖ్యాత బ్రోకరేజ్ యాక్సిస్ సెక్యూరిటీస్ కొన్ని కంపెనీల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలను గుర్తించింది. దీర్ఘకాలంలో ఆ కంపెనీల్లో వృద్ధికి అవకాశం ఉన్నట్లు విశ్వసిస్తోంది. మొత్తం మార్కెట్‌కు మధ్యస్థ, దీర్ఘకాలిక దృక్పథం సానుకూలంగా ఉన్నప్పటికీ, స్వల్పకాలంలో మార్కెట్ అస్థిరత కనిపించవచ్చని బ్రోకరేజ్ హౌస్ పేర్కొంది. మంచి కంపెనీల షేర్లను బై ఆన్ డిప్స్ కింద కొనుగోలు చేయవచ్చని బ్రోకరేజ్ అభిప్రాయపడింది. ఈ నెలలో పెట్టుబడులు పెట్టేందుకు యాక్సిస్ బ్రోకరేజ్ అన్ని కంపెనీల షేర్లను ఇన్వెస్టర్లకు సూచిస్తోంది. ఇందుకోసం టాప్ కంపెనీలను పిక్ చేయడంతో పాటు వాటికి టార్గెట్ ధరలను కూడా బ్రోకరేజ్ వెల్లడించింది. ఐసిఐసిఐబ్యాంకు టార్గెట్ ప్రైస్ రూ.1,150, టెక్ మహీంద్రా టార్గెట్ ధర రూ.1,300, మారుతి సుజుకి ఇండియా టార్గెట్ ధర రూ.9,760, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టార్గెట్ ధర రూ.750, దాల్మియా భారత్ టార్గెట్ ధర రూ.2,120, ఫెడరల్ బ్యాంకు టార్గెట్ ధర రూ.170గా యాక్సిస్ సెక్యూరిటీస్ అంచనా వేసింది. యాక్సిస్ సెక్యూరిటీస్ తన ఇన్వెస్టర్ల కోసం మొత్తం 16 షేర్లను కొను గోలు కోసం సిఫార్సు చేసింది. ఇందులో వరుణ్‌బెవరేజెస్ టార్గెట్‌ధర రూ.1,500, అశోక్‌లేలాండ్ టార్గెట్‌ధర రూ.175, ఇన్ఫోసిస్ టార్గెట్‌ధర రూ.1,800, పిఎన్‌జి ఇన్‌ఫ్రా టార్గెట్ ధర రూ.390, ఐటిసి టార్గెట్ ధర రూ.377, హెల్త్ కేర్ గ్లోబల్ ఎంటర్ ప్రైజెస్ టార్గెట్ ధర రూ.330, ప్రజ్ ఇండస్ట్రీస్ టార్గెట్ ధర రూ.550, సిసిఎల్ ప్రోడక్ట్స్ టార్గెట్ ధర రూ.650, పాలిక్యాబ్ ఇండి యా టార్గెట్ ధర రూ.3,390, బజాజ్ ఫైనాన్స్ టార్గెట్ ధర రూ.7,400గా సిఫార్సు చేసింది.

# మెటాలో మరోసారి ఉద్యోగాల కోత!



**వాషింగ్టన్, మార్చి 7:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటా మరింత మంది ఉద్యోగులను తొలగించే యోచనలో ఉన్నట్లు సమాచారం. బహుశా వచ్చే వారంలోనే సదరు ఉద్యోగులకు సమాచారాన్ని అందచేసే అవకాశం ఉందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. నవంబరులోనే మెటా 11వేల మందిని తొలగించిన విషయం విదితమే. భారీ ఎత్తున సిబ్బందిని తగ్గించుకునే యోచనలో మెటా ఉన్నట్లు తెలుస్తోంది. అవసరం లేని బృందాలన్నింటినీ తొలగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఫలితంగా మరోసారి వేలాది మంది ఉద్యోగులు ఇంటిబాట పట్టకతప్పదని తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మెటాకు వాణిజ్య ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం గణనీయంగా తగ్గింది. దీంతో ఆర్థిక లక్ష్యాలను చేసుకోవడం కష్టతరంగా మారింది. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు అనివార్యమయ్యాయి. అందులో భాగంగానే ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకుంటోంది. మరోవైపు వర్చువల్ రియాలిటీ వేదిక మెటావర్స్‌పై మెటా భారీ ఎత్తున ఖర్చు చేస్తోంది. దీని పరిశోధన, అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఖర్చు చేస్తోంది. దీని పరిశోధన, అభివృద్ధిపై పెద్ద ఎత్తున ఆర్థిక వనరులను వెచ్చిస్తోంది. దీని నుంచి ఆదాయం రాబట్టుకోవడానికి ఇంకా సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత వనరులను జాగ్రత్తగా వినినియోగించుకొనేందుకు ఖర్చులను తగ్గించుకుంటోంది.


# బ్యూటీ వ్యాపారంలో రిలయన్స్ దూకుడు!

**న్యూఢిల్లీ, మార్చి 7:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ వేగంగా విస్తరిస్తోంది. అయితే అంబానీకి చెందిన రిలయన్స్ రిటైల్ వ్యాపారం కుమార్తె ఇషాఅంబానీచేతికి వెళ్లిన తర్వాత గతంలో ఎన్నడూ చూడనివేగంతో దూసుకుపోతోంది. తాజాగా రిలయన్స్ రిటైల్ తన ఇ-కామర్స్ బ్యూటీ ప్లాట్‌ఫారమ్ తీరాను ప్రారంభించేందుకు సిద్ధమైంది. దీనికి తోడు త్వరలో తన ఆఫ్‌లైన్ స్టోర్లను విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా మొదటి స్టోర్‌ను ముంబై నగరంలో ఏప్రిల్‌లో ఓపెన్ చేస్తోంది. రానున్న కాలంలో స్టోర్లను దేశం లోని తర నగరాలకూ విస్తరించేందుకు రిలయన్స్ గ్రూప్ సిద్ధంగా ఉంది. వీటిని 'షాప్-ఇన్-షాప్' , స్వతంత్ర ఫార్మాట్‌లలో ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ అధికారి ఒకరు వెల్లడించారు. కంపెనీ తన తీరా స్టోర్స్ ద్వారా మేకప్, స్కిన్ కేర్, హెయిర్ కేర్, బాతింగ్, సువాసన లు, మెన్స్ బ్యూటీ, లగ్జరీ ఉత్పత్తులను అందించ నుంది. ప్రస్తుతం ప్లాట్ ఫారమ్ రిలయన్స్ ఉద్యోగులందరికీ అందుబాటులో ఉంది. అయితే త్వరలో సాధారణ ప్రజల కోసం తెరవబడుతుందని రిలయన్స్ రిటైల్ డైరెక్టర్ వెల్లడించారు. తీరా స్టోర్‌లు వర్చువల్ ట్రై-ఆన్స్, కస్టమైజ్డ్ సిఫార్సుల వంటి అనేక సాంకేతిక సౌకర్యాలను కలిగి ఉంది. లగ్జరీ ఉత్పత్తులు తీరా రెడ్ అనే ప్రత్యేక వర్గం కింద రిటైల్ చేయబడతాయి. గత సంవత్సరం రిలయన్స్ రిటైల్ మేకప్ అండ్ పర్సనల్ కేర్ బ్రాండ్ ఇన్‌సైట్ కాస్మటిక్స్‌లో నియంత్రణ వాటాను కొనుగోలు చేసిన విషయం విదితమే.

# అకస్మాత్తుగా పనిచేయని ట్విట్టర్ లింక్స్



**వాషింగ్టన్, మార్చి 7:** సోమవారం రాత్రి ట్విట్టర్ అకస్మాత్తుగా కొన్నిగంటల పాటు నిలిచిపోయింది. ట్విట్టర్‌లో లింక్స్ పనిచేయక కొందరు ఇబ్బంది పడితే, మరికొందరికి తమ ఫీడ్‌లో ఇతరుల ట్వీట్స్ కనబడలేదు. దీంతో ఒక్కసారిగా కలకలం రేగింది. ఈలోపు ట్విట్టర్ సిబ్బంది రంగంలోకి దిగడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ట్విట్టర్ ఎపిఐలో తప్పుడు ఆర్పులతో ఈ పరిస్థితి తలెత్తినట్లు ప్లాట్‌ఫార్మర్ అనే టెక్ రంగ విశ్లేషణ సంస్థ తాజాగా వెల్లడించింది. ఈ సమయంలో విధుల్లో ఒక్కరే ఇంజినీర్ ఉన్నారని, ఆయన చేసిన పొరపాటు ఫలితంగానే ట్విట్టర్ కొన్ని గంటల పాటు స్తంభించిపోయిందని పేర్కొంది. ఎపిఐ మార్పులతో ట్విట్టర్ స్తంభించిపోవడమే కాకుండా అంతర్గత వ్యవస్థల్లోనూ సమస్యలు తలెత్తినట్లు సమాచారం. దీంతో ఇతర విభాగాల్లోని ఇంజినీర్లు రంగంలోకి పరిస్థితిని చక్కదిద్దారు. ఘటనపై ఎలాన్ మస్క్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కాగా ఈ విషయమై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఎపిఐ కోడ్‌మొత్తం టచ్ చేసే కుప్పకూలేలా తయారైందని వ్యాఖ్యానించారు. కోడ్ మొత్తాన్ని మార్చాల్సి వస్తుందేమోనని కూడా అనుమానం వ్యక్తం చేశారు. ఖర్చుల తగ్గింపు పేరిట మస్క్ ట్విట్టర్‌లో ఉద్యోగుల తొలగింపునకు దిగాక సాంకేతిక సమస్యలు పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14